జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | శనివారం 17 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 312 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , ఉత్తరాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:44 AM , సూర్యాస్తమయం : 06:14 PM. దిన ఆనందాది యోగము : గద యోగము , ఫలితము: కార్య నాశనము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## వైట్‌హైజ్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

### తనకు దక్కిన నోబెల్ శాంతి బహుమతి ట్రంప్‌కు అందచేత

వాషింగ్టన్,జనవరి16(ప్రజాజ్యోతి): వెనుజువెలా ప్రతిపక్ష నాయకురాలు మారియా కొరినా మచాడో గురువారం వైట్ హౌజ్‌లో అధ్యక్షుడు


మిగతా1 2లో..

## 299లకే మేడారం ప్రసాదం

### తెలంగాణ ఆర్టీసీ వినూత్న సేవ

ములుగు,జనవరి16(ప్రజాజ్యోతి): ఆసియా ఖండంలోనే అతిపెద్దదైన 'సమ్మక్క సారలమ్మ జాతర' ఈ నెల 28 నుండి 31వ తేదీ వరకు జరుగనుంది. ములుగు జిల్లాలోని మేడారంలోలో కొలువైన వనదేవతలకు బంగారం సమర్పించుకునేందుకు తండోపతండాలుగా భక్తజనం తరలివస్తారు. ఈ నేపథ్యంలో భక్తుల

మిగతా 2లో..




# అభివృద్ధి చేసుకుందాం..

- ఉమ్మడి జిల్లాకు యూనివర్సిటీ మంజూరు
- బాసర ఐఐటిలోన క్యాంపస్ ఏర్పాటు చేస్తాం
- నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు
- ఆదిలాబాద్ విమానాశ్రయానికి ప్రధానితో శంకుస్థాపన
- పనుల కోసమే ప్రధాని మోడీతో భేటీ అవుతూనే ఉంటా
- తుమ్మడిహట్టి వద్ద ప్రాజెక్ట్ కట్టి తీరుతాం
- కెసిఆర్ వల్ల తెలంగాణ అప్పుల కుప్పయ్యింది
- అభివృద్ధి కోసం ప్రజాప్రభుత్వాన్ని ఆశీర్వదించండి..
- మున్సిపల్ ఎన్నికల్లోనూ ఆదరించండి
- పదేళ్ల పాలనలో అప్పులు తప్ప అభివృద్ధి లేదు
- ఫ్మామ్‌హౌజ్‌లో ఉంటూ రాజకీయాలతో తెలంగాణకు నష్టం
- రాక్షసుల్లా అభివృద్ధికి అడ్డుపడుతున్నారు
- నిర్మల్ బహిరంగ సభలో సీఎం రేవంత్ పిలుపు



నిర్మల్,జనవరి16: పాలమూరు జిల్లాతో సమానాంగా ఆదిలాబాద్ జిల్లాకు నిధులు మంజూరు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి హామీ ఇచ్చారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాల అనంతరం నిర్మల్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించారు. నిర్మల్ ప్రజలు ఇచ్చిన భరోసా, మద్దతు వల్లే సీఎం అయ్యాను. ఆదిలాబాద్ జిల్లా పోరాటానికి, పౌరుషానికి గడ్డ అంటూ.. జల్, జంగల్, జమీన్ అంటూ కుమురం భీం కొట్లాడారని అన్నారు. ఈ జిల్లాలో జరగాల్సినంత అభివృద్ధి జరగలేదు. బాసర ట్రిపుల్ ఐటీలోనే యూనివర్సిటీ ఏర్పాటు చేస్తాం. జిల్లాలోని ప్రజాప్రతినిధులంతా ఇందుకు సహకరించాలి. పారిశ్రామికంగానూ ఆదిలాబాద్‌ను అభివృద్ధి చేస్తాం. జిల్లాకు ఎయిర్ బస్ తీసుకొస్తాం. ఎయిర్‌పోర్టు కోసం 10వేల ఎకరాల భూమిని సేకరించాల్సి ఉందన్నారు. విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ప్రధాని మోదీని ఆహ్వానిద్దాం. తుమ్మిడిహట్టి వద్ద ప్రాజెక్టు కట్టాల్సిందే.. ఆదిలాబాద్ జిల్లాకు

మిగతా 2లో..

## లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన

- ఇప్పటికే 70వేల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ
- గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మందికి నియామక పత్రాలు
- నిరుద్యోగులతో ఆడుకున్న గత బిఆర్ఎస్ ప్రభుత్వం
- కోర్టు కేసులతో నియామకాలను అడ్డుకునే యత్నాలు
- వారి ఉద్యోగాలు పోవడంతోనే మీకు ఉద్యోగాలు
- నియామక పత్రాలు అందించిన సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్,జనవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ప్రాణ త్యాగాలతో సాధించుకున్నామని.. కానీ బీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగుల ఆశలు నెరవేరలేదని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. నిరుద్యోగుల జీవితాలతో బీఆర్ఎస్ పాలకులు ఆడుకున్నారని

మిగతా 2లో..

## మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

- ఎల్అండిటి నుంచి టేకోవర్
- లావాదేవీలు పూర్తిచేయండి
- రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల నుంచి ఇద్దరేసి సభ్యులతో కమిటీ
- సీఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



హైదరాబాద్,జనవరి16(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మెట్రో రెండో దశ కోసం కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్‌ని కలిసి చర్చించానని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.ముందుగా మెట్రో మొదటి దశను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం టేకోవర్ చేసుకోవాలని, అందుకు అన్ని ఒప్పందాలు, నిర్ణయాలు, లావాదేవీలు పూర్తి చేయాలని

మిగతా 2లో..

## రైతుల పంటలకు గిట్టుబాటు ధరల కల్పన

- వానాకాలం సీజన్‌లో కందుల కొనుగోళ్లు
- లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యం
- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మం,జనవరి16(ప్రజాజ్యోతి): రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వడం కోసం తమ ప్రభుత్వం చర్యలు చేపడుతోందని

మిగతా 2లో..

## మహారాష్ట్ర మున్సిపల్ ఫలితాలు

- జాల్నా నుంచి శ్రీకాంత్ పాంగార్కర్ విజయం
- జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్యకేసులో నిందితుడు
- పవార్ కుటుంబానికి ఎదురుదెబ్బ
- శరద్ పవార్, అజిత్ పవార్‌లకు దక్కని విజయం



ముంబై,జనవరి16(ప్రజాజ్యోతి): మహారాష్ట్ర మున్సిపల్ ఎన్నికల ఫలితాలు వెలువడుతున్నాయి. ఈ క్రమంలో జాల్నా కార్పొరేషన్‌లో ఓ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీకాంత్ పాంగార్కర్ విజయం సాధించాడు. సంచలనం సృష్టించిన ప్రముఖ జర్నలిస్ట్ గౌరీ లంకేశ్ హత్య కేసులో ఈయన నిందితుడిగా ఉన్న

మిగతా 12లో..

# సుప్రీం ఆదేశాలను ధిక్కరించిన స్పీకర్

### స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ధిక్కరణ కేసు

### అనర్హత ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవడంలో కాలయాపన

### కేసు దాఖలు చేసిన తెలంగాణ బిజెపి నేత



హైదరాబాద్,జనవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణ రాజకీయాల్లో సంచలనంగా మారిన ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల కేసు మరో కీలక దశకు చేరుకుంది. పార్టీ మారిన ఎమ్మెల్యేల వ్యవహారంపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ తెలంగాణ బీజేపీ(÷స్గ ÷జీనిణజీనిజీ ఃఏఖ) సుప్రీంకోర్టును ఆశ్రయించింది.

మిగతా 12లో..

- ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం
- స్పీకర్‌కు మరో రెండు వారాల గడువు
- విచారణ సందర్భంగా సుప్రీం వెల్లడి

న్యూఢిల్లీ,జనవరి16(ప్రజాజ్యోతి): బీఆర్ఎస్ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీం కోర్టులో విచారణ వాయిదా పడింది. రెండు వారాల తరువాత ముగ్గురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ చేపట్టిన ప్రక్రియపై అఫిడవిట్ దాఖలు చేయాలని ధర్మాసనం ఆదేశించింది. అయితే నాలుగు వారాల

మిగతా 2లో..

## ధరణి, భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

- నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం
- మరో 9 మంది పరారీలో ఉన్నట్టు పోలీసుల వెల్లడి

వరంగల్, జనవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణంలో 15 మందిని

మిగతా 12లో..

## బెంగాల్లో నేటినుంచి మోడీ రెండ్రోజుల పర్యటన

### పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని

కోల్‌కతా,జనవరి16(ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి నరేంద్ర మోదీఈనెల 17,18 తేదీల్లో పశ్చిమబెంగాల్లో పర్యటించనున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలతో పాటు రాజకీయ ర్యాలీల్లోనూ పాల్గొంటారు. ఎన్నికల జాబితా

మిగతా 12లో..



### తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్

# ఫెస్టివల్

### పరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్,జనవరి16(ప్రజాజ్యోతి): తెలంగాణలో తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ నిర్వహిస్తున్నారు. సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా శుక్రవారం నుంచి మూడు రోజుల పాటు ఈ షో జరుగనుంది. తెలంగాణ పర్యాటక, సంస్కృతి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ హాట్ ఎయిర్ బెలూన్ షోను ప్రారంభించారు. ముందస్తుగా టికెట్లు బుక్ చేసుకున్న 300 మంది సందర్శకులకు హాట్ ఎయిర్ బెలూన్లలో రైడ్‌కు అనుమతి ఇవ్వనున్నారు. అలాగే సాధారణ ప్రేక్షకులకు నైట్ గ్లో షో ఓపెన్‌గా ఉండనుంది. హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్ టికెట్‌ను ఆన్‌లైన్‌లో కొనుగోలు

మిగతా 12లో..

# సంపాదకీయం

## రాష్ట్రాల పురోగతి లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు !

మరో పక్షం రోజుల్లో కేంద్ర బడ్జెట్ ప్రకటించనున్నారు. ఆర్థికమంత్రి నిర్మలా సీతరామన్ మరోమారు బడ్జెట్ కసరత్తులో బిజీగా ఉన్నారు. ఇటీవల ఆయా రాష్ట్రాల ఆర్థిక మంత్రులతో చర్చించారు. ఆయా రాష్ట్రాల మంత్రులు వారివారి రాష్ట్రాల్లో ఉన్న అవసరాలను, నిధుల కేటాయింపులపై వినతిపత్రాలు సమర్పించారు. తెలుగు రాష్ట్రాల నుంచి భట్టి విక్రమార్క, పయ్యావుల కేశవుఉల హాజరై తమ అసవరాలను, ఆకాంక్షలను వెల్లడంచారు. అయితే ఏటా కేటాయింపులు చేస్తున్నా..ఇప్పటి వరకు ప్రకటించిన కేటాయింపులు, ఖర్చులపై స్పష్టత లేదు. ఏ పథకానికి ఎంత ఖర్చు చేశారో తెలియదు. అలాగే అన్ని రాష్ట్రాలను సమానంగా చూస్తూ కేటాయింపులు ఉండాలి. బడ్జెట్ అంటే అభివృద్ధి దివఘూ చర్యలు ఉండాలి. అనుకూల రాష్ట్రాలకు ఒక రకంగా, తమ పార్టీ పాలనలో లేని రాష్ట్రాలను మరో రకంగా చూసే విధానాలకు పాతరేయాలి. బడ్జెట్ అందరికి సమాన హక్కుగా ఉండాలి. అది దేశ ప్రగతిని ప్రతిఫలించాలి. తమకు మద్దు ఇస్తున్న పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలకు ఒక రకంగా, మిగతా రాష్ట్రాలను మరో రకంగా చూసు విధానం సరికాదు. మరికొద్ది రోజుల్లో పార్లమెంటు బ్జడెట్ సమావేశాలు జరగనుండగా, దానికి సన్నాహంగా ఇటీవల నిర్వహించిన ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రాల ఈ దైన్య స్థితి స్పష్టంగా వెలుగులోకి వచ్చింది. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కేంద్రంలో ఎన్‌డిఎ కూటమికి చెందిన పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలు సైతం నిధుల కోసం గళం విప్పాల్సి రావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. తమ తమ రాష్ట్రాల్లో నెలకొన్న దుర్భర పరిస్థితులను వివరిస్తూ అదనపు నిధులు కావాలని, జిఎస్‌టి పరిహారం కొనసాగించాలని సమావేశంలోనే ఆ రాష్ట్ర ప్రభుత్వాలూ విజ్ఞప్తులు చేశాయి. పన్నుల వసూళ్లలో రాష్ట్రాల వాటా తగ్గిస్తూ, గ్రాంట్లు ఆలస్యం చేస్తూ, అప్పుల పరిమితులను కట్టడి చేస్తూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరే రాష్ట్రాల ఈ దుస్థితికి కారణం. సిపిఎం నేతృత్వంలో ఎల్‌డిఎఫ్ ప్రభుత్వం అధికారంలో ఉన్న కేరళ రాష్ట్రంపై కేంద్ర ప్రభుత్వం మరింత కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఆర్థికంగా దిగ్బంధించడం ద్వారా వామపక్ష ప్రజాతంత్ర సంఘటన ప్రభుత్వ ప్రతిష్టను ప్రజల్లో దిగజార్చే కుటిల వ్యూహానికి బిజెపి తెగబడుతోంది. ఇలా దాదాపు లక్ష కోట్ల రూపాయల మేర ఆ రాష్ట్రానికి రావాల్సిన నిధులను కేంద్రం మంజూరు చేయడానికి నిరాకరిస్తోందన్న ఆరోపణలు ఉన్నాయి. గత ఐదేళ్లలోనే 57వేల కోట్ల రూపాయలకు కోత పెట్టింది. పన్నుల వాటాను 3.89 శాతం నుండి 1.92 శాతానికి తగ్గించింది. ఈ చర్య వల్ల 2024-25 ఆర్థిక సంవత్సరంలోనే కేరళ ప్రజలు 27 వేల కోట్ల రూపాయలు నష్టపోయారు. జిఎస్‌టి సంస్కరణల ద్వారా మనో 9వేల కోట్లను ఆ రాష్ట్రం కోల్పోయింది. త్వరలో ఎన్నికలు జరగనున్నఈ రాష్ట్రంలో ఈ తరహా రాజకీయ కక్ష సాధింపు చర్యలు పతాకస్థాయికి చేరడంతో కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా రాష్ట్ర ముఖ్యమంత్రి పినరయి విజయన్ సత్యాగ్రహం చేయాల్సి వచ్చింది. ఇకపోతే కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ ఆర్థిక దిగ్బంధనంపై కాంగ్రెస్ నేతృత్వంలోని యుపిఎ పెదవి విప్పక పోవడం పచ్చి అవకాశవాద రాజకీయం తప్ప మరోటి కాదు. ఏమైనప్పటికీ ఈ తరహా ఏకపక్ష విధానాలను నరేంద్రమోడీ ప్రభుత్వం ఇప్పటికైనా విడనాడాలి. రాజ్యాంగ బద్ధమైన రాష్ట్రాల హక్కులను గౌరవించాలి. లేని పక్షంలో ఈ తరహా ఆందోళనలు మరిన్ని రాష్ట్రాల్లో చోటుచేసుకునే అవకాశం ఉంది. బలమైన రాష్ట్రాలే కేంద్రాన్ని బలంగా నిలబెడతాయి. స్థిరమైన ఆర్థిక వనరులతోనే బలంగా నిలుస్తాయి. సమాఖ్య వ్యవస్థ పురోగతికి అత్యంత కీలకమైన ఈ అంశంపైనే నరేంద్రమోడీ నేతృత్వంలోని కేంద్ర బిజెపి ప్రభుత్వం దాడి చేస్తోంది. ఆర్థిక హక్కులను క్రమేణా హరిస్తోంది. ఫలితంగా రాష్ట్రాలు ప్రతి చిన్న అవసరానికి కేంద్రం దయా దాక్షిణ్యాలపై ఆదారపడాల్సిన దుస్థితి ఏర్పడుతోంది.ప్రీ బడ్జెట్ సమావేశంలో రాష్ట్రం తరపున పాల్గొన్న తెలంగాణ ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క అనేక విషయాలను నిర్మలా సీతారామన్ ముందుంచారు. ఫ్యూచర్ సిటీ, నవోదయలు, మూసీ సుందరీకరణ, రోడ్ల విస్తరణ, ఎస్సీఆరెస్పీకి జాతీయ హోదా ,ట్రిపుల్ ఆర్ వంటి అనేక అంశాలను, నిధుల కేటాయింపులను ప్రస్తావించారు. వీటికి కేంద్రం బ్డజెట్‌లో ఏ రకమైన స్పందన చూపిస్తుందో చూడాలి. అలాగే ఎపికి చెందిన మంత్రి పయ్యావుల కేశవ్ కూడా కోరికల చిట్టా విప్పారు. రాష్ట్ర రాజధాని అమరావతి నగర నిర్మాణ పనులకు సాయాన్ని కొనసాగించాలని ఆయన కోరారు. విభజన హామీల్లో భాగమైన పోలవరం ప్రాజెక్టుకు పూర్తి నిధులు ఇవ్వాలని, వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే విశాఖపట్నం, రాయలసీమ ప్రాంతాల మౌలిక సదుపాయాల కోసం అదనపు కేటాయింపులు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఆయన కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఈ కోరికలు కోరడం ఇదే మొదటి సారికాదు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఢల్లీ పర్యటనకు వెళ్లిన ప్రతిసారీ దాదాపుగా ఇవే అంశాలను ప్రధాన మంత్రి నుండి మంత్రుల వరకు వ్యక్తిగతంగా కలిసి ఈ మేరకు విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నారు. ఢిల్లీలో ఉన్న రాష్ట్ర ఎంపీలు, పర్యటనలకు వెళ్లే మంత్రులూ ఇదే పనిమీద ఉంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. అయినా, కేంద్రం నుండి నిధులు రావడం లేదు. మన రాష్ట్రమే కాదు, ఎన్‌డిఎలో మరో భాగస్వామిగాఉన్న బీహార్ ప్రభుత్వం నుండి కూడా ఇటువంటి విజ్ఞప్తులే అందాయి. పలు బిజెపి పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా జిఎస్‌టి నష్టపరిహారం, గ్రాంట్ల పెంపు, ప్రత్యేక ప్యాకేజీల కోసం కేంద్రాన్ని కోరినట్లు వార్తలు వచ్చాయి. నిధుల కేటాయింపుల్లో సమతుల్యత పాటించాలి. విభేదాలు పక్కన పెట్టాలి. అప్పుడే కేంద్ర, రాష్ట్రాల మధ్య సయోధ్య సాధ్యం అవుతుంది.

## లక్ష్యం మేరకు ఉద్యోగాల కల్పన

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. ఈ పాలనలో వారు.. వారి స్వప్రయోజనాలే చూసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాంతో ఓపిక నశించిన యువత.. కేసీఆర్‌ను ఇంటికే పరిమితం చేశారని వ్యంగ్యంగా పేర్కొన్నారు. శుక్రవారం శిల్పకళా వేదికలో కొలువుల పండగ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి.. గ్రూప్- 3కి ఎంపికైన 1,370 మంది అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పాలకుల ఉద్యోగాలు పోతేనే మీకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. పిల్లల భవిష్యత్ కోసం తల్లిదండ్రులు ఎంతో కష్టపడుతున్నారని చెప్పారు. ఉద్యోగాలు ఇవ్వకూడదని కోర్టుల్లో కేసులూ వేశారన్నారు. అన్ని అవరోధాలు అధిగమించి ఉద్యోగాలు ఇస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్ఎస్ హయాంలో గ్రూప్ 1 నియమకాలు చేపట్టలేదన్నారు. గతంలో నియామక పరీక్షలు కూడా సరిగా నిర్వహించ లేదని గుర్తు చేశారు. నిరుద్యోగులు తమ విలువైన సమయం కోల్పోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము వచ్చాక తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రక్షాళన చేశామన్నారు. యూపీఎస్‌సీ తరహాలోనే టీజీపీఎస్‌సీని సంస్కరించామని తెలిపారు. ఇప్పటి వరకు 70 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామని వివరించారు. గతంలో అర్హత లేనివారికి టీజీపీఎస్‌సీలో కీలక ఉద్యోగాలు ఇచ్చారంటూ బీఆర్ఎస్ పార్టీ నేతలపై సీఎం రేవంత్ నిప్పులు చేశారు. గత ప్రభుత్వ పెద్దల ఉద్యోగాలు ఊడగొట్టి.. తమకు ఉద్యోగాలు ఇచ్చే ప్రజా ప్రభుత్వాన్ని యువత తెచ్చుకున్నారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. వివిధ శాఖల్లో గ్రూప్-3 ఉద్యోగాలకు ఎంపికైన 1,370 మందికి నియామక పత్రాలను సీఎం చేతుల మీదుగా అందజేశారు. గత ప్రభుత్వం గ్రూప్-1 పరీక్ష నిర్వహించలేదని, పోటీ పరీక్షలు నిర్వహించకపోవడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. పేపర్లు లీకవ్వడం, మళ్లీ పరీక్షలు నిర్వహించడం మరో బాధ్యతారాహిత్యమని మండిపడ్డారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ విశ్వసనీయతను దెబ్బతీశారు. యూపీఎస్‌సీ తరహాలోనే టీజీపీఎస్‌సీని సంస్కరించాం. గ్రూప్-1 నియామకపత్రాలు ఇచ్చే సమయంలో కూడా కోర్టుకు వెళ్లి కుట్రలు చేశారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 60వేల ఉద్యోగ నియామకపత్రాలు అందించాం. ఉద్యోగాలు ఇవ్వడం మాకు బాధ్యత.. మీకు జీవితం. ప్రభుత్వ ఉద్యోగం అంటే జీతం తీసుకోవడం కాదు.. ఒక భావోద్వేగం. అందరికీ విద్య అందుతుంది.. కానీ, నాణ్యమైన విద్య అందడం లేదు. ప్రైవేటు పాఠశాలల మీద ప్రజలకు ఎందుకు విశ్వాసం పెరిగింది? లక్షల మంది ఇంజినీరింగ్ చేసి బయటకు వస్తున్నా.. అందరికీ ఎందుకు ఉద్యోగాలు రావట్లేదు? జాబ్ మార్కెట్‌లో అవకాశాలు ఉన్నా స్కిల్ లేక అందుకోలేకపోతున్నాం. నైపుణ్యాభివృద్ధి కోసం మీరు ప్రయత్నించాలి. ఒకప్పుడు పేదరికం పోగొట్టడానికి భూములు ఇచ్చే వాళ్లం. ఇప్పుడు ఇవ్వడానికి భూములు లేవు.. నాణ్యమైన విద్యను మాత్రమే అందించగలం. విద్య ఒక్కటే పేదరికాన్ని పోగొడుతుంది. కులం, డబ్బు, అధికారంతో కాదు.. విద్యతోనే గౌరవం వస్తుంది. 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా మార్చాలి. రాబోయే రోజుల్లో అన్ని ఉద్యోగ నియామకాలు పూర్తి చేస్తా.. రాజకీయపార్టీల చేతుల్లో ఆయుధాలుగా మారొద్దు. ఎవరూ మనకు చెప్పాల్సిన అవసరం లేదు.. నాకు సంపూర్ణ అవగాహన ఉంది. ప్రభుత్వంలోనే కాదు.. ప్రవేటు రంగంలో కూడా రూ.లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చి ప్రపంచంతోనే పోటీ పడే విధంగా యువతను తీర్చి దిద్దే బాధ్యత నాదని సీఎం హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మంత్రులు జూపల్లి తదిరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి చేసుకుందాం..

మొదటిపేజీ తరువాయి..

నీరు ఇవ్వాల్సిందే. ప్రతి 3 నెలలకు ఒకసారి ప్రధాని వద్దకు వెళ్తున్నాం. ఆయనకు ఇవ్వాల్సిన గౌరవం ఇచ్చి.. అడగాల్సిన ప్రాజెక్టులు అడుగుతున్నాం. మోదీని పదే పదే కలుస్తున్నానని కొంత మంది విమర్శిస్తున్నారు. రాష్ట్రానికి నిధులు, ప్రాజెక్టులు ఎవరు ఇస్తారు.. ప్రధాని కాదా? ప్రధానిని కలవకపోతే నిధులు, ప్రాజెక్టులు ఎలా వస్తాయి. పదేళ్ల పాటు కేంద్ర ప్రభుత్వాన్ని గత ప్రభుత్వం అడగలేదు. అడగకపోతే రాష్ట్రానికి ఏం కావాలో కేంద్రానికి ఎలా తెలుస్తుంది. పైరవీలు చేయను.. పర్సనల్ ఎంజెడా లేదు.. రాష్ట్ర అభివృద్ధి కోసం, నిధుల కోసం.. ప్రధాని మోదీ, అమిత్ షా సహా ఎవరినైనా కలుస్తానని అన్నారు. ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు.. ఆ తర్వాత అభివృద్ధే అందరి లక్ష్యం. పదేళ్లు అధికారంలో ఉన్న వారు ఈ ఆలోచన చేయకపోవడం వల్లే.. తెలంగాణకు తీరని నష్టం జరిగిందని పరోక్షంగా కెసిఆర్ తీరుపై మండిపడ్డారు.. రాష్ట్ర భాజపా నేతలు కూడా ప్రధాని మోదీని కలిసి రాష్ట్రానికి ప్రాజెక్టులు, నిధులు తేవాలి. నిర్మల్ జిల్లాకు అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్ మంజూరు చేస్తున్నాం. నాగోబా జాతరకు రూ.22కోట్లు మంజూరు చేసి అభివృద్ధి చేస్తాం. సమ్మక్క-సారలమ్మ జాతరకు రూ.300 కోట్లు కేటాయించి పునర్నిర్మాణం చేశాం. ప్రపంచ పెట్టుబడులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందన్నారు. పెట్టుబడుల కోసం మేం ప్రయత్నిస్తుంటే.. స్థిరాస్తి వ్యాపారం చేస్తున్నామని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. పదేళ్లు అధికారాన్ని అనుభవించి రూ.8లక్షల కోట్లు అప్పు చేశారు.. రూ. వేల కోట్లు దోపిడీ చేశారని కెసిఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. భూసేకరణ కు నిధులు మంజూరు చేసి ప్రాజెక్టులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. ఉమ్మడి జిల్లాకు వర్శిటీ లేదని.. ఈ ప్రాంతానికి వర్సిటీ మంజూరు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. త్వరలో వర్సిటీ మంజూరు అవుతుందన్నారు. బాసర వర్సిటీ ఏర్పాటు చేసుకుంటున్నామని.. దానికి ఏర్పాట్లు చేయాలన్నారు. ఆదిలాబాద్ వర్సిటీ బాసరలో ఏర్పాటు చేస్తున్నామని.. ఉమ్మడి జిల్లా కు కావాల్సిన నిధులను బ్జడెట్ లో ప్రవేశ పెట్టుతామన్నారు.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాణహిత చేవెళ్ల పై నివేదిక తయారు చేస్తున్నామని.. తుమ్మడి హెట్టీ వద్ద ప్రాజెక్టు కట్టి తీరుతామని స్పష్టం చేశారు. ప్రతి నీటి చుక్కని ఓడి పట్టుతామన్నారు.. ఆదిలాబాద్‌కు ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చే బాధ్యత తనదని హామీ ఇచ్చారు. మోడీ చేతుల మీదుగా ఆదిలాబాద్ ఎయిర్ పోర్టు శిలాఫలకం వేయిస్తామని స్పష్టం చేశారు. ఎన్నికలు వచ్చాక రాజకీయం.. ఎన్నికల తర్వాత అభివృద్ధికి కలిసి నడుద్దామన్నారు. ప్రతి మూడు నెలలకు సారి కేంద్రాన్ని కలుస్తాం.. మీరు సైతం నా దగ్గరకు రండి.. సాధ్యం అయినంత పనులు చేస్తామని ప్రతిపక్ష నేతలకు సీఎం తెలిపారు. మోడీ నాకు చుట్టం కాదు దేశానికి ప్రధాని కాబట్టి మన ప్రాంతం అభివృద్ధి కావాలి కాబట్టి మోడీని కలుస్తున్నానని చెప్పారు. ప్రాంత అభివృద్ధి కోసం ఎవ్వెర్నినా కలుస్తా. పైరవీలు లేవు, పర్సనల్ పనులు నాకు లేవని సీఎం స్పష్టం చేశారు.

కేంద్రం వరంగల్ ఎయిర్ పోర్టు వచ్చింది. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఇస్తాం అని చెప్పినట్లు సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 'ఇవ్వన్నీ అడిగనిదే ఇవ్వరు. గత పాలకులు అడగకపోవడంతో ఈ పరిస్థితి వచ్చింది. వాళ్ల తప్పులకు ఇప్పుడు అప్పులు మిగిలాయి. ఆ ప్రభుత్వంలో ఇచ్చిన బియ్యం ఎవ్వరైనా తిన్నారా..? కాని మేము ఇచ్చే సన్న బియ్యం తింటున్నారు. నాడు పావలా వడ్డీ లేదు సున్నా వడ్డీ లేదు.. గుండు సున్నా మిగిల్చారు. వెయ్యికోట్ల భూమి మహిళలకు కేటాయించాం..రాష్ట్ర ప్రభుత్వ ఆర్థిక స్థితి వల్ల క్రమక్రమంగా అభివృద్ధి చేసుకుందాం.. రాష్ట్ర ప్రజలు అండగా నిలవండి, దేశంలోనే నంబర్ వన్ రాష్టాన్ని తీర్చిదిద్దుతా.. త్వరలో మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయి? ప్రజా ప్రభుత్వంతో కలిసి పని చేసే వారిని గెలిపించండి.. కేవలం ఎన్నికల అప్పుడే రాజకీయాలు, అభివృద్ధికి అందరం ఒకటే..' అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఆదిలాబాద్ జిల్లా అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. అత్యంత వెనుకబడిన ఈ జిల్లాకు ఆశించిన న్యాయం జరగలేదని పేర్కొన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో శక్రవారం పర్యటించిన సిఎం రూ.386.46 కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. హాథిఘాట్‌లో చనాకా - కొరాట బ్యారేజ్ పంప్‌హౌస్ ప్రారంభించారు. సదర్మట్ బ్యారేజ్‌ను జాతికి అంకితం చేశారు. యాసంగి పంటకు నీరు విడుదల చేశారు. పొన్కల్ దగ్గర గోదావరి నదిపై సదర్మట్ బ్యారేజ్ నిర్మాణాన్ని ప్రారంభించారు. రూ.676 కోట్లతో ప్రభుత్వం సదర్మట్ బ్యారేజ్ నిర్మాణం చేపట్టిందని సీఎం ప్రసంగించారు. ఈ బ్యారేజ్ ద్వారా 18 వేల ఎకరాలకు సాగునీరును ప్రభుత్వం అందించనుందన్నారు. కేసీఆర్ హయాంలో చిత్తశుద్ధిగా పనిచేసి ఉంటే చనాక - కొరాట ప్రాజెక్టు ఎప్పుడో పూర్తయ్యేదని తెలిపారు. చనాక - కొరాట, సదర్మట్ బ్యారేజీలు గత పదేళ్లలో పూర్తికాలేదని ఈ సందర్భంగా సీఎం చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే అవసరమైన నిధులు మంజూరు చేసి పనులు పూర్తి చేశామని వెల్లడించారు. కాళేశ్వరానికి రూ.లక్షా 10 వేల కోట్లు ఖర్చుచేసినా.. చుక్కనీరు రాలేదని విమర్శించారు. రైతులకు నీరు రావాలంటే తుమ్మిడిహెట్టి దగ్గర ప్రాజెక్టు కట్టాల్సిందేనని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన పక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఒక్కొక్కటిగా సమస్యలు పరిష్కరించుకుంటూ ముందుకెళ్తున్నామని తెలిపారు. తెలంగాణ అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేయొద్దని హితవు పలికారు. నాటి పాలకులు చేసిన అప్పులే ఇప్పుడు ఉరి తాడు అయ్యాయి.

## వైట్‌హైజ్‌లో ట్రంప్‌తో కొరినా మచాడో భేటీ

మొదటిపేజీ తరువాయి..

ట్రంప్‌ని కలిశారు. ఈ సందర్భంగా తన నోబెల్ శాంతి బహుమతి పురస్కారాన్ని ట్రంప్ నకు అందజేశారు. సమావేశం అనంతరం ఈ విషయాన్ని మచాడో స్వయంగా మీడియాకు వెల్లడించారు. ఈ సందర్భంగా మచాడో మాట్లాడుతూ.. 'చరిత్రలో రెండు వందల ఏళ్ల తర్వాత, బొలివర్ వారసులు వాషింగ్టన్ వారసుడికి ఒక పతకాన్ని తిరిగి ఇస్తున్నా.. ఇది మన స్వేచ్ఛ పట్ల ఆయన ప్రత్యేక నిబద్ధతకు గుర్తింపుగా నా నోబెల్ శాంతి బహుమతిని ట్రంప్ నకు అందజేస్తున్నా' అని వ్యాఖ్యానించారు. వెనుజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో, ఆయన భార్యను ఇటీవల అమెరికా సైనిక దళాలు అదుపులోకి తీసుకున్న కొన్ని రోజులకే ఈ పరిణామాలు చోటు చేసుకోవడం ప్రపంచ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మచాడోతో భేటీ అనంతరం ట్రంప్ స్పందిస్తూ.. 'మారియా కొరినా మచాడోను కలవడం నాకు ఎంతో సంతోషంగా ఉంది. ఆమె ఎన్నో కష్టనష్టాలను ఎదిరించి నిలిచిన గొప్ప మహిళ, ఇన్నాళ్ళు ప్రపంచ శాంతి కోసం నేను చేసిన కృషిని గుర్తించి ఆమె తన నోబెల్ పురస్కారాన్ని నాకు బహుమతిగా ఇచ్చారు.. థ్యాంక్యూ మరియా.. అంటూ తన ట్రూత్ సోషల్ వేదికగా తెలిపారు. గత ఏడాది అమెరికా అధ్యక్షులు డోనాల్డ్ ట్రంప్ తనకు నోబెల్ శాంతి బహుమతి ఇవ్వాలని.. దానికి తాను పూర్తి అర్హుడని నానా హంగామా చేశారు. కానీ, నోబెల్ బహుమతి మాత్రం ట్రంప్‌నకు దక్కలేదు. 2025 లో నోబెల్ బహుమతి వెనుజువెలా ప్రతిపక్ష నేత కొరినా మచాడోకి దక్కింది.

## 299లకే మేడారం ప్రసాదం

మొదటిపేజీ తరువాయి..

కోసం టీజీఎస్ ఆర్టీసీ ప్రత్యేక సేవల్ని ప్రారంభించింది. మేడారంలో అమ్మవార్లకు నిలువెత్తు బంగారం (బెల్లం) సమర్పించడం ఆనవాయితీ. భక్తులు ఈ బంగారాన్ని పరమపవిత్రంగా భావిస్తారు. అయితే.. వివిధ కారణాల వల్ల మేడారం వెళ్లలేకపోయిన భక్తులకు టీజీఎస్ ఆర్టీసీ తీపి కబురు చెప్పింది. అలాంటి వారికి అమ్మవారి బంగారం ప్రసాదాన్ని తమ ఇంటి వద్దకే చేర్చేందుకు తగు ప్రణాళికలు సిద్ధం చేసింది. రూ.299 చెల్లిస్తే చాలు వద్దకే మేడారం అమ్మవార్ల ప్రసాదాన్ని తీసుకొచ్చి ఇవ్వనుంది. దేవాదాయ శాఖ సహకారంతో మేడారం అమ్మవార్ల బంగారం ప్రసాదాన్ని ఇంటి వద్దకే పంపించాలని టీజీఎస్ ఆర్టీసీ భావించింది. ఈ ప్రసాదం ప్యాకెట్‌లో సమ్మక్క, సారలమ్మ దేవతల ఫోటోతో సహా బెల్లం, పసుపు కుంకుమ వంటివి ఉంటాయి. ఈ గారం ప్రసాదం ప్యాకెట్ పొందాలనుకునే భక్తులు కేవలం రూ.299/- చెల్లించాల్సి ఉంటుంది. వెబ్‌సైట్‌లో లాగిన్ కావడం ద్వారా లేదంటే తమ సమీపంలోని టీజీఎస్‌ఆర్టీసీ లాజిస్టిక్స్ కౌంటర్లలో అమ్మవార్ల బంగారం ప్రసాదాన్ని బుక్ చేసుకోవచ్చు. మరింత సమాచారం కోసం టీజీఎస్‌ఆర్టీసీ కాల్ సెంటర్ను 040-69440069, 040-23450033 నంబర్లలో సంప్రదించవచ్చు అని టీజీఎస్‌ఆర్టీసీ వీసీ, ఎండీ వై.నాగిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## ఫిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారం

మొదటిపేజీ తరువాయి..

సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీ న్యాయస్థానాన్ని కోరారు. ఈ కేసులో పురోగతిని పరిశీలించి అవసరమైతే మరో రెండు వారాల గడువు పెంచుతామని ధర్మాసనం స్పష్టం చేసింది. శుక్రవారం ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. జస్టిస్ సంజయ్ కరోల్, జస్టిస్ అగస్టిన్ జార్జ్‌ల ధర్మాసనం ముందు ఈ కేసు విచారణకు వచ్చింది. బీఆర్ఎస్ నుంచి ఫిరాయించిన 10 మంది ఎమ్మెల్యేలలో ఇప్పటికే ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై తెలంగాణ స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని.. మిగతా ముగ్గురు ఎమ్మెల్యేలపై నిర్ణయానికి కొంత సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది కోరారు. స్పీకర్‌కు కంటి శస్త్ర చికిత్స జరగడంతో ఆస్పత్రిలో ఉన్నారని, కొత్త అసెంబ్లీ సెక్రటరీ జనరల్ వచ్చినందున పక్రియ ఆలస్యమైందని న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టుకు నివేదించారు. ఇప్పటివరకు స్పీకర్ తీసుకున్న నిర్ణయాలను నివేదిక రూపంలో ఆయన కోర్టుకు సమర్పించారు. మిగతా ముగ్గురు సభ్యులపై నిర్ణయం తీసుకునేందుకు నాలుగు వారాల సమయం కావాలని ధర్మాసనానికి స్పీకర్ తరపు న్యాయవాది విజ్ఞప్తి చేశారు. త ఏడాదిగా ఇదే చెబుతున్నారని బీఆర్ఎస్ తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. గతంలో మూడు నెలల్లోనే ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశించినా పట్టించుకోలేదని పాడి కౌశిక్ రెడ్డి తరపు న్యాయవాది శేషాద్రి నాయుడు న్యాయస్థానం దృష్టికి తీసుకొచ్చారు. ఏడుగురు ఎమ్మెల్యేల అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకున్నారని, మిగిలిన ముగ్గురిపై నిర్ణయం తీసుకునేందుకు సమయం కావాలని స్పీకర్ తరపు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ కోర్టును కోరారు. అయితే రెండు వారాలు సమయం ఇస్తున్నామని.. రెండు వారాల్లో స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో కోర్టుకు చెప్పాలని ధర్మాసనం ఆదేశించింది.

## రైతుల పంటలకు గిట్టుబాటు ధరల కల్పన

మొదటిపేజీ తరువాయి..

తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. వానాకాలం 2025-2026 సీజన్‌లో కందుల కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు. శుక్రవారం.. ఖమ్మం జిల్లాలో మంత్రి తుమ్మల పర్యటించిన ఆయన.. పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. రైతులకు లాభదాయక ధర కల్పించడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం, టీజీ మార్క్‌ఫెడ్ సమన్వయంతో ఓ÷ూఖ కొనుగోళ్లు ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా 4,99,393 ఎకరాల్లో కందులు సాగవుతున్నాయని పేర్కొన్నారు మంత్రి తుమ్మల. వాస్తవానికి సుమారు 2,99,635 మెట్రిక్ టన్నుల ఉత్పత్తి వస్తుందని అంచనా వేశామని తుమ్మల తెలిపారు. ఈ లెక్కన క్వింటాల్‌కు రూ. 8,000 ఓ÷ూఖ నిర్ణయించామన్నారు. అయితే.. ప్రస్తుతం మార్కెట్ ధర రూ. 7,200 వరకు మాత్రమే ఉందని ప్రస్తావించారు. కేంద్ర ప్రభుత్వం నుంచి 1,71,310 మెట్రిక్ టన్నుల కొనుగోలుకు అనుమతి ఇచ్చిందని వివరించారు. 2025 డిసెంబర్ 27 నుంచి 2026 మార్చి 26 వరకు కొనుగోళ్లు జరుగుతాయని వెల్లడించారు. రాష్ట్రంలో మొత్తం 82 కొనుగోలు కేంద్రాలను ప్రతిపాదించామని తెలిపారు. ఇప్పటికే 13 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించినట్లు వివరించారు. జనవరి 16 నాటికి 32 మంది రైతుల నుంచి 30.25 మెట్రిక్ టన్నుల కొనుగోళ్లు జరుగుతాయనే అంచనా వేశామని వెల్లడించారాయన. వీటి మొత్తం విలువ రూ. 0.24 కోట్లు ఉంటుందని అంచనా వేశామని పేర్కొన్నారు మంత్రి. నారాయణపేట జిల్లాలో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని ఆయన తెలిపారు. ఆయా పంటల రాకల ఆధారంగా ఇతర జిల్లాల్లోనూ దశలవారీగా కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. అన్నదాతలు మధ్యవర్తులకు పంటను అమ్మొద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. టీజీ మార్క్‌ఫెడ్ కేంద్రాలకు మాత్రమే పంటను తీసుకు రావాలని సూచించారు. కొనుగోలు మొత్తాన్ని డీబీటీ ద్వారా నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయాలని అధికారులను ఆదేశించారు. రైతు సంక్షేమానికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని తుమ్మల నాగేశ్వరరావు భరోసానిచ్చారు.

## మెట్రో రెండోదశకు కేంద్ర సుముఖం

మొదటిపేజీ తరువాయి..

సూచించారు. ఈ మేరకు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ మెట్రో రెండో దశ పనుల పురోగతి గురించి ప్రస్తావించారు. అలాగే హైదరాబాద్ నగరంలో ఎదురవుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి, రవాణా సౌకర్యాలను మెరుగుపరచడంలో భాగంగా నగరంలో మెట్రో రెండో దశ పనులు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయంలో భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతి కోరిందని గుర్తుచేశారు. ఇప్పటికే అమలు జరుగుతున్న మొదటి దశ మెట్రోను ఎల్ అండ్ టీ నుంచి రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, తామే నిర్వహిస్తామని ప్రకటించిందని ప్రస్తావించారు. లావాదేవీలు పూర్తయిన తర్వాత రెండో దశ నిర్మాణంపై కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే హైదరాబాద్ మెట్రో రెండో దశ నిర్మాణానికి అంగీకరించిందని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ గుర్తు చేశారని అన్నారు. మెట్రో మొదటి దశను రాష్ట్ర ప్రభుత్వం ఎల్ అండ్ టీ నుంచి తీసుకోవడం, రెండో దశకు సన్నాహాల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి సంయుక్తంగా కమిటీ ఏర్పాటు చేయడంపై సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి నిర్ణయించారని కూడా కేంద్రమంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తనకు తెలిపారని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఇద్దరు, కేంద్ర ప్రభుత్వం తరపున మరో ఇద్దరు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. ఇందుకోసం రాష్ట ప్రభుత్వం తరపున ఇద్దరు అధికారుల పేర్లను పంపాలని కోరినట్లు కూడా వివరించారు. కానీ, ఇంతవరకు రాష్ట్ర ప్రభుత్వం అధికారుల పేర్లను ఎందుకు ప్రతిపాదించలేదని ప్రశ్నించారు. కావున సీఎం రేవంత్‌రెడ్డి వెంటనే ఇద్దరు అధికారుల పేర్లను పంపి సమావేశ నిర్వహణకు ప్రయత్నం చేయాలని సూచించారు.

# పొన్కల్ గ్రామ ఉద్యోగుస్తుల సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు






**మామడ జనవరి 16 (ప్రజా జ్యోతి) :** మామడ మండలంలోని పోన్కల్ గ్రామంలో విలేజ్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మకర సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలను నిర్వహించారు. గ్రామంలోని యువత, బడి పిల్లలు పెద్ద సంఖ్యలో ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు. రంగురంగుల ముగ్గులు గొబ్బెమ్మలతో సంక్రాంతి పండుగకు ఒక నూతన ఉత్సాహాన్ని తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు యు. రమేష్ , నాయకులు సి. హెచ్ హరీష్ కుమార్, కె. గంగా రెడ్డి, రాజ రెడ్డి, ఉప సర్పంచ్ పీ. రాజారెడ్డి, మాజీ ఎంపీటీసీ కె.రాజ రెడ్డి,లింగన్న, రామ్ దాస్, భాస్కర్, సీత రామ్ పాల్గొన్నారు. మొదటి బహుమతిగా వేయి, రెండో బహుమతి గా ఐదు వందలు, మూడవ బహుమతిగా మూడువందల రూపాయలను విజేతలకు ముఖ్య అతిథుల చేతుల మీదుగా నగదు మరియు గిఫ్ట్ అందించారు. మొదటి బహుమతి సీనియర్ విభాగంలో చెరుకు కావ్య. రెండో బహుమతి మహిత గెలుపొందారు. జూనియర్ విభాగంలో మొదటి బహుమతిగా పి. ఆద్య శ్రీ ఏడవ తరగతి, రెండో బహుమతి దివిజ ఏడవ తరగతి, మూడవ బహుమతిగా రాజ శ్రీ ఆరవ తరగతి విద్యార్థులు గెలుపొందారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ జనరల్ సెక్రెటరీ శేఖర్, క్యాషియర్ ఆర్ టి సి కండక్టర్ రామ్ ప్రసాద్, మరియు యూనియన్ మెంబర్లు భూమారెడ్డి, రజనీకాంత్, శేఖర్, డ్రైవర్ రమేష్, వైవస్వత్,రాకేష్,యం.చంద్ర శేఖర్,చంద్ర భూషణ్,బి.సతీష్ కుమార్,శ్రీనివాస్,వెంకట సరసింహ రావు తో పాటు రెడ్డి గంగారెడ్డి, నర్సయ్య, శ్రీను,వినోద్, ప్రశాంత్, కాల్వ అశోక్,వంశీకృష్ణ, గ్రామ పురోహితులు కాంత్ పంతులు మరియు గ్రామస్తులు విద్యార్థులు మరియు జార్జ్ గా వాసవి,ప్రమోద, రాజశ్రీ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఫ్లూ ఇన్ఫ్లుయెంజా అంటే ఏమిటి?




**నిర్మల్, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** ఫ్లూ ఇన్ఫ్లుయెంజా అనేది ఒక సాధారణ అంటువ్యాధి సంక్రమణ, వైరస్ వల్ల కలుగుతుంది. ఇది దగ్గు మరియు తుమ్ముల ద్వారా వ్యాపిస్తుంది. కాలానికి అనుగుణంగా ఎప్పుడైనా ఫ్లూ సంక్రమించవచ్చు, కానీ సాధారణంగా శీతాకాలంలో సంభవిస్తుంది. అంతేకాకుండా దీనిని కాలానుగుణ ఫ్లూ అని కూడా పిలుస్తారు. ఇన్ఫ్లుయెంజా ఆర్ఎన్ఎ వైరస్ పై కలిగిస్తుంది, ఇది ఊపిరితిత్తుల సంక్రమణకు (ఇన్ఫెక్షన్) కారణమవుతుంది.సాధారణ జనాభా అంతా ఇలాంటి వైరల్ సంక్రమణలతో పోరాడగలదు, ఇన్ఫ్లుయెంజా వైరస్ తీవ్రమైన అనారోగ్యంతో పాటు 0.1శాతం మరణ రేటును కూడా కలిగిస్తుంది. 65 ఏళ్ల పైబడిన పెద్దవారు మరియు 5 ఏళ్ల లోపు వయస్సు పిల్లలు ఇన్ఫ్లుయెంజా వైరస్ వల్ల ప్రభావితమయ్యే ప్రమాదం ఎక్కువ. గర్భిణీ స్త్రీలు, గుండెరోగం లేదా బలహీనంగా ఉన్న వ్యక్తులు, ఆస్మా, సంక్రమణ కేంద్రంలో పని చేసేవారు, దీర్ఘకాలిక శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్న వ్యక్తులు కూడా ఇన్ఫ్లుయెంజా సంక్రమణ (ఇన్ఫెక్షన్) ఎక్కువ ప్రమాదంగా ఉంటుంది.

**ప్రధాన సంకేతాలు,లక్షణాలు ఏమిటి? :** మొదట్లో, ఫ్లూ ఒక తీవ్రమైన సాధారణ జలుబులా అనిపించవచ్చు. గొంతు నొప్పి, ముక్కు కారడం,తుమ్ములు వంటి సాధారణ లక్షణాలు ఉండవచ్చు. జలుబు, ఫ్లూ మధ్య ప్రధాన తేడా ఏమిటంటే, ఫ్లూ జలుబులా కాకుండా వేగంగా అభివృద్ధి చెందుతుంది.లక్షణాలు సాధారణంగా సంక్రమణ వ్యాపించిన 1 నుండి 3 రోజుల్లో అభివృద్ధి చెందుతాయి. సాధారణంగా ఒక వారం లోపు లక్షణాలు తగ్గుముఖం పడతాయి. **ఫ్లూ యొక్క లక్షణాలు ఈ క్రింద ఇవ్వబడ్డాయి :** 38ీజ (100.4ీఖీ) లేదా పైన ఉండే ఆకస్మిక జ్వరం గొంతు నొప్పి, ఆకలి తగ్గుదల. తలనొప్పి, పొడి దగ్గు, అలసరం, వికారము, ముక్కు దిబ్బడ.

**దీనికి ప్రధాన కారణాలు ఏమిటి? :** ఇన్ఫ్లుయెంజా వైరస్ పలు కలిగిన వైరస్ అది మూడు రకాలుగా ఉంటుంది. ఇన్ఫ్లుయెంజా ఏ, బి, సి. తరచుగా ఎ,బి రకాలు, సీ రకం తో పోలిస్తే శ్వాస మార్గాలలో తీవ్రమైన సంక్రమణ (ఇన్ఫెక్షన్) కలిగిస్తాయి. అధిక మరణ రేటును కలిగి ఉంటాయి.వైరస్ సంక్రమిత వ్యక్తి నుండి దగ్గు, తుమ్ములు లేదా మాట్లాడటం ద్వారా ఈ వైరస్ వ్యాపిస్తుంది. కనీసం, నేరుగా వైరస్ సంక్రమిత బిందువులను పీల్చడం లేదా వైరస్ కలుషితమైన ఉపరితలాలను తాకడం వల్ల కూడా వైరస్ సంక్రమించవచ్చు. లక్షణాలు మొదలయ్యే ముందు కూడా సోకిన వ్యక్తులు బాగా సంక్రమకంగా (వ్యాధి వ్యాప్తి చేసేవారు) ఉంటారు.మొదటి లక్షణం కనిపించే రెండు రోజుల ముందు నుంచే వారు సంక్రమకంగా ఉంటారు.ఇన్ఫ్లుయెంజా వైరస్ కాలంతో పాటు సిరమ్యాన మార్పులను చెందుతుంటాయి, అంటే అవి మ్యూటేషన్ చెందుతాయి. ఇది జీవితం కాలం పాటు వైరల్ ఇన్ఫెక్షన్ అవకశాన్ని కలిగిస్తుంది.

**ఎలా నిర్ధారించాలి మరియు చికిత్స ఏమిటి? :** ఇంట్లో విశ్రాంతి తీసుకోవాలి, ఎక్కువ నీరు త్రాగాలి, పరీక్ష కోసం వైద్యులను కూడా సంప్రదించాలి.పాలిమరేస్ చైన్ రియాక్షన్, రాపిడ్ యాంటిజెన్ టెస్ట్ లేదా ఇమ్యునోఫ్లోరెసెన్స్ అసే వంటి పరీక్షలు మీ శ్వాస సంబంధిత నమూనాలను సేకరించి చేస్తారు.అప్పుడు, వైద్యులు యాంటీవైరల్ మందులను సూచిస్తారు. ఈ యాంటీవైరల్ మందులకు వికారం మరియు వాంతులు వంటి దుష్ప్రభావాలు ఉంటాయి.జ్వరం, అసౌకర్యాన్ని తగ్గించేందుకు యాంటీపైరేటిక్ మందులు, యాంటీ ఇన్ఫ్లమేటరీ మందులు సూచించబడతాయి. శిశువుల్లో అయితే, శిశువు శరీరంలో నీటి స్థాయి నిల్వచేందుకు తల్లి పాలివ్వడాన్ని పెంచాలి.

# పెండింగ్లో ఉన్న ఏడునెలల వేతనాలు వెంటనే చెల్లించాలి




- జిల్లా కలెక్టరేట్ ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో నిరసన
- గిరిజన హాస్టల్ లో ఆల్పాహారం బోండాబజ్జీనీ మినహాయించాలి ప్రమాదాలు జరుగుతున్నాయి
- మరణించిన రాజు అనే డైలీవేజ్ వర్కర్ కుటుంబానికి న్యాయం చేయాలి
- రేపటిలోగా పెండింగ్ వేతనాలు చెల్లించకుంటే ఆందోళన కార్యక్రమాలు చేపడతాం
- వెలిశాల కృష్ణమాచారి సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** ఆసిఫాబాద్ జిల్లా కలెక్టరేట్ ఎదుట తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు మరియు డైలీవేజ్,ఔట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో పెండింగ్లో ఉన్న ఏడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయకార్యదర్శి వెలిశాల క్రిష్ణమాచారి మాట్లాడుతూ.. జిల్లా వ్యాప్తంగా గిరిజన ఆశ్రమ పాఠశాలలో పనిచేస్తున్న డైలీవేజీ మరియు అవుట్సోర్సింగ్ వర్కర్లకు గత ఏడు నెలలుగా వేతనాలు చెల్లించడంలో అధికారులు విఫలం అయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. కేవలం ఇది అధికారుల జాప్యం వల్లనే వేతనాలు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. ఈ మధ్యకాలంలో రౌటసంకపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో రాజు అనే డైలీ వేజ్ వర్కర్ వర్కర్ అల్పాహారం బొండా బజ్జీలు చేస్తూ నూనె శరీరం అంత పడి హాస్పిటల్ పాలై చికిత్స పొందుతూ హఠాత్తుగా మరణించడం జరిగిందని ఈ వర్కర్ కుటుంబానికి న్యాయం చేయాలని, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని ఎక్స్ గ్రేషియా ఐదు లక్షల రూపాయలు వెంటనే చెల్లించాలని అన్నారు.హాస్టల్లో బోండా బజ్జీలు చేస్తున్న క్రమంలో నూనె చెట్లి శరీరంపై పడడం మూలాన అనారోగ్యానికి గురవుతున్నారని, వీరికి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలు వెంటనే కల్పించాలని, పెను ప్రమాదంగా మారిన బొండాబజ్జీని మినహాయించి దాని స్థానంలో వేరేది చేపించాలని అన్నారు. ఆసిఫాబాద్ జిల్లాలో గిరిజన హాస్టల్ వర్కర్లకు గత ఏడు నెలలుగా పెండింగ్ వేతనాలు ఉండగా సరిపడ బడ్జెట్ లేనందున కేవలం జూన్ నెల వేతనం మాత్రమే చెల్లిస్తున్నామని, జూలై నెల వేతనం పంపించామని ఆ వెయిటింగ్ గౌట్ అప్రూవల్ అనేదీ చెబుతున్నార న్నారు. గత 15 రోజులుగా ఇదే మాట చెబుతున్నారని, ఆన్లైన్లో పలుసార్లు పేర్లు తప్పుల వలన ఆలస్యం జరిగిందని అన్నారు. దీనివలన జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న గిరిజన హాస్టల్ వర్కర్లు నెలలుగా పనిచేస్తూ కూడా పండగ పూట పస్తులు ఉండాల్సిన దుస్థితి ఏర్పడిందని తెలిపారు. దీనికి కారణం ప్రభుత్వ అధికారులలేనని మండిపడ్డారు. ఇకనైనా జూలై నెల వేతనం 40 ఒక లక్ష 25 వేల 660 రూపాయలు ఈరోజు రేపటిలోగా చెల్లించాలని, మిగతా ఆరు నెలల వేతనం వారం రోజుల్లో చెల్లించాలని, లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన ఆశ్రమ పాఠశాలలు హాస్టల్స్ డైలీ వేజ్ అవుట్సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు అరిగిన కోటయ్య, కమల మరియు జిల్లా నాయకులు శంకర్, మారుతి ఛాయా జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక మునిసిపాలిటీ ఎన్నికలు యువతకు చరిత్ర సృష్టించే అవకాశం - జనసేన నాయకులు




**ఆసిఫాబాద్ టౌన్ జనవరి 16 ప్రజా జ్యోతి :** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా స్థానిక మునిసిపాలిటీ ఎన్నికలు యువతకు చరిత్ర సృష్టించే గొప్ప అవకాశమని జనసేన పార్టీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదిలాబాద్ కోఆర్డినేటర్ మంతెన సంపత్ కుమార్, రాష్ట్ర యువజన విభాగం సభ్యులు మరియాల వినీత్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి రావాల్సిన అవసరాన్ని స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రాజకీయాలు వారసత్వంగా దక్కే ఆస్తులు కాదని, ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం, సేవాభావం, నిజాయితీ ఉన్న యువత చేతుల్లోకి రాజకీయాలు రావాల్సిన బాధ్యత ఉందన్నారు. మార్పు కోరుకునే యువత ప్రశ్నించే స్థాయి నుంచి నిర్ణయాలు తీసుకునే స్థాయికి రావాల్సిన సమయం ఆసన్నమైందని పేర్కొన్నారు. నేటి యువత చదువుకున్నప్పటికీ ఉద్యోగాలు లేవని, ఉద్యోగాలు ఉన్నా గౌరవం లేదని, మరోవైపు ప్రజా సమస్యలు ప్రతి వీధిలో స్పష్టంగా కనిపిస్తున్నాయని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితులు మారాలంటే సోషల్ మీడియా పోస్టులు, వాట్సాప్ ఫార్వర్డ్స్ మాత్రమే సరిపోవని, మునిసిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసి వ్యవస్థలోకి వెళ్లినప్పుడే నిజమైన మార్పు సాధ్యమవుతుందని యువతకు సూచించారు. జనసేన పార్టీ పదవుల కోసం కాకుండా ఆశయాల కోసం నిలబడిన పార్టీ అని వారు స్పష్టం చేశారు. నిజాయితీ, ధైర్యం, సేవాభావం ఉన్న యువకులు, యువతులకు జనసేనలో పూర్తి స్థాయిలో అవకాశాలు ఉన్నాయని, ఆదిలాబాద్ జిల్లా మొత్తం నుంచి యువత రాజకీయాల్లోకి రావాలని పార్టీ స్పష్టమైన నిర్ణయం తీసుకుందని తెలిపారు. పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆశయాలను గుర్తు చేస్తూ, యువత రాజకీయాలకు దూరంగా ఉంటే రాజకీయాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని హెచ్చరించారు. అందుకే పవన్ కళ్యాణ్ యువత ముందుకు రావాలని పిలుపునిస్తున్నారని, ఆ పిలుపును క్షేత్రస్థాయిలో అమలు చేయడమే జనసేన లక్ష్యమని పేర్కొన్నారు.

# ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి, ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలి : ఎస్సై

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి):** జిల్లా ఎస్పీ శ్రీమతి నితికా పంత్ ఆదేశాలనుసారం కెరమెరి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎస్సై మధుకర్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బందికి మరియు కెరమెరి ప్రజలకు ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కల్పించడం జరిగింది.ఎస్సై ఎన్.మధుకర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఆక్సిడెంట్ల ద్వారానే ఎక్కువ మరణాలు జరుగుతున్నాయని అన్నారు.ప్రతి ఒక్కరూ ద్విచక్ర వాహనం నడుపుతున్న సమయంలో ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని, అదేవిధంగా మద్యం సేవించి ఎటువంటి వాహనాలు గాని నడపవద్దని సూచించారు. కారు నడుపు తున్న సమయంలో ఖచ్చితంగా సిట్ బెల్ట్ పేట్టుకోవాలని, ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపవద్దని పేర్కొన్నారు. డాక్టర్ రియాన్, మరియు వైద్య సిబ్బంది, నాయకులు కంబాల వినేష్, సీఐటీయూ మండల కన్వీనర్ ఆనంద్ రావు,చంద్ర శేఖర్, రుద్ర దాస్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## టీఎన్జిఓ యూనియన్ క్యాలెండర్ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే




**నిర్మల్, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో టీఎన్జిఓ (తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్) నూతన సంవత్సర క్యాలెండర్ను ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, టీఎన్జిఓ అధ్యక్షులు వెల్మల ప్రభాకర్,సెక్రటరీ రవి కుమార్ తోపాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## ఓమౌ జయః ఊర్జిషా నిలయ నిర్మాణానికి భూమి పూజ

– భూమి పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి




**నిర్మల్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లా దిలావర్ పూర్ మండల కేంద్రంలో ఓమౌ జయః ఊర్జిషా నిలయ నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమి పూజ చేసారు. అనంతరం ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డిని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, నాయకులు ముత్యం రెడ్డి, గుండంపల్లి సర్పంచ్ తక్కల రమణ రెడ్డి, మాజీ సర్పంచ్ వీరేష్, శైలేశ్వర్, తో పాటు మండల నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు ముమ్మర ఏర్పాట్లు

– సభ ప్రాంగణాన్ని పరిశీలించిన జిల్లా ఎస్పీ




**నిర్మల్, జనవరి 16 (ప్రజా జ్యోతి) :** నిర్మల్ జిల్లాలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా నిర్మల్ పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించనున్న బహిరంగ సభ ప్రాంగణాన్ని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా ఏర్పాట్లు, వేదిక, విఐపీ ప్రవేశ మార్గాలు, ప్రజల ప్రవేశ––నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రాంతాలు, ట్రాఫిక్ నియంత్రణ చర్యలపై అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు అవకాశం లేకుండా కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా ఎస్పీ డా.జి. జానకి షర్మిల తో పాటు నిర్మల్ ఏఎస్పీ సాయి కిరణ్, పట్టణ ఇన్స్పెక్టర్ నైలు, ఇతర అధికారులు, సిబ్బంది ఉన్నారు.

## పట్టు పట్టి ఉద్యోగం కొట్టి

– సిఐఎస్ ఎఫ్లో మెరిసిన అబ్దుల్లాపూర్ ఆణిముత్యం



**లోకేశ్వరం జనవరి 16 (ప్రజా జ్యోతి) :** రెక్కడితే డొక్కాడని ఆ కుటుంబం అసలే పేదరికం భూమిలేని నిరుపేద కుటుంబం తల్లి దండ్రులు కూలి పని చేస్తూ చదువుపించిన ఆ తల్లిదండ్రుల శ్రమ వృధా కాలేదు గురువారం రాత్రి విడుదల చేసిన సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్లో ఆఫీసర్గా ఉద్యోగం సాధించాడు ఆ యువకుడు వివరాలలోకి వెళితే నిర్మల్ జిల్లా లోకేశ్వరం మండలం అబ్దుల్లాపూర్ గ్రామానికి చెందిన దడిగే పెద్ద భోజన్న నర్సవ్వ ల రెండవ కుమారుడు దడిగే అనిల్ చిన్నప్పటినుండి చదువులో రాణిస్తూ మరోవైపు హైదరాబాదులో సమయం దొరికినప్పుడు ఏదో ఒక పని చేస్తూ పట్టు పట్టి ఉద్యోగం సాధించాడు భారత హోం మంత్రిత్వ శాఖ కింద పని చేసే కేంద్ర సాయుధ పోలీస్ దళంలో ఆఫీసర్గా ఉద్యోగం సాధించాడు ఆ యువకుడు ఈ విషయం పట్ల ప్రజా జ్యోతి ప్రతినిధి ముచ్చటించగా ఉద్యోగం రావడం చాలా ఆనందంగా ఉందని తల్లిదండ్రుల శ్రమ మరచిపోలేనిదని ప్రభుత్వ రంగ సంస్థలు, విమానాశ్రయాలు, అను కేంద్రాలు, మౌలిక సదుపాయాల భద్రత కల్పించడం లక్ష్యంగా పనిచేస్తామని ఆయన తెలిపారు ఏది ఏమైనా పేదరికంలో పుట్టి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగం సాధించడం పట్ల తల్లిదండ్రుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది యువకుడు ఉద్యోగం సాధించడంపట్ల పలువురు యువకులు గ్రామస్తులు అభినందించారు.

## గల్ఫ్ కార్మికుల కోసం గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలి



**జన్నారం,జనవరి16(ప్రజాజ్యోతి) :** గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 500 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేసి గల్ఫ్ కార్మికులను ఆదుకోవాలని తెలంగాణ గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి కామన్ పెల్లి ఉపాధ్యక్షుడు వంగల శేఖర్ కోరారు. ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపొందిన కామన్ పెల్లి సర్పంచ్ పేరం శ్రీనివాస్, ఉపసర్పంచ్ మరియు వార్డ్ సభ్యులను శుక్రవారం రోజున కామన్ పెల్లి గల్ఫ్ కార్మికుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గల్ఫ్ దేశాల్లో గల్ఫ్ కార్మికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కుంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇల్లు,పిల్లలను వదిలి పొట్ట చేత పట్టుకొని దేశం గానీ దేశం వెళ్లి నానా అవస్థలు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం 500 కోట్లతో గల్ఫ్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి చాట్ల తిరుపతి, క్యాషియర్ సాట్ల సత్యం, తాళ్ల పెల్లి రమేష్, సలహాదారులు పంచరూపుల మల్లేష్, లౌడియ అరవింద్,సభ్యులు కొలిమి కుంట్ల లక్ష్మీపతి, పసుల రాజు, కొలిమి కుంట్ల సత్తన్న, కందుల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి ముగ్గుల పోటీల్లో ఇంటింటికి బహుమతులు అందజేసిన సర్పంచ్

**ఆసిఫాబాద్, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ సంక్రాంతి పండుగ నేపథ్యంలో సరికొత్త ఆలోచన చేశారు. ఇంటింటికీ తమ ఇంటింటా అందంగా రంగుల ముగ్గులు వేసిన గ్రామ యువతులకు,మహిళలకు ప్రతి ఒక్కరికి తేడా భావం లేకుండా ఇంటి ముందు సంక్రాంతి ముగ్గు వేసిన మహిళలకు,యువతులకు తనదైన శైలిలో బహుమతులు అందజేశారు. ప్రోత్సహించారు. పోటీల్లో నెగ్గిన వారికి మాత్రమే మొదటి బహుమతి, రెండో బహుమతులు ఇస్తుంటారు.సామాన్యంగా కానీ సరండి గ్రామపంచాయతీ సర్పంచ్ బాపూజీ ఎవరు ఓటమి, విజయం అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరూ విజేతలు అన్నవిదంగా ఇంటింటికి తానే పర్యవేక్షణలో ముగ్గులను పరిశీలించారు.అనంతరం వాంకిడి మండలం లోని సరండి గ్రామ పంచాయతిలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ మొహార్లే బాపూజీ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించ జరిగింది. ఈ పొట్టిలో మొత్తం గ్రామపంచాయతీ మహిలందరలు పాల్గొనగ బహుమతులను ఇంటింటికి సర్పంచ్ స్వయంగా తిరుగుతూ చిరు బహుమతులను అందజేశారు.విజేతలుగా గ్రామపంచాయతీ మహిలందరు నిలిచారను సర్పంచ్ కొనియాడారు. ముగ్గుల పోటీలలో గ్రామపంచాయతీ మహిలందరు సత్తా చటారాని తెలిపారు. ఇంటింటికి రంగురంగుల ముగ్గులు వేసిన ఆడపడుచులకు బహుమతులతో సర్పంచ్ మహిళలను ప్రోత్సహించారు. ఆటపాటల్లో అన్ని రంగాల్లో మహిళలు ముందుండలని ఆకాంక్షించారు. సర్పంచ్ ప్రోత్సాహకాలతో,చిరు కానుక బహుమతులతో మహిలందరిలో ఉత్సాహం నెలకొంది.సంక్రాంతి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సర్పంచ్ బాపూజీ పేర్కొన్నారు.

## సీఎం పర్యటన నేపథ్యంలో మహబూబ్‌నగర్‌లో ట్రాఫిక్ మళ్లింపు

### – ప్రజలు సహకరించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి

**మహబూబ్‌నగర్, జనవరి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటన సందర్భంగా ప్రజల భద్రతతో పాటు ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు శనివారం జిల్లా పోలీసులు ట్రాఫిక్ మళ్లింపు నిబంధనలు అమలు చేస్తున్నట్లు జిల్లా పోలీసు కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం సభకు సంబంధించిన వాహనాలు తప్ప, సాధారణ వాహనాలకు కొన్ని మార్గాల్లో అనుమతి ఉండదని పోలీసులు స్పష్టం చేశారు. పిస్తా హౌస్ బైపాస్‌--రాయచూర్ రోడ్డు, భూత్పూర్--మహబూబ్‌నగర్ టౌన్ మార్గం, పీయూ కాలేజ్ కొత్త బైపాస్ నుంచి పిస్తా హౌస్ వరకు మార్గాల్లో ట్రాఫిక్ పరిమితులు అమలులో ఉంటాయని తెలిపారు. ప్రత్యామ్నాయ మార్గాలు ఇలా ఉన్నాయి: కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్‌కు వచ్చే వాహనాలు ఎన్హెచ్-44లో తాటికొండ మీదుగా పట్టణంలోకి ప్రవేశించవచ్చు. జడ్చర్ల నుంచి రాయచూర్‌కు వెళ్లే వాహనాలు ఎస్ వీ ఎస్ హాస్పిటల్ ముందు నుంచి అర్ టి సీ బస్టాండ్, వన్‌టౌన్ చౌరస్తా మీదుగా రాయచూర్ రోడ్డు చేరుకోవాలి. నాగర్‌కర్నూల్ నుంచి మహబూబ్‌నగర్ టౌన్‌కు వచ్చే వాహనాలు భూత్పూర్ ఫ్లైఓవర్ క్రింది భాగంలో ఎడమ వైపు మలుపు తీసుకొని తాటికొండ మీదుగా పట్టణంలోకి రావాలని సూచించారు. ఈ ట్రాఫిక్ మళ్లింపు నిబంధనలను ప్రజలందరూ తప్పనిసరిగా పాటించి పోలీసులకు సహకరించాలని జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతోనే శాంతిభద్రతలు, ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించగలమని తెలిపారు.

## సీఎం పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

### రూ.1200 కోట్ల అభివృద్ధి పనుల శంకుస్థాపన చేయనున్న ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి

**మహబూబ్‌నగర్, జనవరి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (జనవరి 17) మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనకు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టాలని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్య, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డితో కలిసి సీఎం పర్యటనకు సంబంధించిన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా




ఎంవీఎస్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న బహిరంగ సభ ఏర్పాట్లు, అలాగే చిట్టిబోయినపల్లి వద్ద ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల వద్ద ముఖ్యమంత్రి కార్యక్రమాలకు సంబంధించిన ఏర్పాట్లను అధికారులు మంత్రి పరిశీలించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో సుమారు రూ.1200 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి శంకుస్థాపనలు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లా అభివృద్ధికి వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు కావడం జిల్లా ప్రజల అదృష్టమని మంత్రి పేర్కొన్నారు. విద్య, వైద్యం, మౌలిక వసతులు, రవాణా, సాగునీరు, తాగునీరు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రహదారులు, భవనాల రంగాల్లో భారీగా నిధులు కేటాయిస్తూ జిల్లా సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. జడ్చర్ల సమీపంలోని చిట్టిబోయినపల్లి వద్ద రూ.200 కోట్లతో ఏర్పాటు కానున్న ఐఐఐటి కళాశాల భవన నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, ఉమ్మడి పాలమూరు ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష నెరవేరబోతుందని అన్నారు. బాసర ఐఐఐటి నమూనాలో, అత్యాధునిక వసతులతో 31 ఎకరాల విస్తీర్ణంలో రూ.200 కోట్ల అంచనా వ్యయంతో ఐఐఐటి కళాశాల నిర్మాణం జరగనుందని తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా విద్యార్థులకు 60--70 కిలోమీటర్ల పరిధిలో అందుబాటులో ఉండేలా, జాతీయ రహదారి పక్కనే చిట్టిబోయినపల్లి వద్ద కళాశాల నిర్మించనున్నట్లు చెప్పారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603 కోట్లు, పాలమూరుకు శాశ్వత తాగునీటి పరిష్కారానికి రూ.220 కోట్లు, ఎంవీఎస్ కళాశాల అదనపు భవన నిర్మాణానికి రూ.20 కోట్లు, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ తదితర అభివృద్ధి పనులకు కూడా ఎంవీఎస్ కళాశాల మైదానంలో శంకుస్థాపనలు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) దేవేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మధుసూదన్ నాయక్, ఆర్డీఓ ఈ. నవీన్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ గెలుపొందిన కోనాపూర్ విలేజ్

**సదాశివపేట జనవరి 16 ప్రజాజ్యోతి:-**
సంక్రాంతి పండగను పురస్కరించుకొని డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ గెలుపొందిన కోనాపూర్ విలేజ్ టీంకు ట్రోఫీని బహూకరిస్తున్న సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్ కుమార్ ఊసు కరాటే జిల్లా అధ్యక్షులు ముజీబ్ మాస్టర్ డివైఎఫ్ఐ సంగారెడ్డి జిల్లా కార్యదర్శి అనిల్, ఆలమిన్ ప్రిన్సిపల్ గని ఫిజికల్ కోచ్ మన్సూర్ అహ్మద్ కోనాపూర్ యువ నాయకులు బక్కన్న టేమ్రిస్ ఫిజికల్ కోచ్ కజీమ్ తదితరులు పాల్గొనడం జరిగింది.



# మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు జనసేన పార్టీ సిద్ధం

### మున్సిపల్ ఎన్నికల్లో గ్లాస్ గుర్తుపై పోటీ చేసేందుకు అభ్యర్థులకు జనసేన పార్టీ ఆహ్వానం

**మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 16 (ప్రజా జ్యోతి):**
జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న మున్సిపాలిటీ,కార్పొరేషన్ ఎన్నికలలో పోటీ చేసేందుకు జనసేన పార్టీ రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర జనసేనపార్టీ యువజన విభాగం అడ్ హాక్ కమిటీ సభ్యులు,జనసేన పార్టీ మఖ్తల్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ అన్నారు. శుక్రవారం నారాయణపేట జిల్లా మఖ్తల్ నియోజకవర్గ కేంద్రంలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి,జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న మున్సిపాలిటీ కార్పొరేషన్ల ఎన్నికలలో జనసేన పార్టీ తెలంగాణలో కూడా పోటీ చేయనుంది కావున మన నారాయణపేట జిల్లా అన్ని మున్సిపాలిటీలలో జనసేన పార్టీ గ్లాస్ గుర్తుతో పోటీకి సిద్ధంగా ఉందని కావున పోటీ చేయాలనుకునే వాళ్ళు పార్టీ కోసం కష్టపడి క్రమ శిక్షణతో మెలిగి జనసేన పార్టీ సిద్ధాంతాలు పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం ఆయన అడుగు జాడలో నడిచి భవిష్యత్తులో నారాయణపేట జిల్లాలో



జనసేన పార్టీ నిర్మాణం కోసం పనిచేయాలనుకునే వారు మున్సిపల్ కార్పరేషన్ ఎన్నికలలో జనసేన పార్టీ గ్లాస్ గుర్తు నుండి పోటీ చేయాలనుకునే ఆశావహులకు జనసేనపార్టీ మంచి రాజకీయ వేదిక,సమాజసేవ చేయాలనే యువత ఏ పార్టీ వారు అయినా సమాజస్పృహ ఉన్న వారికి జనసేన పార్టీ బీ ఫారం ఇస్తుంది కావున నారాయణపేట కొడంగల్ మరియు మఖ్తల్ మున్సిపల్ కార్పొరేషన్ లలో వారి యొక్క పేర్లు నమోదు చేసుకోగలరని తెలంగాణ రాష్ట్ర జనసేనపార్టీ యువజన విభాగం అడ్ హాక్ కమిటీ సభ్యులు మక్తల్ జనసేనపార్టీ ఇంచార్జ్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఒక ప్రకటనలో తెలియజేశారు. సంప్రదించవలసిన గౌడి బాల్ రెడ్డి 8498920204,శివ ప్రసాద్ 7095991126, జనసేన పార్టీ గ్లాస్ గుర్తుపై పోటీ చేయాలనుకున్నవారు పై నెంబర్లకు సంప్రదించాలని ఆయన తెలిపారు.

## పురపాలిక ఎన్నికల రిజర్వేషన్లను పకడ్బందీగా ఖరారు చేయాలి:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

**గద్వాల జనవరి 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి):**



పురపాలిక ఎన్నికల నిర్వహణకు ఆయా వర్గాల జనాభా,ఓటర్ల సంఖ్య ఆధారంగా రిజర్వేషన్లను పకడ్బందీగా ఖరారు చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో పురపాలిక ఎన్నికల రిజర్వేషన్లపై జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల కమిషనర్లు,ఇతర అధికారులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,మున్సిపల్ ఎన్నికల గెజిట్ నోటిఫికేషన్ ప్రకారం ప్రస్తుత ఎస్సీ,ఎస్టీ,బీసీ,తదితర వర్గాల ఓటర్ల సంఖ్య ఆధారంగా రిజర్వేషన్లు ఖరారు చేయాలన్నారు.శనివారం ఉదయం 11:00 గంటలకు ఆయా మున్సిపాలిటీల్లో వార్డుల వారీగా మహిళ రిజర్వేషన్లను ఖరారు చేయనున్నట్లు చెప్పారు.మున్సిపల్ ఎన్నికలకు వార్డుల వారీగా ఓటర్ల సంఖ్య ఆధారంగా పోలింగ్ స్టేషన్ల ఏర్పాటు,ఇతర ప్రక్రియ మొత్తం నిర్దేశిత సమయంలోగా పూర్తి కావాలన్నారు.ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు రిటర్నింగ్,ప్రిసైడింగ్,ఇతర అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు.ఎన్నికల విధులు నిర్వర్తించే అధికారులు,సిబ్బంది అదే మున్సిపాలిటీకి సంబంధించిన వారు కాకుండా ఇతర మండలాల వారిని తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.మున్సిపల్ ఎన్నికలను సజావుగా నిర్వహించేందుకు విధులు నిర్వర్తించే ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు,జెడ్పి డిప్యూటీ సీఈవో నాగేంద్రం,మున్సిపల్ కమిషనర్లు జానకి రామ్ సాగర్,శంకర్ నాయక్, సైదులు,రాజయ్య,ఇతర అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం

**మల్దకల్ జనవరి15(ప్రజా జ్యోతి డివిజన్):**
పభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ఎన్ఎస్ఎస్ యూనిట్ల ఆధ్వర్యంలో కొనసాగుతున్న శీతాకాల ప్రత్యేక శిబిరం లో భాగంగా యూనిట్-1నేతువానిపల్లి,యూనిట్-2 నేతువానిపల్లి తండాలలో వాలంటీర్లు విభిన్న రకాల కార్యక్రమాలు చేపట్టడం





జరిగింది.ఇందులో భాగంగా మొదట ఆయా గ్రామాలలో ర్యాలీ ద్వారా మీద నమ్మకాల నిర్మూలన,బాల కార్మిక వ్యవస్థ నియంత్రణ, అక్షరాస్యత పైన,పరిసరాలను పరిశుభ్రంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు.తదుపరి చివరి రోజు గురువారం సందర్భంగా వాలంటీర్స్ నుండి ఈ శీతకాల శిబిరం పైన ఫీడ్ బ్యాక్ తీసుకోవడం జరిగింది.అదే విధంగా వివేకానంద జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు,ఈ శిబిరంలో వారం పాటు మంచి ప్రతిభ కనబర్చిన వాలంటీర్స్ కు,చివరగా ప్రత్యేక శిబిరం సర్టిఫికేట్స్,సర్పంచ్ పద్మ వెంకటేష్,ప్రోగ్రామ్ ఆఫీసర్స్ యూనిట్-1రామాంజనేయులు గౌడ్,యూనిట్-2 భాగ్యలక్ష్మి ప్రదానం చేయడం జరిగింది.తదుపరి వాలంటీర్ ఎం ఎస్ ఎస్ ఉద్దేశంతో సాంస్కృతిక కార్యక్రమాలు అలరించారు. అనంతరం నేతువానిపల్లి,నేతువానిపల్లి తండాలలో ప్రధాన రహదారుల గుండా ఉన్న కంప చెట్లను,మురికి కాలువలు శుభ్రంగా చేయడం జరిగింది. ఆయా కార్యక్రమాల్లో కార్యక్రమాలలో గ్రామ సర్పంచ్ పద్మా వెంకటేష్ నాయక్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్,వాలంటీర్లు గ్రామ యువత పాల్గొనడం జరిగింది.

### విన్నర్ లకు, రన్నర్ లకు ట్రోఫీలు అందజేసిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్

**మంచిర్యాల, 16,జనవరి (ప్రజాజ్యోతి):**
మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని ముల్కల్ల గ్రామంలో గ్రామ మాజీ సర్పంచ్ మంచాల శ్రీనివాస్ తండ్రి జ్ఞాపకార్థం నిర్వహించిన మంచాల భీమయ్య ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ లో విజయం సాధించిన విజేతలు, రన్నర్ లకు ట్రోఫీలను శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ముల్కల్ల మాజీ ఎంపీటీసీ గడ్డం లతా-శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ ముల్కల్ల అధ్యక్షులు కుదుక సత్యం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఘనంగా జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారాల ప్రదానం

### – 84వ జయంతి సందర్భంగా విశిష్టులకు సన్మానం

**మహబూబ్‌నగర్, జనవరి 16:**
మహబూబ్‌నగర్, జనవరి 16:శ్రీ ( ప్రజా జ్యోతి బ్యూరో ) ఐదు పర్యాయాలు ఎంపీగా ఎన్నికై, అంగవైకల్యం ఉన్నప్పటికీ అంచలంచెలుగా ఎదిగి దేశ రాజకీయాల్లో ప్రత్యేక గుర్తింపు సాధించిన ఉత్తమ పార్లమెంటేరియన్ అవార్డు గ్రహీత, తెలంగాణ ఏర్పాటులో కీలక పాత్ర పోషించిన కీర్తిశేషులు సూదిని జైపాల్ రెడ్డి 84వ జయంతిని పురస్కరించుకుని జయప్రకాష్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ఆధ్వర్యంలో 'సూదిని జైపాల్ రెడ్డి స్ఫూర్తి పురస్కారాల' ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. శుక్రవారం స్థానిక జయప్రకాశ్ నారాయణ ఇంజనీరింగ్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన ఈ కార్యక్రమానికి జేపీఎన్‌సీ చైర్మన్ కే.ఎస్. రవికుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆధ్యాత్మిక రంగంలో సమాజానికి విశిష్ట సేవలు అందించిన పోతుల రాంరెడ్డి, గద్వాల చంద్రశేఖర్ రావు లను ఘనంగా సన్మానించి, ఒక్కొక్కరికి రూ.25 వేల నగదు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో





పాల్గొన్న డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ మాట్లాడుతూ, సూదిని జైపాల్ రెడ్డి జీవితం నిరంతర పోరాటానికి, ప్రజాసేవకు ప్రతీకగా నిలిచిందన్నారు. అంగవైకల్యాన్ని అడ్డంకిగా కాకుండా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగిన ఆయన జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఒబెదుల్లా కొత్వాల్, పురుషోత్తం రెడ్డి, మనోహర్ రెడ్డి, సూదిని రాంరెడ్డి, బాద్మి శివకుమార్, ఎస్. రాజేందర్ రెడ్డి, సాయిరెడ్డి తదితరులు పాల్గొని జైపాల్ రెడ్డి సేవలను స్మరించుకున్నారు. ప్రజాస్వామ్య విలువలు, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన కృషిని కొనసాగించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వక్తలు ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. కార్యక్రమం చివర్లో జైపాల్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేలా ఇలాంటి స్ఫూర్తి పురస్కారాలు నిరంతరం కొనసాగిస్తామని నిర్వాహకులు తెలిపారు.

## సీఎం పర్యటనకు మహబూబ్‌నగర్‌లో కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు

### డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ ఆధ్వర్యంలో 1,184 మంది పోలీసులతో భారీ బందోబస్తు

**మహబూబ్‌నగర్, జనవరి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )**



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి మహబూబ్‌నగర్ జిల్లా పర్యటనను పురస్కరించుకుని జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృత స్థాయిలో భద్రతా, బందోబస్తు ఏర్పాట్లు చేసింది. జడ్చర్ల మండలం చిట్టిబోయినపల్లి గ్రామంలో ఐఐఐటి కళాశాల భూమి పూజ కార్యక్రమం, క్రిస్టియన్‌పల్లిలోని ఎంవీఎస్ డిగ్రీ ప్రభుత్వ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్న బహిరంగ సభను దృష్టిలో ఉంచుకొని ఈ ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా పోలీసు కార్యాలయం తెలిపింది. జోగులాంబ జోన్--7 డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి పర్యటన సజావుగా జరిగేలా శంకుస్థాపన ప్రాంగణం, బహిరంగ సభా స్థలం, ప్రయాణ మార్గాలు మరియు పరిసర ప్రాంతాల్లో కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా, ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక నియంత్రణ చర్యలు కూడా అమలు చేస్తున్నారు. ఈ బందోబస్తు విధుల్లో ఒక ఎస్పీ, ఏడు అదనపు ఎస్పీలు, 10 డీఎస్పీలు, 34 సీఐలు, 77 ఎస్సైలు, 182 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 741 పీసీలు/వుమెన్ పీసీలు, 110 హోంగార్డులు, 22 వుమెన్ పీసీలు/వుమెన్ హోంగార్డులు కలిపి మొత్తం 1,184 మంది పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఏఎస్ఎన్ గార్డెన్‌లో బందోబస్తు విధులకు నియమితులైన పోలీసు అధికారులు, సిబ్బందితో డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ సమావేశమై సమగ్ర సూచనలు జారీ చేశారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా



చూడాలని, ట్రాఫిక్ సజావుగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని, వీఐపీ భద్రత దృష్ట్యా అన్ని విభాగాలు సమన్వయంతో విధులు నిర్వహించాలని ఆదేశించారు. మహబూబ్‌నగర్ జిల్లా పోలీసు యంత్రాంగం సమన్వయంతో చేపట్టిన ఈ భద్రతా ఏర్పాట్లతో ముఖ్యమంత్రి పర్యటన ప్రశాంతంగా, సురక్షితంగా కొనసాగేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ నగర్ కర్నూలు సంగ్రామ్ సింగ్ పాటిల్, అదనపు ఎస్పీ ఎన్‌బి రత్నం, ఏఆర్ అదనపు ఎస్పీ సురేష్ కుమార్, ఇతర అదనపు ఎస్పీలు, డీఎస్పీ వెంకటేశ్వర్లు తదితర పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## నాగుర్ల పరామర్శ



పరకాల, జనవరి 16, (ప్రజా జ్యోతి): హనుమకొండ జిల్లా నడికూడ మండలం నర్స క్కపల్లి గ్రామానికి చెందిన నాగుర్ల బాపూరావు ఇటీవల మృతి చెందగా విషయం తెలుసుకున్న రైతు రుణ విమోచన మాజీ చైర్మన్ నాగుర్ల వెంకటేశ్వర్లు శుక్రవారం నర్సక్కపల్లి గ్రామానికి చేరుకుని నాగుర్ల బాపూరావు పార్థివ దేహానికి పుష్పాంజలి ఘటిం చి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ బాపూరావు మృతి కుటుంబానికి తీరని లోటు అని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు, రైతులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని మృతుడికి నివాళులు అర్పించారు.

### ఎల్కతుర్తిలో దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు

## ఘన స్వాగతం పలికిన మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్



**ఎల్కతుర్తి జనవరి 15 (ప్రజాజ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలో అంబేద్కర్ సర్కిల్ వద్ద గురువారం కొత్తకొండ వీరభద్ర స్వామి ఆలయాన్ని దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొండ సురేఖకు ఎల్కతుర్తిలో తెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఎన్ ఎస్ యు ఐ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మంత్రులకు పుష్పగుచ్ఛాలు అందజేసి హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు. ఆలయ దర్శనం అనంతరం మంత్రులు స్థానిక ప్రజలతో కొంతసేపు స్నేహపూర్వకంగా ముచ్చటించి సమస్యలు అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సుకినే సంతాజి, టిపిసిసి అధ్యక్షుడు బొమ్మనపల్లి అశోక్ రెడ్డి,సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పుల్లూరి శ్రీధర్ రావు, జిల్లా కాంగ్రెస్ నాయకులు బొల్లెపోగు డాక్టర్ రమేష్ బాబు, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గూడెల్లి నవీన్ కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబాల శ్రీకాంత్ (బక్కి) శనిగరపు వెంకటేష్, కాంగ్రెస్ యువ నాయకుడు గొడిశాల అర్జున్ గౌడ్, వీరమల్ల రంజిత్ రెడ్డి, కాంగ్రెస్ కార్యకర్తలు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విలువలు కలిగిన పత్రికతోనే సమాజ మనుగడ సాధ్యం

**– జాతీయ తెలుగు దినపత్రిక ప్రజా జ్యోతి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ – స్థానిక తహసిల్దార్ ప్రసాద్ రావు**



**ఎల్కతుర్తి జనవరి 16 (ప్రజా జ్యోతి) :** విలువలు కలిగిన జర్నలిజం తోనే సమాజం మనుగడ సాధిస్తుందని మెరుగైన సమాజం కోసం ప్రజా జ్యోతి దినపత్రిక కృషి చేయాలని ఎల్కతుర్తి స్థానిక తహసిల్దార్ ప్రసాద్ రావు అన్నారు. దీనిలో భాగంగా భోగి మరియు సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ఎల్కతుర్తి మండల కేంద్రంలో ఎమ్మార్వో కార్యాలయం నందు శుక్రవారం జాతీయ తెలుగు దినపత్రిక నూతన సంవత్సర 2026వ క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ప్రసాద్ రావు మాట్లాడుతూ, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు అర్థమయ్యేలా ప్రచురిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్న ప్రజా జ్యోతి దినపత్రిక సేవలు అభినందనీయమని తహసిల్దార్ అన్నారు. ప్రజా సమస్యలను వెలికితీయడంలో ప్రజా జ్యోతి దినపత్రిక ముందంజలో ఉండాలని అన్నారు. సమాజంలో విలువలు కలిగిన పత్రికలో ప్రజా జ్యోతి దినపత్రిక ఒకటని అన్నారు. ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా నాణ్యమైన విశ్వాసనీయ సమాచారాన్ని అందించడంలో ప్రజా జ్యోతి దినపత్రిక మండల రిపోర్టర్ శ్రీరామోజు సతీష్ చారిని తహసిల్దార్ ప్రసాద్ రావు ముక్తకంఠంతో అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ప్రసాద్ రావు,డిప్యూటీ తహసిల్దార్ రమేష్, ఆర్ ఐ సదానందం, ఏ ఆర్ ఐ భరత్, మండల సర్వేయర్ ఫీల్డ్ ఆఫీసర్ ప్రవీణ్, మరియు ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడు కందుకూరు రాజన్న, ప్రెస్ క్లబ్ కార్యవర్గ సభ్యుడు సుద్దాల జయప్రసాద్, ఆర్టీసీ డ్రైవర్ గుడెల్లి రాములు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ గౌడ్



**నర్సంపేట జనవరి 16 (ప్రజా జ్యోతి) :** నర్సంపేట పట్టాణానికి చెందిన మృతుల కుటుంంబాలను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ శుక్రవారం పరామర్శించడం జరిగింది. నర్సంపేట మాజీ మునిసి పల్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకట్ నారాయణ గౌడ్ అత్తమ్మ,వేముల శ్రీనివాస్ గౌడ్, వెంకటేష్వర్లుగౌడ్ల మాతృమూర్తి పూలమ్మ శుక్రవారం ఉదయం స్వర్గస్తులయ్యారు. పూలమ్మ పార్థీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ద్వారక పేట గ్రామానికి చెందిన కందుకూరి శ్రీనివాస్ గౌడ్, జనార్దన్ గౌడ్, సురేందర్ గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్ల మాతృ మూర్తి సూరమ్మ గౌడ్ పార్థీహ దేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అలాగే నర్సంపేట పట్టణ కాంగ్రెస్ నాయ కులు వేముల సారంగం గౌడ్ తండ్రి సమ్మయ్య గౌడ్ అనారోగ్యంతో ఇటీవల మరణించడం జరిగింది. ఆయన చిత్ర పటానికి మోకుదెబ్బ రమేష్ గౌడ్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, మోకుదెబ్బ జిల్లా సలహాదారులు సొల్తీ సారయ్య గౌడ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకటేశ్వర్లు గౌడ్, రాష్ట్ర నాయకులు శీలం వీరన్న గౌడ్, సొల్తీ రవి కుమార్ గౌడ్, గౌడ వెల్ఫేర్ డివిజన్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్, కార్యదర్శి మాచర్ల ఐలుమల్లుగౌడ్, గిరాగాని సాంబయ్య గౌడ్,బూర్గు సాంబయ్య గౌడ్, వెంకటేశ్వర్లు గౌడ్, కమలాకర్ గౌడ్, కట్టయ్య గౌడ్, కొయ్యేడి సనత్ కుమార్గౌడ్, కొయ్యేడి రాజేష్ గౌడ్,చుక్క అనిల్ గౌడ్, వేముల కృష్ణ ప్రసాద్ గౌడ్, కక్కెర్ల బాబు గౌడ్, నాగెల్లి సారంగం గౌడ్, జగన్నాదం గౌడ్, కందుకూరి అశోక్ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## కట్ర్యాల మల్లికార్జున స్వామిని దర్శించుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి, మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నాయకులు



**వర్ధన్నపేట జనవరి 16, ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా, వర్ధన్నపేట మండలం, కట్రీయాల గ్రామంలో గల మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాలు సందర్భంగా శుక్రవారం మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకరరావు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తోలుత ఆలయం వద్ద ఒగ్గు కళాకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రజలందరూ సుఖ, సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. వీరితోపాటు వర్ధన్నపేట మాజీ జెడ్పిటిసి మార్గం బిక్షపతి, స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు. గ్రామ సర్పంచ్ రాయపురం రమ్య రాజు ఆహ్వానం మేరకుఅబశ్రీశ్రీ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీమోర్చా అధ్యక్షుడు



కొండేటి శ్రీధర్ మరియు బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్ మల్లికార్జున స్వామివారిని భోగి, సంక్రాంతి, కనుమ పర్వదినం సందర్భంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయం వద్ద తొలుత ఒగ్గు కళాకారులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జిల్లా అధ్యక్షుడు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్ లను స్వామివారి శేష వస్త్రాలతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మల్లన్న బోనాల జాతర కి విచ్చేసిన భక్తులందరికీ పండగ శుభాకాంక్షలు తెలియజేసి, మల్లన్న స్వామి ఆశీస్సులతో జిల్లా ప్రజలు సుభిక్షంగా అష్టైశ్వర్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరుకోవడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బన్న ప్రభాకర్, జిల్లా ఉపాధ్యక్షులు గడల కుమార్, జిల్లా కార్యదర్శి రాయబారపు కుమారస్వామి, జిల్లా నాయకులు కొండేటి సత్యం, కనుకుంట్ల రంజిత్, కుందూరు మహేందర్ రెడ్డి, జడ సతీష్, వంచనగిరి రాజ్ కుమార్, అడప రాజు మరియు ఆలయ కమిటీ సభ్యులు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర మున్సిపాలిటీల్లో బీజేపీ ఘనవిజయం

**– పరకాలలో సంబరాలు**



**పరకాల, జనవరి 16, (ప్రజా జ్యోతి) :** మహారాష్ట్ర మున్సిపాలిటీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ ఘన విజయం సాధించడంతో పరకాల పట్టణంలో శుక్రవారం అంగరంగ వైభవంగా సంబరాలు నిర్వహించారు. పరకాల పట్టణ బీజేపీ శాఖ ఆధ్వర్యంలో బస్టాండ్ కూడలిలో బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బీజేపీ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంత్ లాల్ మాట్లాడుతూ మహారాష్ట్రలో అత్యధిక మున్సిపాలిటీలను బీజేపీ కైవసం చేసుకోవడం ఎంతో ఆనందకరమని తెలిపారు. అదే ఉత్సాహంతో రాబోయే పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా బీజేపీ జెండా ఎగరవేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోడీ అమలు చేసిన సంక్షేమ పథకాలే బీజేపీ విజయాలకు పునాదిగా నిలిచాయని పేర్కొన్నారు.మహారాష్ట్రలో బీజేపీకి ఘన విజయం అందించిన ప్రజలకు ఈ సందర్భంగా నాయకులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పరకాల పట్టణ ప్రధాన కార్యదర్శి సంఘ పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, బాసాని సోమరాజు, మారేడు గొండ భాస్కరాచారి, ధర్నా నారాయణదాసు, పావుశెట్టి శ్రీనివాస్, మార్త రాజభద్రయ్య, దంచనాల సత్యనారాయణ, ఆకుల రాంబాబు, మిడిదొడ్డి నరేష్, దంచనాల కిరణ్, కుంట మల్ల గణేష్, కానుగుల గోపీనాథ్, మెంతుల సురేష్ ,బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి యూకే ఫౌండేషన్ చైర్మెన్ ఆర్థిక సహాయం



**రాయపర్తి, జనవరి 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనికి చెందిన ఐత దాసుబాబు కుమారుడు ఐత భగవాన్ ఇటివల అనారోగ్యంతో మరణించగా శు క్రవారం ఆయన చిత్రపటానికి యూకే ఫౌండేషన్ చైర్మెన్ గారె వెంకటేష్ పూల మాల వేసి నివాళులు అర్పించి బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరం 3,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూకే ఫౌండేషన్ సభ్యులు గారె సందీప్,ఐత సాయిలు,ఐత యాకయ్య,ఐత కుమార్,ఐత సంపత్,తదితరులు పాల్గొన్నారు.

## మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**రాయపర్తి జనవరి 16 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం,పేరుకేడు గ్రామమూలో శుక్రవారం కనుమ పర్వదిన వేడుకలలో భాగంగా శ్రీ అమృత లింగేశ్వర మల్లికార్జున స్వామి వారిని దర్శించుకుని, భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించీ,ప్రత్యేక పూజలు చేసి,మండల ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపిన రాయపర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్ రెడ్డి ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్ రెడ్డి మాట్లాడుతూరాయపర్తి మండల ప్రజలందరికీ కనుమ పర్వదిన శు భాకాంక్షలు తెలిపారు, సంక్రాంతి పండుగ సాంప్రదాయాలు మన సంస్కృతి చిహ్నం,మల్లన్న స్వామి ఆశీస్సులతో పాడి పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ సంతోషంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.వర్ధణపేట ఏఎంసీ వైస్ చైర్మన్ సరికొండ కృష్ణారెడ్డి,మాజీ టీపీసీసీ సెక్రెటరీ బిల్లా సుధీర్ రెడ్డి,గ్రామ సర్పంచ్ తీగల సాయిలు, మహబూబ్నగర్ గ్రామ సర్పంచ్ పెండ్లి మహేందర్ రెడ్డి బాలునాయక్ తండా సర్పంచ్ భూక్య సమ్మయ్య శ్రీదేవి,మండల ముఖ్య నాయకులు:- రెంటాల గోవర్ధన్ రెడ్డి,మాందాటి సుదర్శన్ రేడ్డి,వర్ధనపేట ఏఎంసీ డైరెక్టర్ పుల్లూరి దామోదర్,మండల మహిళా అధ్యక్షురాలు ఊగా మునిత,ఉప సర్పంచ్ దూరిశెట్టి రమేష్,సుతారి యాదగిరి,తీగల సాయిలు,ఇల్లందుల భగవాన్,ఐరెడ్డి ఎల్లారెడ్డి,కిషన్ నాయక్,గోపాల్ నాయక్, డీజే శ్రీను,సేనాధిపతి,రహీమ్,మరియు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామీణ క్రీడలు జాతీయ స్థాయికి ఎదిగేందుకు దోహద పడతాయి

**– క్రీడల తోనే యువతకు మానసిక ఉల్లాసం**
**– ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు**



**ఆత్మకూరు, జనవరి 16 (ప్రజా జ్యోతి) :** గ్రామీణ క్రీడలు జాతీయ స్థాయికి ఎదిగేందుకు ఎంతగానో దోహద పడతాయని, యువతకు క్రీడాలతోనే మానసిక ఉల్లాసం ఉంటుందని ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు అన్నారు. శుక్రవారం ఆత్మకూరు మండల కేంద్రంలో బోగి, సంక్రాంతి, కునుమ సందర్భంగా గ్రామ స్థాయి క్రీడలు నిర్వహించారు. అనంతరం సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు మాట్లాడుతూ.. హనుమకొండ డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రోత్సాహంతోనే గ్రామ స్థాయి కబడ్డీ, వాలీబాల్ క్రీడలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. డీసీసీ అధ్యక్షులు ఇనగాల వెంకట్రాంరెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ప్రోత్సాహంతో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ పోటీల్లో గ్రామంలోని యువకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. గెలుపొందిన క్రీడాకారులు కుక్కల రమేష్, రజినీకాంత్ ల టీమ్ లను సర్పంచ్ అభినందించి పారితోషకం అందించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు బయ్యా కుమార్, మండల యూత్ అధ్యక్షుడు తనుగుల సందీప్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుండెబోయిన శ్యామ్, కాంగ్రెస్ నాయకులు సుగ్రీవ్, యూత్ నాయకులు వీరేందర్, నవీన్, రోహిత్, మణికంఠ, రజినీకాంత్, కక్కు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర బృందం





**హన్మకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 16, (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లాలో అక్టోబర్ నెలలో మొంథా తుపాన్ ప్రభావంతో కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలు, రోడ్లు, ఇండ్లను కేంద్ర అధికారుల బృందం శుక్రవారం క్షేత్రస్థాయిలో పరిశీలించింది. కేంద్ర వ్యవసాయ శాఖ రైతు సంక్షేమ డైరెక్టర్ కె.పొన్నుస్వామి నేతృత్వంలో బృందం, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్తో కలిసి ధర్మసాగర్ మండలం దేవునూరు, ముప్పారం, భీమదేవరపల్లి మండలం విశ్వనాథ కాలనీ, కొప్పూరు, గ్రేటర్ వరంగల్ పరిధిలోని సమ్మయ్య నగర్, అమరావతి నగర్ తదితర ప్రాంతాల్లో పర్యటించింది. వరదలతో దెబ్బతిన్న రోడ్లు, లో లెవెల్ బ్రిడ్జులు, కాలువలు, కూలిన ఇండ్లు, పంట నష్టాన్ని పరిశీలించి రైతులు, బాధితులతో మాట్లాడారు. నష్టం అంచనాలపై వివరాలు సేకరించి సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. తుఫాను వల్ల తీవ్ర నష్టం జరిగిందని, ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కేంద్ర బృందాన్ని కోరారు.

## రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం





**హసన్పర్తి,జనవరి-16(ప్రజాజ్యోతి) :** హసన్పర్తి మండల కేంద్రంలోని మండల అభివృద్ధి కార్యాలయంలో జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు, స్థానికులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ నియ మాలను పాటించాల్సిన అవసరం ఉందని, హెల్మెట్ ధరించడం, వేగ నియం త్రణ, మద్యం సేవించి వాహనాలు నడపకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో హసన్పర్తి సీఐ చేరాలు, ఎస్ఐ రవి, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఖానాపూర్ మండలం ప్రజలకు ఎస్సై సూచనలు



**ఖానాపూర్/జనవరి: 15(ప్రజా జ్యోతి) :** ఉదయం వేళ పొగ మంచు కురుస్తున్న నేపథ్యంలో వాహన దారులకు ప్రమాదాల నివారణకు ఖానాపూర్ ఎస్సై రఘుపతి పలు సూచన చేశారు. పొగ మంచు కారణంగా ఎదురుగా వాహనాలు కనిపించకపోవడం కారణంగా తక్కువ వేగంతో వెళ్ళాలన్నారు. ఇతర వాహనాల నుంచి దూరంగా ప్రయాణించాలన్నారు. ఫాగ్ లైట్లు ఉపయోగిస్తూ, హెడ్లైట్లు తక్కువ బీమ్ లో ఉంచాలని, ఈ సమయంలో రహదారిపై వాహనాన్ని పార్కింగ్ చేయకూడదని సూచించారు.

## మేడారం తల్లులను దర్శించుకున్న పరకాల ఎమ్మెల్యే



**పరకాల, జనవరి 16, (ప్రజాజ్యోతి) :** శుక్రవారం మేడారం శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను కుటుంబ సమేతంగా పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించి, గద్దెల వద్ద మొక్కలను చెల్లించుకున్నారు. వనదేవతల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

## దాసు బాబు కుటుంబానికి 3016/బి రూపాయల ఆర్థిక సహాయం

**– కద్దురి రత్నకర్ రెడ్డి (బి ఆర్ ఎస్ జిల్లా యువజన నాయకులు)**

**రాయపర్తి జనవరి 16 (ప్రజా జ్యోతి) :** సమాజంలో ఎవరు కష్టాల్లో వున్నా నేను వున్నాను అని భరోసా ఇచ్చే సామాజిక సేవా కర్యకర్త 3016 (మూడు వేల పదహారు రూపాయలు)ను ఆపదలో వున్నా దాసు బాబు కుటుంబానికి శుక్రవారం డొనేట్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఐత దాసుబాబు కుటుంబం తరుపున రత్నకర్ రెడ్డి గారికి హృదయ పూర్వక కృతజ్ఞతలు మీకు ఎల్లవేళలా జీవితాతం ఋణపడి ఉంటాము అని దాసుబాబు కుటుంబ సభ్యులు తెలియచేయడం జరిగింది.

## అయిత భగవాన్ కుటుంబానికి 6 వేల రూపాయలు ఆర్థిక సహాయం

**– సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి**

**రాయపర్తి జనవరి 16 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన అయిత భగవాన్ కుటుంబ సభ్యులకు శుక్రవారం స్థానిక సర్పంచ్ గారె సహేంద్ర బిక్షపతి వారీ ఇంటికి వెళ్ళి వారి కుటుంబాన్ని పరామర్శించి 6000 ఆరు వేల రూపాయలు ఆపదలో వున్నా దాసుబాబు కుటుంబానికి అందచేసి చేయూతని వ్వడం జరిగింది, కష్టాల్లో వున్నా ఐత దాసుబాబు కుటుంబానికి చేయూతనీచ్చిన రాయపర్తి సర్పంచ్ సహేంద్ర బిక్షపతికి హృదయ పూర్వక కృతజ్ఞతలు మీకు ఎల్లవేళలా జీవితాతం ఋణపడి ఉంటాము అని దాసుబాబు కుటుంబ సభ్యులు తెలియచేయడం జరిగింది.

## బాదిత కుటుంబాన్ని పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ శ్రీనివాస్ రెడ్డి

**రాయపర్తి జనవరి 16 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కాట్రపల్లి గ్రామంలో గురువారం ముస్లిం మైనార్టీ సభ్యులు ఎండీ యాకుబ్ (మటన్) తల్లి ఎండీ అబ్బసమ్మ అనారోగ్యంతో మరణించగా కుటుంబ సభ్యులను పరామర్శించి, ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 50 కేజీ ల బియ్యం, ఆయిల్ క్యాన్ ను సహాయం చేసినఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు పరుపటి శ్రీనివాస్ రెడ్డిఈ సహాయం ను వారి కుటుంబానికి అందించిన గ్రామ పార్టీ నాయకులు అయిన బిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండీ అన్వర్ పార్టీ సీనియర్ నాయకులు, నాసర్ గుంశావళి, సిరాజ్, యాకూబ్ పాషా, బూడిద శ్రీధర్,అబ్బాస్ అబ్దుల్లా, అజ్జులి తదితరులు పాల్గొన్నారు.

# జక్కలోనిబావి గూడెం లో బాధితుడు జక్కల ఆంజనేయులు

పెద్దవూర జనవరి 15 (ప్రజా జ్యోతి)
మండలంలోని కోమటికుంట తండా గ్రామ పంచాయతీలోని జక్కలోనిబావిగూడెం గ్రామానికి చెందిన జక్కల ఆంజనేయులు సుమారు 6 నెలల క్రితం విద్యుత్ షాక్ తగిలి యాక్సిడెంట్ లో కాలును కోల్పోయిన విషయాన్ని రమావత్ రమేష్ నాయక్ ద్వారా తెలుసుకొని వారి ఇంటికి వెళ్ళి పరామర్శించి ఆర్థిక సహాయం చేసిన బుసిరెడ్డి పాండురంగారెడ్డి





వీరితో పాటు బాసోను బావి తండాకు చెందిన బనవత్ ధర్మాస్ అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి భార్య బుజ్జినీ పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శంకర్ నాయక్, టిఆర్ఎస్వి నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి రవి నాయక్,రెండవ వార్డ్ నెంబర్ శ్రీను నాయక్,మాజీ వార్డ్ నెంబర్ నరేందర్ రెడ్డి, రమేష్ నాయక్,రవి నాయక్, మకట్,మణి,సందీప్,సేవ,రమేష్,కొండల్, యాదయ్య, శ్రీరాములు,గోన్య నాయక్,పవన్, సురేష్,వంశీ,షేక్ ముస్తాఫ, చామల మధుసూదన్ రెడ్డి,ఆదిరెడ్డి బాసోనుబావి తండా తండా గ్రామస్తులు,జక్కలోనిబవిగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూనెగూడెం ఉపసర్పంచ్ అండెం ప్రశాంత్ రెడ్డికి ఘన సన్మానం

**గుండాల, జనవరి 16(ప్రజా జ్యోతి):**
గుండాల మండలంలోని నూనెగూడెం గ్రామంలో నూతనంగా ఎన్నికైన ఉ





పసర్పంచ్ అండెం ప్రశాంత్ రెడ్డిని 2006--2007 పదవ తరగతి బ్యాచ్ బాల్యమిత్రులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తూ, యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. నాయకత్వం అనేది అధికారం కాదని, అది బాధ్యత అని పేర్కొంటూ, ఆ బాధ్యతను నిజాయితీగా నిర్వర్తించాలని కోరారు. కార్యక్రమంలో వల్లాల రాంమూర్తి యాదవ్, అండెం వెంకట్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, మచ్చ వివాకర్ రెడ్డి, కంబాల మధు, కోల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలోరౌడీషీటర్లపై పోలీసుల కొరడా

**శాంతిభద్రతలపై ఫోకసరౌడీషీటర్లకు ముందస్తు బైండోవర్**

కోదాడ టౌన్,జనవరి 16 ( ప్రజా జ్యోతి):
మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో కోదాడ పట్టణంలో శాంతిభద్రతలు భద్రంగా ఉంచేందుకు పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లకు శుక్రవారం ముందస్తు బైండోవర్ నిర్వహించారు.పట్టణ సీఐ శివశంకర్ ఆధ్వర్యంలో రౌడీషీటర్లను తహసిల్దార్ కార్యాలయానికి తీసుకువచ్చి డిప్యూటీ ఎమ్మార్వో సంధ్యారాణి ముందు బైండోవర్ చట్టపరమైన ప్రక్రియను పూర్తి చేశారు. ఎన్నికల సమయంలో చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు.ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని పోలీసులు సూచించారు. కోదాడలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపింది.



# రేవంత్ రెడ్డి ప్రజాపాలనతో గ్రామాలు సుభిక్షం

**తుంగతుర్తి, జనవరి 16,(ప్రజా జ్యోతి):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమలు చేస్తున్న ప్రజాపాలన, సంక్షేమ పథకాల ఫలితంగా గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉన్నారని తెలంగాణ రాష్ట్ర రైతు సంక్షేమ కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని తూర్పు గూడెం గ్రామ పదవ వార్డు సభ్యులు కోడి సుశీల వెంకన్నతో పాటు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బత్తుల వెంకన్న, కొమ్మన బోయిన రామచంద్రు, గుండగాని అవిలయ్య గుండ్ల కండయ్య, గుండ గాని రమేష్ తో పాటు వివిధ పార్టీల కార్యకర్తలు గ్రామ సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను ఆధ్వర్యంలో రైతు కమిషన్ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్ సమక్షంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ మేరకు వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామస్థాయి అభివృద్ధికి రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వం సహకారంతో తుంగతుర్తి నియోజకవర్గం అభివృద్ధి ప్రదాత



శాసనసభ్యులు మందుల సామెల్ పెద్దపీట వేయటంతో పాటు ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నారని అన్నారు.రాజకీయాలకు అతీతంగా ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తోందని తెలిపారు. కాంగ్రెస్‌లో చేరిన నాయకులకు పార్టీ శాలువాలు కప్పి ఘనంగా ఆహ్వానం పలికారు. గ్రామాభివృద్ధి, ప్రజల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వంతో కలిసి పనిచేస్తామని కొత్తగా చేరిన నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తూర్పు గూడెం గ్రామ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ కమిటీ హాల్‌ను పంచాయతీ కార్యాలయంగా మార్చొద్దు

## సర్పంచికి బీసీ నాయకుల వినతి

**ఆలేరు జనవరి 16( ప్రజా జ్యోతి):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలోని బీసీ



కమిటీ హాల్‌ను గ్రామ పంచాయతీ కార్యాలయంగా మార్చే ప్రతిపాదనను వెంటనే విరమించుకోవాలని కోరుతూ గ్రామ బీసీ సంఘాల నాయకులు శుక్రవారం సర్పంచ్ గ్యార కవిత సంపత్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూదశాబ్దాల కాలంగా బీసీ సామాజిక వర్గాల సమావేశాలకు, విద్యార్థుల చదువులకు ఈ కమిటీ హాల్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామంలో పంచాయతీ కార్యాలయానికి ఇతర ప్రత్యామ్నాయ స్థలాలు ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా బీసీల సామాజిక భవనాన్ని స్వాధీనం చేసుకోవాలని అనుకోవడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం వల్ల వెనుకబడిన వర్గాల ప్రజలు తమ సామాజికకార్యక్రమాలు నిర్వహించుకోవడానికి వేదిక లేకుండా పోతుందని, ఇది బీసీల మనోభావాలనుదెబ్బతీయడమేనని వారు పేర్కొన్నారు. ఒకవేళ బలవంతంగా భవనాన్ని మార్చాలని చూస్తే గ్రామస్థులందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు ఉదరి రాములు, మాజీ వార్డ్ మెంబర్ చింతకింది మల్లేష్, మైల శ్రీశైలం, లక్ష్మయ్య, పుట్ట పవన్, గంగాధరి సుధీర్ కుమార్, బొడ్డు సత్తయ్య, బండి శ్రీనివాస్, బొడ్డు మహేందర్, బొప్పాపురం వెంకటేష్, మైల ఆంజనేయులు, పిల్లిట్ల శేషాద్రి, పుట్ట సురేష్, భయ్యా వెంకటేష్, మైల నాగరాజ్, ఆలేటి సాగర్, మైల సంపత్,యువజన సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీలకు నామినేటెడ్ పాలకవర్గాలు

## మార్కెట్ కమిటీల తరహాలో నియామకాలకు సర్కార్ మొగ్గు

## రైతుల ప్రమేయం తగ్గుతుందని ఆందోళన

## పదవుల కోసం కాంగ్రెస్ నేతల పైరవీలు

## రైతులకు సొసైటీలో సౌకర్యాలు అందేనా ?

**ఆలేరు జనవరి 16 (ప్రజా జ్యోతి):** రైతుల అవసరాలు తీర్చేందుకు దశాబ్దాల ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రస్తుత పాలకవర్గాలను రద్దు చేయడంతో ఈ




కింద రూపొందించిన సొసైటీల ఎన్నికల విధానానికి స్వస్తి పలికి నామినేట్ పద్ధతిలో పాలకవర్గాలు ఏర్పాటు చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించినట్లు సమాచారం. వ్యవసాయ మార్కెట్ కమిటీలు ఆలయ కమిటీల తరహాలో సొసైటీలకు కూడా నేరుగా నియమకాలు చేపట్టేందుకే సర్కారు కసరత్తు చేస్తుంది. ఊహ గణాలకు మరింత బలం చేకూరింది ఈ నిర్ణయంపై అటు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధుల్లో ఇటు రైతుల్లో జోరుగా చర్చ సాగుతుంది.

**తగ్గనున్న రైతుల ప్రాబల్యం:**

సొసైటీ ఎన్నికలు పల్లెలో గ్రామపంచాయతీ కీ మున్సిపల్ ఎన్నిక ల తరహా లోనే ఎంతో రంజుగా క్యాంపు రాజకీయాల మధ్య అడుగుతుంటాయి. డైరెక్టర్ల నుంచి డిసిసిబి చైర్మన్ ల వరకు రైతుల ఓటర్లతోనే ఎన్నిక అయ్యేవారు అయితే నామినేటెడ్ పద్ధతి వస్తే సొసైటీలో రైతుల ప్రాబల్యం పూర్తిగా తగ్గుతుంది. గతంలో ఎన్నికల భయంతో పాలకవర్గ సభ్యులు రైతులతో సత్సంబంధాలు కలిగి ఉండేవారు. కానీ నామినేటి సభ్యులు వస్తే రైతులకు జవాబు తారితనం తక్కువగా ఉంటుందని రైతులలో ఆందోళన చెందుతుంది. ఇప్పటికే మెజార్టీ సొసైటీల లో కొనుగోలు కేంద్రాల నిర్వహణ ఎరువులు విత్తనాలు సరఫరాలో అక్రమాలు జరుగుతున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ముఖ్యంగా కమిషన్ల కోసం నకిలీ ఎరువులను రైతులకు అంటగడుతూ రైతులను ఇబ్బందులు చేస్తున్న సందర్భాలు ఉన్నాయి. ఎన్నికైన పాలకవర్గాలే ఇలా ఉంటే ఇక నామినేటెడ్ సభ్యుల పనితీరు ఎలా ఉంటుందో రైతులు సందేహ పడుతున్నారు. నియమకాలు ఖరారు కాకముందే పదవుల కోసం ద్వితీయ శ్రేణి నాయకులు కాంగ్రెసు పెద్దల చుట్టూ పైరవులు మొదలగుతున్నాయి. ఈ మార్పు వల్ల సొసైటీల ద్వారా రైతులకు అందాల్సిన కనీస సౌకర్యాలు అందుతాయి లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారుతుంది.

# ఘనంగా గోదాదేవి కళ్యాణమహోత్సవం

హాలియా,జనవరి16(ప్రజా జ్యోతి)
హాలియా పట్టణంలోని స్వయంభూ శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గురువారం శ్రీ గోదా రంగనాథ స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినట్లు దేవాలయ ట్రస్ట్ చైర్మన్ గోవర్ధన రాఘవాచార్యులు తెలిపారు.నెలరోజులపాటు నిర్వహించిన ధనుర్మాసోత్సవాలు భోగితో ముగియనుండంతో కళ్యాణం నిర్వహించడం ఆనవాయితీగా వస్తుందని పేర్కొన్నారు.ధనుర్మాస మహోత్సవం పురస్కరించుకొని ఉదయం విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యహావాచనం, పూజలు నిర్వహించారు. అనంతరం పీతా వెంకటేశ్వర రావు సహకారంతో మహా అన్నదాన కార్యక్రమం చేపట్టారు.మనాది రవీందర్,వెంకట్ రెడ్డి,గోగు అనిల్, వద్దిరెడ్డి వెంకట్ రెడ్డి,సముద్రాల దామోదర్,అరుణ,చంద్రకళ, లావణ్య, సుమలత ,వరలక్ష్మి , రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో ప్రవీణ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**గుండాల, జనవరి 16(ప్రజా జ్యోతి):**
గుండాల మండలానికి చెందిన చంద్రగిరి ప్రవీణ్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా, ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు వివేకానంద సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సేవాసమితి సభ్యులు



ప్రవీణ్ కుటుంబానికి తమ సానుభూతిని తెలియజేస్తూ, కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వివేకానంద సేవాసమితి అధ్యక్షులు ఈరసరపు మహేష్ గౌడ్‌తో పాటు బబ్బూరి గణేష్, అట్ల దిలీప్ రెడ్డి, కనగంటి దేవరాజ్, కనగంటి రుద్రేశ్, అట్ల రాకేష్, అరవింద్, విజయ్, శ్రీమాన్, రాజు, సుఖేష్ తదితరులు పాల్గొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తామని సేవాసమితి సభ్యులు తెలిపారు.

# నూతన పట్టు వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరైన ఎంపీ ఎమ్మెల్యే

**హాలియా,జనవరి16(ప్రజా జ్యోతి)**
హైదరాబాద్ లోని హౌస్ ఫేసెస్ కన్వెన్షన్ హాల్ లో గురువారం రాత్రి మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి మనవరాలు నైనిక నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి లు హాజరై చిన్నారిని



ఆశీర్వదించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి,మెరెడ్డి వెంకట్ రాహుల్ రెడ్డి,చిట్టిప్రోలు యాదగిరి,జిల్లా మాజీ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,ప్రసాద్,మర్ల చంద్రారెడ్డి,నాగరాజు యాదవ్,పల్ల ప్రవీణ్ రెడ్డి,ఉపేందర్ రెడ్డి,జేజాల సైదుయ్య,కోటా నాగిరెడ్డి,పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన కార్యక్రమం

కోదాడ టౌన్, జనవరి 16 (ప్రజా జ్యోతి):
పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రోడ్డు భద్రత కార్యక్రమాలు, అరైవ్-ఎలైవ్ ప్రతి ఒక్కరు సురక్షిత గమ్యం చేరడం లో భాగంగా నిర్వహిస్తున్న అవగాహన కార్యక్రమాల సందర్భంగా ఈరోజు కోదాడ ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో







కోదాడ మున్సిపాలిటీ కార్యాలయం నందు, ఎమ్మార్వో కార్యాలయం, ఆర్డీవో కార్యాలయాలను నందు ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రయాణ సమయంలో సురక్షిత గమ్యం చేరడం పోలీస్ శాఖ లక్ష్యమని కోరారు. సురక్షిత గమ్యం చేరడం కోసం ముందస్తు జాగ్రత్తలు పాటించాలని రోడ్డు నియమ నిబంధనలు పాటించాలని. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని సీటు బెల్టు ధరించాలని మద్యం మత్తులో వాహనాలు నడపకూడదని తెలిపారు. పిల్లలకు వాహనాలు ఇవ్వరాదని విజ్ఞప్తి చేశారు. జాగ్రత్తగా వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు సంబంధించి ప్రాణాలు కోల్పోతున్నారని వ్యక్తం చేశారు.

# నర్సరీ పనులు ప్రారంభం

**ఆలేరు జనవరి 16( ప్రజా జ్యోతి):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొల్లూరు



గ్రామంలో గ్రామ సర్పంచ్ జనగాం సుధారాణి శ్రీపాల్ రెడ్డి శుక్రవారం నర్సరీ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గాజుల దశరథ, పంచాయతీ కార్యదర్శి శశికాంత్, వార్డు సభ్యులు పచ్చిమట్ల రాజు, అచ్చి నీ బుచ్చపతి, దార సురేష్, మస్తాన్, ఏఎన్ఎం జయమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, తదితరులు పాల్గొన్నారు


### విజేతలకు బహుమతులు
## అందజేసిన సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్





**జక్రాన్ పల్లి , జనవరి 16 ( ప్రజా జ్యోతి )** జక్రాన్ పల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గ్రామ సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు అనంతరం గెలుపొందిన వారికి సర్పంచ్ రొయ్యల లాస్య నరేష్ బహుమతులు అందజేశారు మొదటి బహుమతి బోండ్ల గౌతమి , పడాల సరిత , రెండవ బహుమతి పడాల సంయుక్త , మూడవ బహుమతి పడాల సుమలత , నాలుగవ బహుమతి పిండి యశస్విని , ఐదవ బహుమతి యాదగిరి అమూల్య , మిగత వారికి కాన్సలేషన్ బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గట్టు వినోద్ , వార్డు మెంబర్లు , గ్రామ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమే లక్ష్యం
### – కేతటి చిదానంద రెడ్డి




**ఆర్మూర్,జనవరి 16(ప్రజాజ్యోతి)** ఆర్మూర్ జిల్లా అధ్యక్షుడిగా కేతటి చిదానంద రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిగా టి. ప్రమోద్ కుమార్ నియామకం ఆర్ యూపిపిటిఎస్ రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ తెలంగాణ రాష్ట్ర యూనియన్‌లో రాష్ట్ర అధ్యక్షులునర్సింహులు ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శశి కుమార్ యాదవ్ ,తమ యూనియన్ తరపున కేతటి చిదానంద రెడ్డి,ని నిజామాబాద్ జిల్లా అధ్యక్షులుగా, అలాగే టి. ప్రమోద్ కుమార్ ని జిల్లా ప్రధాన కార్యదర్శిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా మాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని కేతటి చిదానంద రెడ్డి తెలిపారు. వారు ఇచ్చిన ఈ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుంటూ, నిజామాబాద్ జిల్లాలోని అన్ని రకాల భాషల ఉపాధ్యాయులకు అండగా నిలుస్తూ, వారి సమస్యల సాధన దిశగా నిబద్ధతతో కృషి చేస్తామని అన్నారు. అధికారులతో సామరస్యంగా వ్యవహరిస్తూ, ప్రతి ఉపాధ్యాయుడి హక్కులు, సంక్షేమం కోసం నిరంతరం పోరాటం చేస్తామని, యూనియన్ బలోపేతమే లక్ష్యంగా ముందుకు సాగుతామని ఈ సందర్భంగా వారు స్పష్టం చేశారు.

## గృహ జ్యోతితో విద్యుత్ బిల్లులకు ఉరట



**ఆర్మూర్, జనవరి 16 (ప్రజాజ్యోతి)** ఆర్మూర్,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యంలో చేపట్టిన గృహ జ్యోతి పథకం ద్వారా సామాన్యులకు విద్యుత్ బిల్లుల భారం నుంచి పేదవారికి ఎంతో ఊరట లభిస్తుందని పల్లె (హరిపూర్) సర్పంచ్ పార్దేమ్ మనీషా సంజీవ్ అన్నారు ఆర్మూర్ మండలంలోని పల్లె (హరిపూర్) గ్రామములో ఉప ముఖ్యమంత్రి విద్యుత్ శాఖ మంత్రి మల్లు బట్టి విక్రమార్క జారీచేసిన గృహ జ్యోతి ఉచిత విద్యుత్ కరపత్రాలను నియోజకవర్గ ఇన్చార్జి పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు సర్పంచ్ తన చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం రాయితీ ఇస్తున్న ఉచిత విద్యుత్ బిల్లు డబ్బులను వినియోగదారులు తమ పిల్లల చదువులు ఆరోగ్యం కుటుంబ అవసరాలకు వినియోగించుకోవాలని ఆమె వినియోగదారులకు విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ లైన్మెన్ రాజు. మాజీ ఎంపిటిసి ఎలుక రంజిత్ కుమార్. కొంపల్లి సుధాకర్ మంగళి శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

### చాకిర్యాల గ్రామ పంచాయతీలో
## టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం



**మెండోరా:16/జనవరి (ప్రజాజ్యోతి)** మెండోరా మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని,చాకిర్యాల గ్రామ పంచాయతీలో శుక్రవారం వైద్య అధికారిని స్వాతి వినూత్న ఆధ్వర్యంలో టి.బి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలకు టీబీ వ్యాధి లక్షణాలు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. టీబీ పూర్తిగా నయం అయ్యే వ్యాధి అని, ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచిత చికిత్స అందుబాటులో ఉందని ఆరోగ్య సిబ్బంది తెలిపారు. లక్షణాలు ఉన్నవారు వెంటనే పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. టీబీ రహిత గ్రామంగా మారేందుకు ప్రజల సహకారం అవసరమని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బద్రి శ్రీనివాస్ , కార్యదర్శి శ్రీకాంత్, ఆరోగ్య కేంద్ర సిబ్బంది వాణి ,భీమన్న రహీం ,ఆశాలు ,హెలత్ మొదలగున వారు పాల్గొన్నారు.

### వాలీబాల్ విజేతలకు
## ట్రోఫీలు అందించిన మియ్యాపురం శశికాంత్
### – యువత అన్ని రంగాల్లో ముందుండాలి: శశికాంత్



**బాన్సువాడ /బీర్కూర్/కిస్టాపూర్ జనవరి 15 (ప్రజా జ్యోతి)** యువత క్రీడలు, విద్య, సామాజిక సేవలతో పాటు అన్ని రంగాల్లో ముందుండాలని బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మియ్యాపురం శశికాంత్ అన్నారు. బీర్కూర్ మండలం కిస్టాపూర్ గ్రామంలో శ్రీ వివేకానంద యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం ఘనంగా ముగిసింది. గత కొన్ని రోజులుగా ఉత్సాహంగా సాగిన ఈ టోర్నమెంట్ యువతను క్రీడల వైపు ఆకర్షించడంలో విశేషంగా దోహదపడింది. ఈ పోటీల్లో బీర్కూర్ మహాత్మా జ్యోతిభా పూలే పాఠశాల జట్టు ప్రథమ బహుమతి సాధించగా, కిస్టాపూర్ గ్రామ జట్టు రన్నర్‌గా నిలిచింది. బుధవారం సాయంత్రం నిర్వహించిన బహుమతి ప్రదానోత్సవ కార్యక్రమంలో విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమానికి కిస్టాపూర్ సర్పంచ్ బాన్సువాడ మానేవ్వ గంగోండ, బీర్కూర్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు మియ్యాపురం శశికాంత్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శశికాంత్ మాట్లాడుతూ, గ్రామీణ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు ఇలాంటి క్రీడా కార్యక్రమాలు ఎంతో ఉపయోగపడతాయన్నారు. యువతకు అవసరమైన అన్ని రంగాల్లో ప్రోత్సాహం అందించేందుకు బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, ఆగ్రో ఇండస్ట్రీస్ చైర్మన్ కాసుల బాలరాజు, ఉమ్మడి నిజామాబాద్ జిల్లా మాజీ డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్ రెడ్డి ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమం గ్రామంలో క్రీడా స్ఫూర్తిని పెంపొందించడంతో పాటు యువతలో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.



## "ప్రజలతో.. ప్రజల వెంటే"





**బోధన్ జనవరి 16 (ప్రజాజ్యోతి)** "ప్రజలతో.. ప్రజల వెంటే" అనే నినాదాన్ని ఆచరణలో చూపిస్తూ, ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో మెజారిటీతో గెలుపొందిన నిజామాబాద్ జిల్లా నందిపేట్ మండలం ఐలాపూర్ గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ ప్రజల గుండెల్లో నిలిచే కార్యక్రమాలను చేపడుతున్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని గ్రామ యువత, మహిళల కోసం విభిన్న కార్యక్రమాలను ఏర్పాటు చేసి గ్రామంలో పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చారు. గ్రామ సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులు కలిసి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసే ఉద్దేశంతో కబాడీ, వాలీబాల్, క్రికెట్ వంటి క్రీడా పోటీలను నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన యువతను బహుమతులతో సన్మానించారు. అదేవిధంగా మహిళలను దృష్టిలో ఉంచుకుని ముగ్గుల పోటీలను నిర్వహించారు. ముగ్గుల పోటీల్లో ఉత్తమ ప్రతిభ చూపిన మహిళలకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు ప్రత్యేక బహుమతులు అందజేశారు. గతంలో ఎన్నడూ లేని విధంగా గ్రామ సర్పంచ్ మీసాల లక్ష్మీ నారాయణ యువత, మహిళల కోసం ఇలాంటి కార్యక్రమాలను చేపట్టడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ప్రజలకు దగ్గరగా ఉంటూ అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న సర్పంచ్‌కు గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

### భీమ్గల్ మండల పాస్టర్
## అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



**బాల్కొండ ఆర్ సి ప్రజా జ్యోతి జనవరి 16** నిజామాబాద్ జిల్లా భీమ్గల్ మండల కేంద్రంలో భీమ్గల్ మండల్ పాస్టర్ అసోసియేషన్ పాత కార్యవర్గాన్ని రద్దు పరచి నూతన కార్యవర్గం ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాల నుంచి పాస్టర్లు పెద్ద సంఖ్యలో హాజరై, తమ ప్రతినిధులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో నూతన గౌరవ అధ్యక్షులు పాస్టర్ డి సామెల్ అధ్యక్షుడిగా బోయిడి సుధాకర్ ఉపాధ్యక్షులూ గా పాస్టర్ మోహన్ పాస్టర్ పాల్ ప్రధాన కార్యదర్శిగా పాస్టర్ ఫిలోమోన్ సహాయ కార్యదర్శిగా పాస్టర్ టైటాస్ కోశాధికారి పాస్టర్ నెల్సన్ గౌరవ సలహాదారులుగా పాస్టర్ డేవిడ్, పాస్టర్ జీవరత్నం, లను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సభలో పాల్గొన్న పాస్టర్లు అభినందించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ, పాస్టర్ల సంక్షేమం కోసం సంఘం ఎల్లప్పుడూ ముందుంటుందని, ఐక్యతతో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి మంచి సందేశం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అలాగే, క్రైస్తవ సమాజ అభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక విలువల పరిరక్షణకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్లు, మండల పాస్టర్ అసోసియేషన్ సభ్యులు పాస్టర్ నోవా పాస్టర్ ఏసుదాస్ పాస్టర్ ఇమ్మానుయేల్ పాస్టర్ డానియల్ పాస్టర్ విజయ్ పాస్టర్ సామెల్ పాస్టర్ భాస్కర్ స్టీవెన్ బ్రదర్ రవి బ్రదర్ ఎజ్రా తదితరులు పాల్గొన్నారు. చివరగా నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలియజేస్తూ సమావేశాన్ని ముగించారు.

### కురుమ సంఘం ఆధ్వర్యంలో
## సర్పంచ్ అనిల్ వాడు మెంబర్లకు ఘన సన్మానం



**బాన్సువాడ ఆర్ సి/బీర్కూర్ బీర్కూర్ జనవరి 16 ప్రజాజ్యోతి** భరంగి ఏడిగి గ్రామంలో నూతనంగా సర్పంచ్ ఉపసర్పంచ్ వార్డ్ మెంబర్లకు బాన్సువాడ కురుమ యువజన సంఘం ఆధ్వర్యంలో భరింగి ఏడిగి సర్పంచ్ రెంజర్ల అనిల్, ఉప సర్పంచ్ ప్రవీణ్ దేశ్ముఖ్ వార్డ్ శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి లక్కపల్లి నాగయ్య , బీర్కూర్ మండల్ కురుమ సంఘం ఉపాధ్యక్షుడు లక్కపల్లి బీరుగొండ , భరంగి ఎడ్గి కురుమ సంఘం అధ్యక్షుడు లక్కపల్లి శ్రీనివాస్, లక్కపల్లి హన్మాండ్లు , లక్కపల్లి సాయిలు , నెంబర్ హన్మగొండ , కురుమ కుల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సరికొత్త రీతిలో సంక్రాంతి సంబరాలు

- అభివృద్ధి కాదు, ప్రజల మానసిక ఉల్లాసము ముఖ్యం
- మండలంలో అభివృద్ధిలో, సంక్షేమంలో ముందుకు
- గ్రామంలో మగవారికి,ఆడవారికి కబడ్డీ పోటీలు
- సరికొత్త పంతలో ప్రజా పాలన





**భిక్కనూరు, జనవరి 16 (ప్రజాజ్యోతి)** బిక్కనూరు మండలంలోని అయ్యవారిపల్లి గ్రామంలో సంక్రాంతి పండగను పురస్కరించుకొని గురువారం రోజు ఆడవారికి, మగవారికి కబడ్డీ పోటీలను నిర్వహించడం జరిగింది. పండగ అంటే పనులే కాదు, మానసిక ఆనందం కూడా ముఖ్యమని,ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల గ్రామం లో ఐక్యత నెలకొంటుందని గ్రామ సర్పంచ్ జాల సత్యం తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్,వార్డ్ మెంబర్లు, గ్రామస్తులంతా పాల్గొని పండగ సంబరాలను అంబరాన్ని అంటించారు.

## ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను ఖండిస్తూ ధర్నా
### – టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు



**కామారెడ్డి ప్రతినిధి జనవరి 16. (ప్రజాజ్యోతి)** ఎన్‌టీవీ విలేకరుల అరెస్టులను తీవ్రంగా ఖండిస్తూ శుక్రవారం ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం ముందు ఎన్‌టీవీ విలేకరులు నిర్వహించిన నిరసన ధర్నాకు టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా శాఖ సంపూర్ణ మద్దతు ప్రకటించి పాల్గొంది. ఎన్‌టీవీ విలేకరులు టిడబ్ల్యూజేఎఫ్ మద్దతు కోరగా, దానికి సానుకూలంగా స్పందించిన టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా నాయకులు, సభ్యులు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ నేషనల్ కౌన్సిల్ సభ్యులు కృష్ణమాచారి, జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్ గౌడ్ లు మాట్లాడుతూ జర్నలిస్టులపై అక్రమ అరెస్టులు ప్రజాస్వామ్యానికి, మీడియా స్వేచ్ఛకు భంగం కలిగించే చర్యలని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో వివిధ జర్నలిస్ట్ సంఘాల ప్రతినిధులు పాల్గొని ఎన్‌టీవీ విలేకరులకు మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల అరెస్టులను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజేఎఫ్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో రైతు మృతి



**ధర్పల్లి: జనవరి 16 (ప్రజాజ్యోతి)** నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ధర్పల్లికి చెందిన కుమ్మరి ఉషన్న 58సం రైతు బంధువుల ఇంట్లో శుభ కార్యక్రమానికి వెళ్తూ ఉండగా ధర్మారం దగ్గర గుర్తుతెలియని వాహనం ఢీకొని తీవ్ర గాయాలతో ఉన్న అతనిని నిజామాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు ఆయన గత మూడు రోజుల నుండి చికిత్స పొందుతూ ఈరోజు తెల్లవారుజామున మృతి చెందినట్లు వారి బంధువులు తెలిపారు. వారిద్దరి కుమారులు బతుకుదెరువు కోసం గల్ఫ్ దేశంలో ఉన్నారు. తండ్రి మరణ వార్త విన్న కొడుకులు వచ్చి అంత్యక్రియలు నిర్వహించారు.

### పోచారం కాసులకు
## శాలువాతో సత్కరించిన గాజుల రాజేశ్వర్





**బాన్సువాడ ఆర్ సి జనవరి 15 (ప్రజాజ్యోతి)** బాన్సువాడ పట్టణంలో వ్యవసాయ సలహాదారు, శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఆగ్రోస్ ఇండస్ట్రీ చైర్మన్ కాసుల బాలరాజ్ లకు కొయ్యగుట్ట షోరూం యజమాని కాంగ్రెస్ నాయకులు గాజుల రాజేశ్వర్ సంక్రాంతి పండగ సందర్భంగా పోచారం నివాసంలో ఇరువురికి శాలువా తో సన్మానించి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం ఉల్లాసం



**భిక్కనూరు,జనవరి 16 (ప్రజా జ్యోతి)** బిక్కనూరు మండలంలోని అంతంపల్లి గ్రామంలో సంక్రాంతి సంబరాల్లో భాగంగా ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ ఆటల్లో వాలీబాల్, క్రికెట్ టోర్నమెంటులను నిర్వహించారు. పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను గ్రామ సర్పంచ్ వాలకొండ మంజుల సంజీవరెడ్డి,ఎన్నారై అధ్యక్షుడు చిట్టెడి సుధాకర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు రంగారెడ్డి, గంగయ్య, విడీసీ అధ్యక్షులు పిట్ల రాములు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని గ్రామస్తులంతా పాల్గొని తిలకించారు.

# పీహెచ్సీలలో మందులన్నీ అందుబాటులో ఉండాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్
- పీహెచ్సీలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలి
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ వైద్యాధికారులకు సూచన





**మనోహరాబాద్, జనవరి16 ( ప్రజాజ్యోతి)** మండలంలోని గురువారం, మనోహరాబాద్ మండల కేంద్రంలోని పీహెచ్సీ నీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మందుల గదిని, పలు రికార్డులను, హాజరు పట్టిని పరిశీలించారు. రోగులతో మాట్లాడారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ.. జిల్లాలోని పీహెచ్సీలలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉండాలన్నారు. వైద్యుల సమయపాలన పాటిస్తూ.. రోగులతో మర్యాదగా ప్రవర్తించాలన్నారు. అన్ని రకాల పరీక్షలను మందులను నాణ్యతతో, ఉచితంగా అందించాలని వైద్యాధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం: టీడబ్ల్యూజీఎఫ్ సంగారెడ్డి



**నారాయణఖేడ్ జనవరి 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణలో జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ అన్నారు. ఆయన గురువారం ఒక ప్రకటనలలో మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాను అణిచివేయడానికి పాలకులు ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేయడం ద్వారా భయభ్రాంతులకు గురి చేయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛపై దాడిగా పేర్కొన్నారు.జర్నలిస్టులు ఎలాంటి తప్పు చేయకపోయినా పోలీసుల ద్వారా అరెస్టులు చేయడం, వేధింపులకు గురి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ అరెస్టులను ఉపసంహరించుకుని, జర్నలిస్టులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు టిడబ్ల్యూజీఎఫ్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.

## 'రైతులకు సరిపడా యూరియా' అందిస్తున్న
# పీఏసీఎస్ మార్ధి సర్పంచ్ ఎన్నం విజయలక్ష్మి

**కల్హేర్. 16 జనవరి. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండలం మార్ధి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టినట్లు మార్ధి సర్పంచ్ యెన్నం విజయలక్ష్మి తెలిపారు. గురువారం కల్హేర్ మండలం మార్ధి పీఏసీఎస్ ఆధ్వర్యంలో రైతులకు యూరియా పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సీడీసీ ఛైర్మన్ నర్సింహారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రవీందర్ రెడ్డి, జితేందర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## కళాశాల భవనం పనులు పూర్తి చేయరా?
# విద్యార్థుల ఆశా నిరాశగా మారుతుందా?



**కల్హేర్. 16 జనవరి. ప్రజాజ్యోతి** సంగారెడ్డి జిల్లాలోని మండల కేంద్రమైన కల్హేర్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల భవనం నిర్మాణం పనులు అసంపూర్తిగా ఉండటంతో జడ్పీహెచ్ఎస్ పురాతన భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. దీంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దాదాపు ఐదేళ్లు గడిచిన పనులు చేయకుండా అసంపూర్తిగా వదిలేశారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అదనపు నిధులు కేటాయించి త్వరగా పనులు పూర్తి చేయాలని ప్రజాధనాన్ని వృధా కానీయకుండా చూడాలని త్వరగా నిర్మించి విద్యార్థుల ఆశల వమ్ము చేయకూడదని పలువురు వక్తలు కోరుచున్నారు

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**నంగునూరు, జనవరి 16 (ప్రజా జ్యోతి):-** మండల పరిధిలోని మద్దుంపూర్ గ్రామంలో నిరుపేద జెల్ల పోచవ అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారంనాడు మృతి చెందడంతో విషయాన్ని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావుకు తెలపడంతో తక్షణ సాయం కింద 5000 రూపాయలు పంపించడంతో మృతురాలు కుటుంబానికి సర్పంచ్ పాకాల శ్రీను మల్లయ్య ఎల్లయ్య రాజు కిషన్ లతో కలిసి అందించారు.

# ములుగు మండలంలో ఘనంగా సంక్రాంతి వేడుకలు



**ములుగు,జనవరి 16 (ప్రజా జ్యోతి)** ములుగు మండలం లోని గ్రామాలలో మకర సంక్రాంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు.మహిళలు గురువారం తెల్లవారుజామునే నిద్రలేచి వాకిళ్ళ ముందు కల్లాపు నీళ్లు చల్లి రంగురంగుల రంగవల్లులు వేసి గొబ్బెమ్మలు పెట్టి పండుగ కార్యక్రమాలను ప్రారంభించారు.సంక్రాంతి పండుగ కార్యక్రమంలో ముఖ్య ఘట్టమైన పాలు పొంగియడం కార్యక్రమానికి వాకిళ్ళ ముందు ఆవు పేడతో చేసిన గొబ్బెమ్మలు అమర్చి మధ్యలో పిడకలను పేర్చి చుట్టూరా రేగుపళ్ళు జీడి పళ్ళు నవధాన్యాల తో అలంకరించి ఆనవాయితీగా వస్తున్న తెలుగు సాంప్రదాయానికి అద్దం పట్టినట్టుగా మట్టి గురుగులలో ఆవు పాలు పోసి నిప్పు రాజేసి పాలు పొంగియడం పొంగిన పాలల్లో రేగు,జీడి పళ్ళతో పాటు నవధాన్యాలను వేసి మొక్కులు చెల్లించుకున్నారు.

# చేసిన అవినీతి ఆరోపణలపై కట్టుబడి ఉంటాం

- మున్సిపల్ కమిషనర్ కాంగ్రెస్ నాయకుల అవినీతి నిజం
- గత బడ్జెట్లోని నిధులే నేడ చేస్తున్నారు
- కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మున్సిపల్‌కు ఎలాంటి నిధులు, తేలేదు
- తనపై అవినీతి ఆరోపణలు అనవసరంగా చేస్తే సహించేది లేదు
- మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్



**రామాయంపేట జనవరి 16 ప్రజాజ్యోతి** మున్సిపల్ ఎన్నికలు సమీపిస్తుండడంతో ప్రధాన రాజకీయ పార్టీల మధ్య ఆరోపణలు ప్రత్యారోపణలు నాలుగు రోజులుగా జోరుగా సాగుతున్నాయి. హయంలో స్థానిక మున్సిపాలిటీలో కమిషనర్ రెండు కోట్ల పైగా వస్తువుల వాడకంలో స్వాహా చేశాడని స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుల మీద ఎమ్మెల్యే మీద కూడా ఆరోపణలు చేయడంతో కాంగ్రెస్ పార్టీ కూడా గట్టిగానే సమాధానం ఇస్తూ మున్సిపల్ ఎన్నికల్లో కు ప్రజాబలం లేకనే అనవసరమైన అవనిటి ఆరోపణలు చేస్తున్నానని చెప్పడంతో మాటలకు కౌంటర్ గా స్థానిక బి ఆర్ ఎస్ నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ జితేందర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీకి కౌంటర్ ఇచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ లో రెండు కోట్ల 50 లక్షల పైగా అవినీతిపై తాము కట్టుబడి ఉన్నామన్నారు. మున్సిపల్ కమిషనర్ను కాంగ్రెస్ నాయకులు పార్టీ వెంకటేష్ వెనుక వస్తున్నదని అవినీతిలో కాంగ్రెస్ నాయకులకు కూడా భాగం ఉందని ఆయన ఆరోపించారు. తాను పనిలో ఉన్నప్పుడు ఎంతో కృషి చేసి అభివృద్ధికి పాటు పడ్డాను అన్నారు. తానే రెండు కోట్ల పైగా అవినీతి చేశాడనడం అవివేకమన్నారు. నిరూపిస్తే రాజకీయ సన్యాసం చేస్తానని సవాల్ విసిరారు ఇంటర్ గ్రేడ్ పాఠశాల కోసం 15 కోట్లు బంజూరైన ఇంతవరకు టెండర్ పిలువ లేదని అన్నారు 12 వార్డుకు కాను నిధులు కేటాయిస్తే ఐదో వార్డులో మాత్రమే ఉపయోగించారని ఇదంతా ప్రజలు చూస్తున్నారని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ కమిటీ చైర్మన్ బాజా చంద్రం. మాజీ సర్పంచ్ ప్రభావతి. టిఆర్ఎస్ పార్టీ నాయకుడు ఎస్ కే అహ్మద్. తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టి టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టును తీవ్రంగా ఖండిస్తున్నాం

- టిడబ్ల్యూజీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎల్గోయి ప్రభాకర్
- నారాయణాఖేడ్ డివిజన్ పిడబ్ల్యూజేఎఫ్ అక్రమ అరెస్టులను ఖండించింది



**కల్హే ర్. 16. జనవరి ప్రజా జ్యోతి.** సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ డివిజన్ టిడబ్ల్యూ జెఎఫ్ జర్నలిస్టుల సంఘం సంయుక్తంగా తెలంగాణలో జర్నలిస్టులపై జరుగుతున్న అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు ఎల్గోయి ప్రభాకర్ అన్నారు. ఆయన గురువారం ఒక ప్రకటనలలో మాట్లాడుతూ, ప్రజాస్వామ్య వ్యవస్థలో నాలుగో స్థంభంగా ఉన్న మీడియాను అణిచివేయడానికి పాలకులు ప్రయత్నించడం దురదృష్టకరమన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తున్న జర్నలిస్టులపై అక్రమ కేసులు పెట్టి, అరెస్టులు చేయడం ద్వారా భయభ్రాంతులకు గురి చేయాలనే ప్రయత్నం జరుగుతోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇది రాజ్యాంగం కల్పించిన భావప్రకటన స్వేచ్ఛపై దాడిగా పేర్కొన్నారు. జర్నలిస్టులు ఎలాంటి తప్పు చేయకపోయినా పోలీసుల ద్వారా అరెస్టులు చేయడం, వేధింపులకు గురి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని తెలిపారు. ప్రభుత్వం వెంటనే ఈ అరెస్టులను ఉపసంహరించుకుని, జర్నలిస్టులకు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని, మీడియా స్వేచ్ఛను కాపాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలకు టిడబ్ల్యూజీఎఫ్ సిద్ధంగా ఉందని హెచ్చరించారు.. నారాయణఖేడ్ డివిజన్ టి డబ్ల్యూ జి ఎఫ్ సభ్యులు రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా అక్రమ జర్నలిస్టుల అరెస్ట్ ను ఖండించారు.

# పేదరిక నిర్మూలన ఖేడ్ ప్రాంత అభివృద్ధే గుల్లపు మచ్చేందర్ స్వప్నం




**నారాయణఖేడ్ జనవరి 14 (ప్రజా జ్యోతి)** పేదరిక నిర్మూలన నారాయణఖేడ్ ప్రాంతశీ అభివృద్ధి కోసం నిరంతరం నిరుపేదలు లేని ఖేడ్ ప్రాంతం కావాలని దృఢ సంకల్పంతో అను దినం పేద ప్రజల సంక్షేమం కోసం జిఎంఆర్ ఫౌండేషన్ స్థాపించి అతి తక్కువ సమయంలోనే ప్రజల హృదయాల్లో చోటు దక్కించుకున్న గొప్ప పేద ప్రజల ఆపద్బాంధవునిల కుటుంబ యజమానిగా నిరుపేదలకు ఆర్థిక సాయం అందిస్తూ పేదల కన్నీరు కనుమరుగయ్యే విధంగా ప్రజలలో దూసుకుపోతున్న తీరును చూసి ప్రజలు జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ కు జేజేలు పలుకుతున్నారు. ఆయన రాక కోసం నిరుపేద కుటుంబాలు కోటి ఆశలతో ఎదురుచూస్తున్నారు. పేదల కష్టసుఖాల్లో పిలవకుండానే ఆపద్బాంధవున్ల వచ్చి ఆర్థిక సాయం చేస్తూ పేదల కన్నీరు కనుమరుగయ్యే విధంగా చేస్తున్నారు. జి యం ఆర్ ఫౌండేషన్ చైర్మన్ గుల్లపు మచ్చేందర్ సమాజంలో వెనుకబడిన వర్గాలకు అండగా నిలుస్తూ, నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపే లక్ష్యంతో జిఎంఆర్ ఫౌండేషన్ నిరంతరం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. సిర్గాపూర్ మండలం వంగ్దల్ గ్రామానికి చెందిన శాంతమ్మ సర్వమణి తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయం జిఎంఆర్ ఫౌండేషన్ చైర్మన్ బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గుల్లపు మచ్చేందర్ దృష్టికి రావడంతో వెంటనే స్పందించారు. మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన గుల్లపు మచ్చేందర్ ఆ కుటుంబానికి నెలకు సరిపడా నిత్యావసర సరుకులను అందించి, భవిష్యత్తులో కూడా అవసరమైన సమయంలో జిఎంఆర్ ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ సమాజంలోని ప్రతి నిరుపేద కుటుంబానికి సహాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని బి ఆర్ ఎస్ ఫౌండేషన్ స్పష్టం చేసింది. ఈ కార్యక్రమంలో కన్న పటేల్, నారాయణఖేడ్ మున్సిపల్ 8వ వార్డు బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు తుకారాం, జిఎంఆర్ ఫౌండేషన్ ప్రతినిధులు శ్రీనివాస్,పండరినాథ్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ సంస్కృతి
# సంప్రదాయాలకు ముగ్గులు ప్రతిరూపాలు

- ములుగు సర్పంచ్ కనకయ్య

**ములుగు,జనవరి 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ముగ్గులు ప్రతిరూపాలుగా నిలుస్తాయని ములుగు సర్పంచ్ కనకయ్య,లైన్స్ క్లబ్ 320 డిస్టిక్ గవర్నర్ అమర్నాథ్ రావులు తెలిపారు.సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో లియో క్లబ్ మెడిక్స్ హైదరాబాద్ ఆధ్వర్యంలో క్లబ్ చైర్ పర్సన్ వినోద్ మాధవి అధ్యక్షతన ముగ్గుల ఘనంగా నిర్వహించి విజేతలకు స్థానిక సర్పంచ్ కనకయ్యతో కలిసి వినోద్ మాధవి బహుమతులు ప్రధానం చేశారు.మహిళల్లో ఉన్న కళా నైపుణ్యాలను మెలికితీయడానికి ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో దోహదపడతాయని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమ నిర్వహణకు కృషి చేసిన లియోబెటిక్స్ కు సర్పంచ్,గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, వార్డు సభ్యులు,లియో మల్టిపుల్ ప్రెసెంట్ కార్తిక్,మెడిక్స్ ప్రెసిడెంట్ వినయ్,జిఎస్టి కోఆర్డినేటర్ అరుణ్ సిద్దార్థ్,క్లబ్ ఇన్చార్జ్ చింటూ, మహిళలు,యువతులు పాల్గొన్నారు.

## పేదలను ఆదుకోవడంలో
# ప్రజాహిత ఫౌండేషన్ ముందుంటుంది




**రాయపోల్, జనవరి16 (ప్రజాజ్యోతి):** పేదలను ఆదుకోవడంలో ప్రజాయిత ఫౌండేషన్ ముందుంటుందని సంస్థ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి అన్నారు. సిద్ధిపేట జిల్లా రాయపోల్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన సంగం ( మంగలి) నవీన్ వాళ్ళ అమ్మ అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకున్న ప్రజాహిత ఫౌండేషన్ వ్యవస్థాపకులు మామిడి మోహన్ రెడ్డి సౌజన్యంతో వారి కుటుంబానికి రూ. 10,000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో అన్ని వర్గాల నిరుపేదలకు అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ప్రజాయిత ఫౌండేషన్ సంస్థ ప్రజల కోసం పని చేస్తుందని పేర్కొన్నారు.నియోజక వర్గంలోని ప్రతి గ్రామంలో పేదలకు ఏదోరకంగా సేవ చేయడమే లక్షంగా గత 15 సంవత్సరాల నుంచి సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజాయిత ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండి ఆదుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రజాహిత ఫౌండేషన్ సభ్యులు ప్రవీణ్, నరేష్ ,నవీన్, ముత్యాలు, కుమార్ ,స్వామి ,నవీన్, మహేష్ రాయుడు,భాను , అజయ్,తదితరులు అందించడం జరిగింది.

# సంక్రాంతి సంబురం..

- యువతుల కేరింతలు.. పతంగుల పరుగులు..
- ఆకాశాన్నంటిన సంబరాలు





**దుబ్బాక ప్రతినిధి, జనవరి 16 (ప్రజా జ్యోతి):-** మూడు రోజుల పాటు సాగే సంక్రాంతి సంబరాలు దుబ్బాక నియోజకవర్గంలో ఘనంగా సాగాయి. దుబ్బాక నియోజకవర్గ కేంద్రంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు సంక్రాంతి పండుగను సంబరంగా జరుపుకున్నారు. సంక్రాంతి అనగానే అందరికీ గుర్తొచ్చే పతంగుల సంబరం ఆకాశాన్నంటింది. చిన్నా పెద్దా అంతా కలిసి పతంగులు ఎగురవేసి ఆనందంలో మునిగిపోయారు. ఒకరితో ఒకరు పోటీ పడుతూ పతంగులు ఎగురవేస్తూ ఆకాశమే హద్దుగా పోటీ పడుతూ ఆనందంగా గడిపారు. ముఖ్యంగా అమ్మాయిలు ఉదయాన్నే లేచి ఇళ్ల ముందర అందమైన ముగ్గులు, గొబ్బెమ్మలతో అలంకరించి సంక్రాంతి పండుగకు వెల్ కం తెలిపారు. కొంతమంది ఇంట్లో పాల్గొని సంబరాలు నిర్ణయించుకున్నారు. పాడిపంటలు ఇంటికి వచ్చిన సందర్భంగా రైతులు ఉత్సాహంగా జరుపుకునే పండుగ కావున ప్రతి ఒక్కరు ఎంతో ఉత్సాహంతో ఆనందంతో శుభాకాంక్షలు తెలుపుతూ, పండుగకు ప్రత్యేకంగా నిలిచే పిండి వంటలు చేసి ఆనందంగా గడిపారు. అదే విధంగా యువతుల ముగ్గులు, నృత్యాలు దుబ్బాక పట్టణ వ్యాప్తంగా అందరినీ ఆకట్టుకున్నాయి.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



**తాండూరు జనవరి 16 (ప్రజా జ్యోతి) :** తాండూరు మండలం చెన్గేష్ పూర్ గ్రామానికి కోడిగంటి హన్మయ్య గౌడ్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీవీజీ ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్, శ్రీ బాలాజీ నర్సింగ్ హోమ్ నిర్వాహకుడు డాక్టర్ సంపత్ కుమార్ తన వంతు సహాయంగా మృతుడి అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాండు గౌడ్, నరేశ్ ముదిరాజ్,శ్రీ హనుమాన్ దేవాలయ మాజీ చైర్మన్ ప్రశాంత్ గౌడ్, మల్లేష్ యాదవ్,వార్డు సభ్యుడు గుండప్ప ముదిరాజ్, సుదీర్ గౌడ్,లు ఉన్నారు.

## రుణాలు సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి సాధించాలి - ఎమ్మెల్యే టిఆర్ఆర్



**మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల 15 లక్షల బ్యాంక్ రుణాల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి**



**-పరిగి, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** పరిగి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మెప్మా ఆధ్వర్యంలో శుక్రవారం మహిళా స్వయం సహాయక సంఘాలకు రూ.2 కోట్ల 15 లక్షల బ్యాంక్ రుణాల చెక్కులను పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ, ఈ రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు స్వయం ఉపాధి సాధించి తమ కుటుంబాల ఆర్థిక స్థితిని మెరుగుపర్చుకోవాలని సూచించారు. మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని తెలిపారు. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా వారి భద్రత, సౌకర్యాలు పెరిగాయని అన్నారు. అదేవిధంగా మహిళా స్వయం సహాయక సంఘాలకు ఆర్టీసీ బస్సులను అద్దెకు నడుపుకునే అవకాశాన్ని కల్పించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకున్నారని తెలిపారు.

ఇది మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించడంలో కీలకంగా మారుతుందన్నారు. ఇక మహిళలకు వడ్డీ లేని రుణాలు అందించడంతో పాటు, స్వయం సహాయక సంఘంలోని సభ్యురాలు మరణించిన పక్షంలో ప్రభుత్వం తరపున రూ.10 లక్షల బీమా సహాయం అందించే విధానం అమలులో ఉందని, ఇది మహిళల కుటుంబాలకు భరోసా కల్పించే చర్యగా నిలుస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేత

**- సర్పంచ్ లావణ్య మోహన్ - మనే ఆఫ్ ది మ్యాచ్ గెలుపొందిన పల్లె శివకుమార్**



**మోమిన్ పేట జనవరి 15 ప్రజా దర్బార్ :** మోమిన్ పేట మండల పరిధిలోని దుర్గం చెరువు గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ప్రథమ ద్వితీయ జట్లకు గురువారం బహుమతులు అందజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 8 టీమ్‌లతో జరిగిన ఈ టోర్నమెంట్‌లో ఎలైట్ సూపర్ స్మాషర్స్ జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతి అందుకుంది. భీమ్ లెవెన్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రెండో బహుమతులు అందజేయడం జరిగింది న్నారు. గ్రామీణ ప్రాంత యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హరిశంకర్, వేమారెడ్డి, కొండకల్ మల్లయ్య, మాజీ ఎంపిటిసి కుశల్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశం,ఉప సర్పంచ్ సురియభిలాల్, వార్డు మెంబర్లు మల్లేశం, పాండు, రవీందర్, ప్రభాకర్, ఆనందం, శ్రీనివాస్, మానెమ్మ, బీమమ్మ, షమిబి ఫక్రుద్దీన్. దాతలు అరవింద్ కుమార్, హరి శంకర్. షరీఫ్, సామెల్. సిహెచ్ కృష్ణ, మాజీ డైరెక్టర్ పల్లె ఆనందం, వెంకటేశం గౌడ్, మురళి గౌడ్, శివకుమార్, సత్యనారాయణ గౌడ్, పల్లె శ్రీనివాస్, పల్లె బాలయ్య, సోషల్ మీడియా సహేందర్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరువాడ, ముదిరాజ్ స్మశాన వాటికల్లో బోరు మోటర్ ప్రారంభం



**పరిగి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** పరిగి మున్సిపల్ పరిధిలోని తొమ్మిదో వార్డులో ఉన్న మున్నూరువాడ స్మశాన వాటిక అలాగే ముదిరాజ్ స్మశాన వాటికల్లో బోరు మోటర్లను ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ, రెండు కుల సంఘాల స్మశాన వాటికలకు కాంపౌండ్ వాల్‌ను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు తమ వంతు కృషి కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ వన్ అధ్యక్షులు సిద్ధాంతి పాఠశాల, పట్టణ అధ్యక్షులు కృష్ణ, ఏయంసి చైర్మన్ పరుశురాంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు లాల్ కృష్ణ, డిసిసి ప్రధాన కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, కుదుముల వెంకటేష్, చిన్న నరసింహులు, గణేమోని శ్రీనివాస్, సర్వర్, అక్బర్, రాజా, పుల్లారెడ్డి, పీటీ అనంత్, రాములు, రహీమ్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.

## కిష్టంపల్లిలో హోరాహోరీగా క్రికెట్ టోర్నమెంట్

**- విన్నర్‌గా కేపిల్ రైజర్స్**
**- గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలి**

**చౌడాపూర్ మండల్ (ప్రజా జోతి) జనవరి 16 :** వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలో కిష్టంపల్లి గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గత 4 రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంట్లో శుక్రవారం రోజు ఫైనల్ క్రికెట్ మ్యాచ్ లో కే పి ల్ రైజర్స్ బీమా రాజ్ టీమ్ గెలుపు పొందడం జరిగింది.గెలిచినా వారికీ మొదటి బహుమతి ఆర్గనైజేషన్ నుండి 10000/-వేల రూపాలు ఇవ్వడం జరిగింది.రెండవ బహుమతిగా 6000 రూపాయిలు ఇవ్వడం జరిగింది.గెలుపు పొందిన వారికి కప్స్ అందించిన గ్రామ పెద్దలు అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పోటీలలో పాల్గొన్న 6 టీం క్రీడాకారులను అభినందించారు.గ్రామలలో నుంచి క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని, ఆదిశగా



ప్రతి క్రీడాకారుడు కృషి చేయాలని కోరారు.ఈ సందర్భంగా పెద్దలు మాట్లాడుతూ యవత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ క్రీడలతోపాటు చదువుల్లో ఉత్తమ ప్రతిభను చూపాలని అన్నారు.నేటి పోటీ ప్రపంచంలో ఏ రంగంలోనైనా రాణించాలంటే ఆ రంగంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ముఖ్యంగా రోజు గంట సమయం పాటు నేటితరం యువత శారీరక శ్రమ, క్రీడలకు కేటాయిస్తే సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందేందుకు అవకాశం ఉంటుందని చెప్పారు. గ్రామంలో గొప్పగా క్రీడల పోటీలో నిర్వహించడం సంతోషకరమని అన్నాడు గెలుపు ఓటములను సహజంగా తీసుకోవాలి అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధిక కేశవులు ఉప సర్పంచ్ రామచందర్,వార్డు సభ్యులు,మాజీ సర్పంచ్ రాజు నాయక్,మాజీ డిప్యూటీ సర్పంచ్ వెంకట్ ఆంజనేయులు,శ్రీనివాస్,రమేష్,చిన్నప్ప వెంకట్ రాములు,క్రీడా కారులు తదితరులు పాల్గొన్నారు.

## నీటి సమస్యను శాశ్వత పరిష్కారం దిశగా సొంత నిధులతో త్రాగునీటి బోరు వేయించిన మాజీ కౌన్సిలర్ చాకలి అశోక్

**శంకర్ పల్లి జనవరి 15 (ప్రజాజ్యోతి) :** శంకర్పల్లి మున్సిపాలిటీ రామంతపురం 7వ వార్డు పరిధిలో గత వారం రోజులుగా నీటి ఎద్దడి సమస్య తలెత్తి స్థానికులకు ఇబ్బందిగా మారింది. ఈ విషయమై స్పందించిన స్థానిక మాజీ కౌన్సిలర్ చాకలి అశోక్ బుధవారం తన సొంత నిధులు వెచ్చించి నూతన బోరును ప్రారంభించారు. తక్షణమే నీటి సమస్యపై స్పందించడం పట్ల వార్డు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. వార్డు పరిధిలో మౌలిక సౌకర్యాలకు సంబంధించి ఏ సమస్య తలెత్తిన తన దృష్టికి తీసుకొస్తే శాశ్వత పరిష్కారం చూపే దిశగా తనవంతు కృషి చేస్తానని అశోక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ సాత విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ భానూరి వెంకటరామిరెడ్డి, నాయకులు ఇస్మాయిల్, రహీం, హమీద్, అహ్మద్, బాలు, జైనులబుద్దిన్, మోయిన్, రమేష్ తదితరులు ఉన్నారు.



## ఎన్నికల హామీలు మరిచి ఊర్ల పేర్లు మారుస్తామంటున్న తుగ్లక్ ప్రభుత్వం



**బోయిన్ పల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచి, ఊర్లు--పేర్లు మారుస్తామంటూ తుగ్లక్ తరహా పాలన కొనసాగిస్తున్న ప్రభుత్వం రాష్ట్రంలో ఉందని మాజీ మంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ తీవ్రంగా విమర్శించారు.శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లి లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎంతో ఘన చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంత అస్థిత్వాన్ని దెబ్బతీసేలా రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని మండిపడ్డారు.మన అస్థిత్వం, ఆత్మ గౌరవాన్ని కాపాడుకునేందుకు ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ సర్కిల్ మీదుగా ఎంజీ రోడ్ లోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు.ఉస్మానియా యూనివర్సిటీ, దక్షిణ మధ్య రైల్వే కార్యాలయం, రాష్ట్రపతి విడిది భవనం, క్లాక్ టవర్ వంటి అనేక చారిత్రక కట్టడాలు సికింద్రాబాద్ ప్రాంతంలో ఉన్నాయని గుర్తు చేశారు. ఆషాడ మాసంలో నిర్వహించే లష్కర్ బోనాలకు ప్రపంచవ్యాప్త గుర్తింపు ఉందన్నారు. 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ ప్రాంత ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా పేరు మారుస్తామంటే ఊరుకోబోమని హెచ్చరించారు. సికింద్రాబాద్ జీహెచ్ఎంసీ పరిధి లోనే ఉందని ప్రకటించిన ముఖ్యమంత్రి, సికింద్రాబాద్ ప్రాంతం లోని కొన్ని పోలీస్ సర్కిల్స్, జీహెచ్ఎంసీ సర్కిల్స్‌ను మల్కాజిగిరి పరిధిలోకి ఎందుకు మార్చారో చెప్పాలని ప్రశ్నించారు.ఈ ప్రాంతం లో పుట్టి పెరిగిన ప్రతి ఒక్కరూ ఇంటికొకరు చొప్పున శాంతి ర్యాలీలో పాల్గొని, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు కోసం జరుగుతున్న పోరాటానికి మద్దతు తెలపాలని పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు ఇచ్చిన తులం బంగారం, మహిళలకు రూ.2500 వంటి హామీలను అమలు చేయకుండా ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.

**ర్యాలీలో పాల్గొననున్న కేటీఆర్ : తలసాని**

సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుండి నిర్వహించే శాంతి ర్యాలీలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మన ఆత్మగౌరవం, అస్థిత్వాన్ని కాపాడుకోవడం కోసం, సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు దిశగా ప్రభుత్వంపై గాంధేయ మార్గంలో ఒత్తిడి తీసుకువచ్చేలా ఈ శాంతి ర్యాలీ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్ని వర్గాల ప్రజలు, వ్యాపార-వాణిజ్య సంఘాలు, కార్మిక సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.ఈ ర్యాలీలో కేటీఆర్ తో పాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొంటారని తెలిపారు. ప్రెస్ మీట్ లో లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, ప్రధాన కార్యదర్శి సాదం బాలరాజ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కంటోన్మెంట్ బోర్డు సీఈఓను మర్యాదపూర్వకంగా కలిసిన జంపన ప్రతాప్



**బోయిన్ పల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ బోర్డు సీఈఓ అరవింద్ కుమార్ ద్వివేదిను బోర్డు కార్యాలయంలో శుక్రవారం కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జంపన ప్రతాప్ సీఈఓకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## సిపిఐ శతవసంతాల ముగింపు సభకు భారీగా తరలిరండి







**పార్టీ శ్రేణులకు సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి పిలుపు**

**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 16 (ప్రజాజ్యోతి) :** ఖమ్మం ఎస్సార్ అండ్ బిజీఎన్ఆర్ డిగ్రీ కాలేజ్ గ్రౌండ్ లో ఈనెల 18న మధ్యాహ్నం 3 గంటలకు లక్షలాదిమంది పార్టీ శ్రేణులతో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న భారత కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాల అఖిల భారతస్థాయి ముగింపు ఉత్సవాలకు రంగారెడ్డి జిల్లా నుండి సిపిఐ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు అందోజు రవీంద్ర చారి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం రావి నారాయణరెడ్డి కాలనీ, సిపిఐ అబ్దుల్లాపూర్ మెట్టు మండల పార్టీ కార్యాలయంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందోజు రవీంద్ర చారి,సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి తో కలసి మాట్లాడారు.భారత కమ్యూనిస్టు పార్టీ 2025 డిసెంబర్ 26 నాటికి100 వసంతాలు పూర్తిచేసుకుని 101 వసంతంలోకి అడుగుపెట్టిందన్నారు.వ్యవసాయ రంగ పరిరక్షణకు,రైతాంగ శ్రేయస్సుకు పోరాడిందన్నారు. ఈ పోరాట క్రమంలో అనేకమంది అమరులయ్యారని అమరుల త్యాగాలను శతాబ్ద ఉత్సవాల సందర్భంగా మననం చేసుకొన్నామన్నారు. వారి త్యాగాలను స్మరించుకుంటూ భవిష్యత్తు పోరాటాలకు సిద్ధం కానున్నామని వారన్నారు. భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నిరంకుశ నిజామును గద్ద దించడానికి జరిగిన మహత్తర తెలంగాణ సాయుధ పోరాటంలో నాలుగున్నర వేలమంది ప్రాణ త్యాగాలతో 3000 గ్రామాల విముక్తి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీది అన్నారు. నాటి సాయుధ పోరాటమే అనేక ఉద్యమాలకు వేదికైందన్నారు.సొంత ఇల్లు లేని నిరుపేదల కోసం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో భూపోరాటాలు నిర్వహించి వేలాది మంది నిరుపేదలకు నీడ కల్పించిన ఘనత సిపిఐ పార్టీకి దక్కుతుందన్నారు. నాటినుండి నేటి వరకు కార్మికులు కర్షకులు నిరుపేదలు బడుగు బలహీన వర్గాల వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అలుపెరుగని పోరాటాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారానికి సిపిఐ పార్టీ కృషిచేసిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ అత్యంత పాషవికమైన నిర్బంధాలను జైళ్లను లాఠీలను తుపాకి గుండ్లను ఎదిరించి మేరు పర్వతం నిలబడిందన్నారు. ఇలాంటి త్యాగాలు రక్తతర్పణలు చేసిన రాజకీయ పార్టీ రాష్ట్రంలోనే కాదు దేశంలోని మరొక పార్టీ లేదని కమ్యూనిస్టు పార్టీ సగర్వంగా చెప్పగలమని వారన్నారు. శతాబ్ది ముగింపు ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా సీఎం రేవంత్ రెడ్డి తో పాటుగా సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ డి.రాజా, జాతీయ అంతర్జాతీయ నాయకులు పాల్గొంటారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ అబ్దుల్లాపూర్మెట్ మండల కార్యదర్శి అజ్మీర్ హరి సింగ్ నాయక్,సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ, మండల కౌన్సిల్ సభ్యులు సైదులు, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎక్మాయి క్రికెట్ టోర్నమెంట్ విజేత

**- ఆక్వా యారోస్ టీం - రన్నర్ ఆఫ్‌గా స్ట్రైకర్స్ టీం**
**- ట్రోపిని అందజేసిన గ్రామ పెద్దలు యువకులు**



**బషీరాబాద్ జనవరి 16 ప్రజాజ్యోతి :** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం ఎక్మాయి గ్రామంలో అబశ్రీశ్రీ సంక్రాంతి పురస్కరించుకొని క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో 8 జట్లు పాల్గొనగా ఫైనల్లో ఆక్వా యారోస్ వర్సెస్ స్ట్రైకర్స్ పోటీ పడగా ఇందులో మొదటి విజేతగా ఆక్వా యారోస్ గెలుపొందడం జరిగింది. రన్నర్ ఆఫ్ గా స్ట్రైకర్స్ టీం నిలవడం జరిగింది. గెలుపొందినటువంటి టీముల ట్రోపిలను అబశ్రీశ్రీగ్రామ పెద్దలు యువకులు ఆధ్వర్యంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు అబశ్రీశ్రీ గ్రామ యువకులు మాట్లాడుతూ ఎక్మాయి గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్ 15 సంవత్సరాల తర్వాత అందరం కలుసుకొని నిర్వహించడం చాలా సంతోషంగా ఉంది.అబశ్రీశ్రీ ఈ టోర్నమెంట్లో ఎటువంటి భేదాలు లేకుండా అబశ్రీశ్రీ అందరం కలుసుకొని అబశ్రీశ్రీ యువతకు క్రీడా స్ఫూర్తిని నింపడం జరిగిందని అబశ్రీశ్రీ గెల్పోటములు సహజమేనని అబశ్రీశ్రీ అన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంటుకు అబశ్రీశ్రీ అంపేరింగ్ అబశ్రీశ్రీ చక్కగా నిర్వహించారు అందరి సహకారాలు అందించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తులతో కిక్కిరిసిన క్షేత్రగిరి వెంకన్న ఆలయం

**- వేలాది సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్న భక్తులు**
**- ఘనంగా వార్షిక జాతర మహోత్సవాలు**
**- భక్తులకు అసౌకర్యం కలగకుండా చూసామన్న ధర్మకర్త**







**మేడ్చల్, జనవరి 16 (ప్రజాజ్యోతి) :** వార్షిక జాతర మహోత్సవాల నేపథ్యంలో మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధిలోని ఘనపూర్ గుట్టపై ఉన్న శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం భక్తుల రాకతో కిక్కిరిసిపోయింది. జాతర మహోత్సవాలలో భాగంగా శుక్రవారం భక్తులు తండోప తండాలుగా స్వామి వారి ఆలయానికి విచ్చేసి క్షేత్రగిరి వెంకన్న స్వామిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. జాతర మహోత్సవాలలో భాగంగా ఐదు రోజుల ముందు నుండే పలు ప్రత్యేక పూజాకార్యక్రమాలను నిర్వహించామని ఆలయ పండితులు శివశర్మ, గౌతమ్ శర్మలు తెలిపారు. ఈ సందర్భంగా అనువంశిక ధర్మకర్త అయిన బాక రాజు దివాకర్ రావు మాట్లాడుతూ.. జాతర మహోత్సవానికి హాజరయ్యే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు సక్రమంగా పూర్తి చేసినట్లు తెలిపారు. విద్యుత్, పోలీసు, వైద్య ఆరోగ్య, ట్రాఫిక్ పోలీసు శాఖల అధికారుల సహకారంతో మేడ్చల్ జిల్లా అలాగే చుట్టుపక్కల జిల్లాలనుండి స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేసిన భక్తులకు అసౌకర్యం కలగకుండా విస్తృతస్థాయిలో ఏర్పాట్లు చేశామన్నారు. జాతర మహోత్సవాల సందర్భంగా మల్కాజ్గిరి లోక్సభ సభ్యుడు ఈటల రాజేందర్, స్థానిక శాసన సభ్యుడు మల్లారెడ్డి, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్ తోపాటు తదితర స్థానిక నాయకులు విచ్చేసి స్వామివారిని దర్శించుకున్నా.

## డిప్యూటీ సీఈఓను మర్యాదపూర్వకంగా కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన బానుక నర్మద మల్లికార్జున్



**బోయిన్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి) :** సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని కంటోన్మెంట్ బోర్డ్ నామినేటెడ్ మెంబర్ బానుక నర్మద మల్లికార్జున్ కంటోన్మెంట్ బోర్డ్ సీఈఓను, డిప్యూటీ సీఈఓను మర్యాదపూర్వకంగా కలసి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం సీఈఓతో ప్రత్యేకంగా సమావేశమైన బానుక నర్మద మల్లికార్జున్, కంటోన్మెంట్ పరిధిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులపై విస్తృతంగా చర్చించారు. కంటోన్మెంట్ అభివృద్ధి కోసం సుమారు రూ. 303 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులు, వాటి ప్రాధాన్యత, ప్రజలకు కలగనున్న లాభాలపై ఈ సమావేశంలో చర్చ జరిగింది.ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు, రహదారులు, పారిశుద్ధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని బానుక నర్మద మల్లికార్జున్ ఈ సందర్భంగా సూచించారు. కంటోన్మెంట్ సమగ్ర అభివృద్ధికి అధికారులు సహకరించాలని ఆమె కోరారు.

# గూడెం గ్రామంలో ఆదర్శ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నలుగురు వార్డు మెంబర్లకు ఘన సన్మానం

**ముస్తాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా గూడెం గ్రామంలో ఆదర్శ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నలుగురు వార్డు మెంబర్లైన బందెల పరశు రాం, గంగాధరి రమేష్, బండ పావని, ఏడబోయిన సురేందర్‌లకు ఘనంగా



సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం సంఘ పెద్ద అయిన ఇరుగు సుందరయ్య ఆధ్వర్యంలో జరగగా, ఆదర్శ అంబేద్కర్ సంఘం సభ్యులు, యువజన విభాగం ప్రతినిధులు, గ్రామ పెద్దలు, కుల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వార్డు మెంబర్లు గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, పేద ప్రజల సమస్యల పరిష్కారం, సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చేసిన సేవలను కొనియాడారు. సంఘ పెద్దలు మాట్లాడుతూ, గ్రామంలో సామాజిక ఐక్యత, సమానత్వం, అభివృద్ధి లక్ష్యంగా అందరూ కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లే విధంగా ప్రజాప్రతినిధులు సేవాభావంతో పని చేయాలని ఆకాంక్షించారు.సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన వార్డు మెంబర్లు, తమపై పెట్టిన గౌరవానికి కృతజ్ఞతలు తెలుపుతూ, భవిష్యత్తులో కూడా గ్రామ ప్రజల కోసం అంకితభావంతో పనిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో, ఐక్యతను ప్రతిబింబించేలా విజయవంతంగా ముగిసింది.

## డ్రైనేజీల శుభ్రత పట్ల మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం



**చొప్పదండి, జనవరి 16(ప్రజాజ్యోతి):** చొప్పదండి పట్టణంలోని డ్రైనేజీలు శుభ్రం చేయటంలో మున్సిపల్ సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. డ్రైనేజీల నిర్వహణ సరిగా లేకపోవడంతో మురుగునీరు పోవటం లేదని, దీనివల్ల దుర్గంధం వ్యాపించి ఇబ్బందులకు గురవుతున్నామని పలువురు తెలిపారు. పట్టణంలోని సమీకృత బాలుర వసతి గృహం ఎదురుగా చిరు వ్యాపారుల షాపుల ముందు డ్రైనేజీ శుభ్రం చేయడం లేదని చెప్పారు. మున్సిపాలిటీ సిబ్బందికి చెప్పిన పెడుతున్నారని, పట్టించుకోవడంలేదని వాపోయారు. దీంతో చిరు వ్యాపారులు వారి షాపుల ముందు ఎవరికి వారే డ్రైనేజీ శుభ్రం చేసుకున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవాలని కోరుతున్నారు.

## నారాయణపూర్ సమ్మక్క--సారలమ్మ జాతరకు 20 కరెంట్ పోళ్ల విరాళం



**ల్తానాబాద్ జనవరి 16 (ప్రజాజ్యోతి)** సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్--కొదురుపాక గ్రామాల్లో నిర్వహించే సమ్మక్క--సారలమ్మ జాతర సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు జాతర కమిటీ చైర్మన్ పోల్సాని తిరుపతిరావు, ఎర్రవెల్లి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా కరీమిండ్ల లింగారావు జాతర నిర్వహణకు సుమారు రూ.60 వేల విలువైన 20 కరెంట్ పోళ్లను విరాళంగా అందజేశారు. కమిటీ అభ్యర్థన మేరకు వెంటనే స్పందించి పోళ్లను అందించడం అభినందనీయమని జాతర కమిటీ సభ్యులు పేర్కొన్నారు. జాతర సమయంలో రాత్రివేళల్లో మెరుగైన వెలుతురు సౌకర్యం కల్పించడం ద్వారా భక్తులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు ఈ కరెంట్ పోళ్లు ఎంతగానో ఉపయోగపడతాయని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుడుగుల సతీష్, ఎర్రవెల్లి వేణుగోపాలరావు, జాతర కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ, జనవరి, 16: ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ సంక్రాంతి వేడుకల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగాసం



ప్రదాయబద్ధంగా గంగిరెద్దులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.. సంక్రాంతి రైతుల పండుగగా గుర్తింపు పొందిందని పేర్కొన్న ఆయన, రైతుల కష్టఫలితమే ఈ పండుగకు మూలమని అన్నారు. రైతులు సుఖసంతోషాలతో, సమృద్ధిగా ఉండాలని,మంచి పంటలుపండాలనిఆకాంక్షించారు. సంక్రాంతి పండుగ ప్రతి ఇంటికి ఆరోగ్యం, ఆనందం, ఐశ్వర్యం తీసుకురావాలని ఆయన మనస్ఫూర్తిగా కోరుకున్నారు.. మన సంస్కృతి, సంప్రదాయా లను కాపాడుకుంటూ ముందుకు సాగాలని, అదే విధంగా రైతుల అభివృద్ధితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని తెలిపారు. రైతుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా కట్టుబడి ఉందని అన్నారు. ప్రజలందరికీ మకర సంక్రాంతి పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గంగిరెద్దుల వారిని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఘనంగా సన్మానించారు..

# పల్లెలు సాంప్రదాయాలకు పుట్టినిల్లు: ఎస్ఐ చంద్రకుమార్

**సుల్తానాబాద్ జనవరి 16 (ప్రజాజ్యోతి)** పల్లెలు సాంప్రదాయాలకు





పుట్టినిల్లని, ఐక్యతతో పాటు పోటీ తత్వం ప్రతి మనిషిలో ఉండాల్సిన ముఖ్య లక్షణాలని సుల్తానాబాద్ ఎస్ఐ చంద్రకుమార్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకుని సుల్తానాబాద్ మండలంలోని నారాయణపూర్ అంబేద్కర్ కాలనీ 9వ వార్డులో వార్డు సభ్యులు కల్లెపల్లి దేవేందర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల కార్యక్రమానికి. ఎస్ఐ చంద్రకుమార్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ చంద్రకుమార్ మాట్లాడుతూ తెలంగాణ పండుగలు ప్రకృతి, సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలని పేర్కొన్నారు. ముగ్గుల పోటీలు కేవలం పోటీ భావనకే కాకుండా సామాజిక ఐక్యతను చాటే కార్యక్రమాలని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాల్లో మహిళలు, యువత భాగస్వాములు కావడం అభినందనీయమన్నారు. సంక్రాంతి సందర్భంగా మహిళల కోసం ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీల్లో మొత్తం 22 మంది మహిళలు పాల్గొనగా, ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారిని న్యాయనిర్ణేతలు ఎంపిక చేసి మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. యువతను ఉద్దేశించి మాట్లాడుతూ యువకులు సన్మార్గంలో నడవాలని, గంజాయి వంటి మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. యువత భవిష్యత్తును నాశనం చేసే అలవాట్లపై తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మండల రమేష్, వార్డు సభ్యులు శ్రీనివాస్, శ్రీకాంత్, ఎలిగేటి సదానందం, గాలిపల్లి రాజమల్లు, కల్లెపెల్లి మహేందర్, కల్లెపెల్లి దేవేందర్, పూసల కిషోర్, వడ్లూరి మహేష్, కల్లెపెల్లి సాయి, బొబ్బిడాల భరత్, మనోజ్, అరవింద్, వినోద్, ప్రతాప్, స్వామి నంబయ్య, రవి, వీరయ్య, అనిల్, దుర్గరాజు, రాములు తదితరులతో పాటు అంబేద్కర్ కాలనీ పెద్దలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పూసాలలో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

### బిజెపి పార్టీలో చేరికలు

**సుల్తానాబాద్ జనవరి-16 (ప్రజా జ్యోతి)** సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల పద్నాలుగవ వార్డ్ లోని బిజెపి నేత మేకల అమల కిరణ్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కూకట్ల నాగరాజు అధ్యక్షతన, జిల్లా కార్యవర్గ సభ్యులు వేగోళం శ్రీనివాస్ గౌడ్ పరిశీలనలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి



ముఖ్య అతిథులుగా పెద్దపల్లి జిల్లా బిజెపి అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు నల్ల మనోహర్ రెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు, జిల్లా ఉపాధ్యక్షులు సౌదరి మహేందర్ యాదవ్, హాజరై, అలాగే మేకల అమల కిరణ్ కుమార్ యాదవ్ తో పాటు కాంగ్రెస్, బి ఆర్ ఎస్ పార్టీ మాజీ డైరెక్టర్ లు , వివిధ పార్టీల నాయకులు, యువకులు మేకల రాజయ్య యాదవ్, నల్ల ప్రసాద్ నేత, మేకల సంతోష్ యాదవ్, అగండ్ల శంకర్, అగండ్ల శ్రీను, నల్ల సాయి, మేకల రాజ్ కుమార్, పిట్టల శ్రీధర్, కమ్మరి సాయి కుమార్, వల్స కిరణ్, బండి సంపత్, బేజ్జంకి ఒదేలు యాదవ్, మేకల విష్ణు, చింతల కార్తిక్ లతో పాటు భారతీయ జనతా పార్టీ సిద్ధాంతాలు, అభివృద్ధి కార్యక్రమాలపై విశ్వాసంతో, మేకల కిరణ్ యాదవ్ సమక్షంలో అధికారికంగా బిజెపి కండువా కప్పి బిజెపి పార్టీలోకి జిల్లా అధ్యక్షుడు కర్రే సంజీవ రెడ్డి స్వాగతం పలకడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మకర సంక్రాంతి పండుగ విశిష్టతను గురించి తెలియజేస్తూ మన సంస్కృతుల్ని పండుగల్ని కాపాడుకోవాల్సిన అవసరం ఉందని, సంక్రాంతి లాంటి పండుగలు వస్తే ఎంతో సంప్రదాయ బద్ధకంగా ఉంటుందని, హిందువులు ఐక్యంగా ఉండాలని కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో బిజెపి అన్ని రాష్ట్రాలలో బలపడుతుందని, రాబోయే మున్సిపల్ ఎన్నికలలో బిజెపి కౌన్సిలర్ అభ్యర్థులు అధిక స్థానాలు గెలుచుకుంటారన్నారు. అనంతరం ముగ్గుల పోటీలలో గెలుపొందిన మహిళలకు మొదటి బహుమతి నల్లా అనూష, రెండవ బహుమతి వేగోళం రజిని, మూడవ బహుమతి ఉస్తేం ఉమ, నాలుగో బహుమతి చింతల అనుష, ఐదవ బహుమతి నల్ల మౌనిక లకు, బహుమతులు ప్రధానం చేశారు. అలాగే ముగ్గుల పోటీలలో పాల్గొన్న మహిళలందరికీ ఉస్తేం లక్ష్మీనారాయణ, నలభై వేల రూపాయలు వేల విలువగల వంద చీరలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసాల మాజీ సర్పంచ్ లంక శంకర్, జిల్లా కోశాధికారి కామని రాజేంద్రప్రసాద్, మాజీ మండల అధ్యక్షులు కొమ్ము తిరుపతి యాదవ్, నాగుల మల్యాల తిరుపతి, జిల్లా మన్కిబాత్ కన్వీనర్ మిట్టపల్లి ప్రవీణ్ కుమార్, వాణిజ్య సేల్ కన్వీనర్ ఎల్లంకి రాజు, సోషల్ మీడియా కన్వీనర్ వెంకట కృష్ణ, జిల్లా ఎస్టీ మోర్చా అరుణ్ రంజా, పట్టణ నాయకులు పల్లె తిరుపతి, ఎనగందుల సతీష్, కందునూరి కుమార్, గుడ్ల వెంకటేష్, మెండ శంకరయ్య, చిట్టవేణి సదయ్య, శేఖర్ మాస్టర్, వల్స సాయికిరణ్, కంకణాల సతీష్, ఈశ్వర్, దేశెట్టి శ్రీకాంత్, గట్టు రాము, శశివర్ధన్ తో పాటు అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి గ్రామాభివృద్ధి, యువజన సంక్షేమానికి కృషి

### అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులు,

**ఎండపల్లి,జనవరి 16,(ప్రజా జ్యోతి):** ఎండపల్లి గ్రామాభివృద్ధి యువజన సంక్షేమానికి



అంబేద్కర్ యువజన సంఘం కృషి చేస్తుందని,అలాగే మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనే,ధ్యేయం అని,ఎండపల్లి గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గం సభ్యులు పేర్కొన్నారు,జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మాదిగ సంక్షేమ సంఘ సభ్యుల సమక్షంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. సంఘం అధ్యక్షుడిగా మంతెన చంద్రయ్య, ఉపాధ్యక్షుడిగా మంతెన బ్రహ్మ, ప్రధాన కార్యదర్శిగా రేగుంట రమేష్,ప్రచార కార్యదర్శిగా చెన్న హనుమయ్య కోశాధికారిగా కనుకుట్ల ప్రశాంత్‌కుమార్ శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యులుగా మంతెన చంద్రు, గాజుల వివేక్, బెక్కె శ్రీకాంత్, మంతెన అనిల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ,గ్రామాభివృద్ధి, యువజన సంక్షేమంతో పాటు గ్రామంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కోసం కూడా సంఘం కృషి చేస్తుందని వారు తెలిపారు.

## జనవరి20 న చలో కరీంనగర్ టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల నిరసన కార్యక్రమం విజయవంతం చేయండి

### టిఎస్ ఆర్టీసి విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రవీందర్

**జగిత్యాల టౌన్, జనవరి 16,ప్రజాజ్యోతి** కరీంనగర్ ఆర్ ఎమ్ ఆఫీసు వద్ద 2026 జనవరి 20న మంగళవారం రోజున కరీంనగర్ లో 12 గంటలకు జరుగు నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ విశ్రాంత ఉద్యోగుల అసోసియేషన్ జగిత్యాల అధ్యక్షుడు కంటాల రవీందర్ కోరారు.ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై చేపడుతున్న ఈ నిరసన కార్యక్రమానికి విశ్రాంత ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని సక్సెస్ చేయాలని ఆయన కోరారు. 2017 విశ్రాంత ఉద్యోగులకు ఏరియర్స్ ఇవ్వాలన్నారు. 2021 - 2025 పేస్కేలు అమలు చేసి ఎరియర్స్ ఇవ్వాలన్నారు. మెడికల్ లో సభ్యత్వం లేని వారికి సభ్యత్వం ఇవ్వాలని, సూపర్ లగ్జరీలో విశ్రాంత ఉద్యోగులకు భార్యాభర్తలతో సహా ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని ఆయన కోరారు. శుక్రవారం నాడు జిల్లా కేంద్రమైన జగిత్యాల పట్టణంలో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమాన్ని సక్సెస్ కోసం సన్నద్ధ



కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో జోనల్ ఆధ్యక్షుడు తోగిటి గంగాధర్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కస్తూరి సుధాకర్, రాష్ట్ర ప్రచార కార్యదర్శి పొట్లపల్లి సురేందర్ రావు, జిల్లా కార్యదర్శి కస్తూరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు ముదుగంటి సంతోష్ రెడ్డి, జగిత్యాల డిపో అధ్యక్షుడు కటారి హరి ప్రకాశ్ రావు, కార్యదర్శి జక్కని రాజేశం, కోశాధికారి ఎమ్ ఎల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తుది పోలింగ్ స్టేషన్ల జాబితా ప్రదర్శన

**చొప్పదండి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** చొప్పదండి మున్సిపల్ 14 వార్డుల తుది పోలింగ్ స్టేషన్ల జాబితాను కమిషనర్ నాగరాజు శుక్రవారం కార్యాలయంలో ప్రదర్శించారు. ప్రజల



పరిశీలనార్థం పురపాలక సంఘ కార్యాలయం తో పాటు, తాహసిల్దార్ కార్యాలయంలో కూడా నోటీసు బోర్డుపై ఉంచినట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యవర్గ ఎన్నికలు విజయవంతం

**ముస్తాబాద్, జనవరి 16( ప్రజా జ్యోతి ):** రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలంలోని బ్రహ్మంగారి గుడి వద్ద (శుక్రవారం) విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం కార్యవర్గ ఎన్నికలు ఘనంగా నిర్వహించారు ఈ ఎన్నికల్లో అధ్యక్షులుగా ఓరగంటి సత్యం చారి, ఉపాధ్యక్షులుగా దుంపటి శ్రీనివాస్ చారి, ప్రధాన కార్యదర్శిగా ఓరగంటి



నరసింహాచారి, ప్రచార కార్యదర్శిగా సురోజుల నరేంద్ర చారి, గౌరవాధ్యక్షులుగా పోనుగంటి రఘువీర చారి, కోశాధికారిగా ఓంనగంటి బాల నర్సయ్య చారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వర్ణకార సంఘం మండల అధ్యక్షుడు చింతోజ్ బాలయ్య, స్వర్ణకార సంఘం మాజీ అధ్యక్షుడు చింతోజ్ కిషన్, సిహెచ్ శ్రీనివాస్ చారి, సిహెచ్ సంతోష్ చారి హాజరై, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను శాలువాలతో సత్కరించి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. సంఘం అభివృద్ధికి ఐక్యతతో కలిసి పని చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

## బ్రహ్మోత్సవాల పోస్టర్ ఆవిష్కరణ

**బీర్ పూర్, జనవరి 16 (ప్రజా జ్యోతి):** బీర్ పూర్ మండల కేంద్రంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థాన బ్రహ్మోత్సవాల (జాతర) సందడి మొదలైంది. ఈ వేడుకలకు సంబంధించి ఆలయ కమిటీ సభ్యులు శుక్రవారం జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ నీ వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేసి, వేడుకలకు రావాల్సిందిగా సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల గోడ పత్రికను (పోస్టర్) ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కేడీసీసీ జిల్లా మెంబర్ రామచంద్రరావు, టెంపుల్ చైర్మన్ శ్రీనివాస్, ఈఓ శ్రీనివాస్, సర్పంచులు హరీష్, సృజన సుశీన్, శ్రీలత రాజుకుమార్, మారుతి, వినోదా లక్ష్మణ్, సీనియర్ నాయకులు నారపక రమేష్, మైపాల్ రెడ్డి, శ్రీనివాస్ రావు, గంగాధర్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు ఉప సర్పంచ్ జితేందర్, ఆలయ కమిటీ సభ్యులు యశోద రమేష్, గుమ్మడి రమేష్, సురేందర్, సత్యనారాయణ, లక్ష్మణ్, సతీష్, జగన్, సత్యం, జూనియర్ అసిస్టెంట్ రఘు తదితరులు ఈ కార్యక్రమంలో భాగస్వాములయ్యారు. బీర్ పూర్ జాతరను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆలయ కమిటీ ఈ సందర్భంగా తెలిపారు.



## సంక్రాంతి పండుగన కొత్త అల్లుడికి 271 రకాల పిండి వంటకాలు బిస్వీట్స్‌తో విందు



పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 16,ప్రజా జ్యోతి సంక్రాంతి పండుగను పురస్కరించుకొని పాల్వంచలో ఒక ఇంటికి వచ్చిన కొత్త అల్లుడికి వినూత్న రీతిలో 271 రకాల పిండి వంటలు, అదేవిధంగా మరి కొన్ని రకాల స్వీట్స్ తో విందు ఏర్పాటు చేసి అల్లుడికి తెలుగు సంప్రదాయాలు, సంక్రాంతి పండుగల విశిష్టతను చాటుకున్నారు వివరాల్లోకెళ్తే పాల్వంచ పట్టణంలోని బొల్లూరు గూడెం హైస్కూల్ రోడ్ లో గల గర్రె శ్రీనివాసరావు పారిజాతముల కుమార్తె ప్రణీత, తన అల్లుడు దత్త రామకృష్ణ లు గురువారం పాల్వంచ పట్టణంలోని తన మామ ఇంటికి రాగా వినూత్న రీతిలో 271 రకాల పిండి వంటలను, స్వీట్స్ తో విందు ఏర్పాటు చేయడం పలువురని ఆకట్టుకుంది, ఇన్ని రకాల పిండి వంటలను అల్లుడికి తన కుమార్తెకు ఏర్పాటు చేయడం పట్ల చుట్టుపక్కల ప్రజలు వచ్చి ఆనందం వ్యక్తపరిచారు, అల్లుడు పండుగకు ఇంటికి వస్తే ఇన్ని పిండి వంటకాలతో మర్యాద చేయడం ఇదే ప్రథమంగా ఉందంటూ పలువురు చర్చించుకోవడం కనిపించింది, మామ అల్లుడికి ఇచ్చిన పిండి వంటకాలు విందును ఏర్పాటు చేయడం అల్లుడు రామకృష్ణ ఆనందం వ్యక్తం చేశారు.

## పీఆర్‌టీయూ టీఎస్ డైరీ-2026 ఆవిష్కరణ





భద్రాచలం, జనవరి 16,ప్రజాజ్యోతి : పీఆర్‌టీయూ ఉపాధ్యాయ సంఘం--తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన పీఆర్‌టీయూ--టీఎస్ 2026 సంవత్సర డైరీని భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ వెంకట్రావు రావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు పూణెం నరసయ్య, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు కారంపూడి దశమ్ బాబు, దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు దగ్గుపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బోళ్ల మల్లికార్జునరావు పాల్గొన్నారు.అలాగే సంఘ నాయకులు వి. మంగయ్య, ఎల్. శివ, ఎం. సత్యదాస్, పసుపులేటి శ్రీనివాసరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఉపాధ్యాయుల హక్కులు, విద్యారంగ అభివృద్ధికి పీఆర్‌టీయూ చేస్తున్న కృషి ప్రశంసనీయమని తెలిపారు. ఈ డైరీ ఉపాధ్యాయులకు దినసరి కార్యకలాపాల్లో ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.

## పాల్వంచలో ఘనంగా సంక్రాంతి కనుమ పండుగ వేడుకలు

- కనుమ పండుగ విశిష్టత
- కనుమను పశువుల పండుగగా జరుపుకున్న రైతులు

పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్ :జనవరి 16: ప్రజా జ్యోతి భోగి ,సంక్రాంతి, కనుమ, పండుగను అన్ని వర్గాల ప్రజలు, ముఖ్యంగా రైతులు మూడు రోజులు పాటు మూడు పండుగలను ఘనంగా జరుపుకున్నారు, సంక్రాంతి పండుగను పురస్కరించుకొని ప్రతి ఇంట్లో పిండి వంటకాలతో కొత్త అల్లుళ్లతో ఆనందోత్సాల నడుమ పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు, కొంతమంది యువకులు ఈ ప్రాంతం నుండి మరో ప్రాంతానికి వెళ్లి కోడిపందాలు ఆడి కనుమ రోజు చుక్క, ముక్కతో ఆనందాన్ని పంచుకోవడం కనిపించింది, అదేవిధంగా విద్యార్థులకు పండుగ సెలవులు కావడంతో రంగురంగుల గాలిపటాలను ఎగరవేస్తూ ఆనందాన్ని పంచుకున్నారు పట్టణాల నుండి పల్లెలకు తరలివచ్చిన జనంతో ముఖ్యంగా పల్లెలు పట్టణాలుగా మారి కొత్త అల్లుళ్లతో కోడి పందాలతో సంక్రాంతి భోగి కనుమ పండుగ విశిష్టతను చాటుకున్నారు, అదేవిధంగా పలు ప్రాంతాలలో మహిళలు సంక్రాంతి సందర్భంగా రంగవల్లులు వేసి అనేక బహుమతులను కైవసం చేసుకున్నారు,

**కనుమ పండుగ విశిష్టత అనగా**

ముచ్చటైన సంక్రాంతి సంబరంలో చివరి రోజును కనుమ పండుగ. భోగి, సంక్రాంతి, కనుమ ఈ మూడింటి దేనికదే ప్రత్యేకత. ముఖ్యంగా కనుమ పండుగను పశువుల పండుగని పూర్వికులు చెబుతుండేవారు, రైతన్నల సంతోషానికి మారుపేరైన సంక్రాంతి సంబరంలో పశువుల పాత్ర ఎంతో గొప్పదిగా ఉంది, రైతులు పొలం దున్ని, విత్తనాలు నాటి, పంట పండించి ఇంటికి చేర్చేవరకూ అడుగడుగునా పశువుల ప్రాధాన్యత ఎక్కువే అని చెప్పవచ్చు, కేవలం పంట పండించేందుకే కాదు ఆవులు, ఎనుములు పాడి రైతులకు మరో ఆదాయ వనరుకూడా. గ్రామాల్లో పశువులను కుటుంబ సభ్యుల్లో ఒకరిగా చూసుకుంటారు. అలాంటి వాటికి ఏడాదిలో ఒక్కరోజు అయినా కృతజ్ఞతలు చెప్పడమే కనుమలో ఆంతర్యం అని చెప్పుకోవచ్చు, కనుమ రోజు ఉదయాన్నే పశువులను శుభ్రంగా కడిగి పసుపు, బొట్టు పెట్టి..కాళ్లకు గజ్జెలు కడతారు.మెడలో దండ వేస్తారు. కొమ్ములను కూడా అందంగా అలంకరిస్తారు. రంగు రంగుల కాగితాలు , రిబ్బన్లు కడతారు. తోకను కూడా అందంగా అలంకరిస్తారు. ఇప్పుడంటే కనుమ సందడి పెద్దగా కనిపించడం లేదు కానీ..ఒకప్పుడు గ్రామాల్లో చాలా నియమాలు పాటించేవారు. ముఖ్యంగా కనుమ రోజు స్వయంగా ఇంటి యజమానులు అడవికి వెళ్లి ఔషధ వృక్షాలైన నేరేడు, మద్ది, మారేడు, నల్లేరు, మోదుగ చెట్లపూలు..ఆకులు..కాండం..వేర్లు వీటిని తీసుకొచ్చేవారు. వీటిని మొత్తం కలిపి పొడి చేసి పశువులకు తినిపించేవారు. ఏడాదంతా అవి ఆరోగ్యంగా ఉండాలని, ఎలాంటి జబ్బులు వాటికి ఉన్నా తగ్గిపోవాలని , రోగనిరోధక శక్తి పెరగాలని వాటికోసం రోజంతా సమయం కేటాయించేవారు. ఇప్పుడు ఇవేమీ పాటించడం లేదు కానీ అలంకరించి పూజిస్తున్నారు..రోజంతా వాటికి విశ్రాంతి ఇస్తున్నారు. పశువుల పండుగరోజు వాటి దేవుడైన కాటమరాయుడిని పూజిస్తారు. ఊరి పొలిమేరల్లో ఉండే ఈ కాటమరాయుడు ఆ గ్రామంలో పశువుల సంతతిని కాపాడుతాడని గ్రామస్తుల, రైతుల నమ్మకం. పశువుల అలంకరణ, పూజ తర్వాత బండ్లు కట్టి కుటుంబంతో కలసి కాటమరాయుడి గుడికి కానీ, ఊరి పొలిమేర్లలో ఉండే ఆలయాలకు కానీ వెళ్లి మొక్కులు చెల్లిస్తారు. ఈ సమయంలో కోళ్లు, మేకలు, పొట్టేళ్లు బలిస్తారు. రక్తాన్ని పొంగలిలిలో కలిపి దేవుడికి నైవేద్యంగా సమర్పించి..మిగిలింది తీసుకెళ్లి పొలాల్లో చల్లుతారు. ఇలా చేస్తే బాగా పండుతాయని రైతుల విశ్వాసం.ఆలయాల నుంచి ఇంటికి తిరిగి వెళ్లిన తర్వాత బలిచ్చిన వాటిని వండుకుని ఇంటిల్లపాది తింటారు. అంటే..పిండి వంటలతో సంక్రాంతికి విందు పెడితే కనుమ మాత్రం మసాలా ఘుమఘుమలతో ముగుస్తుంది. భోగి రోజు చిన్నారుల తలపై భోగిపళ్లు పోసినట్టే కనుమ రోజు పశువులకు కూడా దిష్టి తీస్తారు. ఇలా చేస్తే వాటి ఆయుష్షు వృద్ధి చెందుతుందని నమ్మకం. కనుమ రోజు ప్రయాణాలు చేయకూడదు అనే సెంటిమెంట్ చాలామందికి ఉంది. నేడు పెద్దలకోసం పూజలు, కుటుంబం కోసం విందు భోజనాలు ఏర్పాటు చేయడమే కాదు, కుటుంబం మొత్తం కలసి భోజనం చేయాలని చెబుతారు. ఇంత హడావుడి ఉంటుంది కనుకే ఈ రోజు ప్రయాణాలు చేయకూడదు అనే సెంటిమెంట్ ఉంది. ఏడాదిలో మూడు రోజుల పాటూ జరుపుకునే సంక్రాంతి వేడుకలో మూడు రోజులూ అందరూ కలిసే ఉండాలని చెబుతారు. అందుకే కనుమ రోజు ప్రయాణం చేయకూడదు అంటారు కానీ..ప్రయాణిస్తే ఏమైనా జరిగిపోతుందనే భయం అవసరం లేదంటారు మరికొందరు. మొత్తానికి ఈ మూడు రోజుల పండుగను అనే వర్గాల ప్రజలు ఆనందోత్సవాలతో ఘనంగా జరుపుకున్నారు

# సింగరేణి క్వార్టర్స్‌లో చోరీ

- 2.2 తులాల బంగారం, వెండి, రూ. 53వేల నగదు అపహరణ
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు





ఇల్లందు, జనవరి 16, ప్రజాజ్యోతి: సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని జెకె కాలనీ కార్మిక వాడలోని క్వార్టర్స్ లో శుక్రవారం తెల్లవారుజామున చోరీ జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం జెకె కాలనీలోని ఎస్టి-217 క్వార్టర్స్ లో కోయగూడెం ఓపెన్ కాస్ట్ జనరల్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న జి. దళ్ సింగ్ పండుగ నిమిత్తం ఊరికి వెళ్లడం జరిగిందన్నారు. శుక్రవారం తెల్లవారుజామున సుమారుగా మూడు గంటల సమయంలో ప్రధాన డోర్ ను ధ్వంసం చేసి దొంగలు క్వార్టర్స్ లోకి ప్రవేశించారు. ఇంట్లోనే బీరువాను ధ్వంసం చేసి అందులో 2.2 తులాల బంగారు చైన్లు, సుమారుగా 32 తులాల వెండి పట్టీలు, రూ. 53 వేల నగదు అపహరణకు గురైనట్లు బాధితుడు దళ్ సింగ్ తెలిపారు. అదేవిదంగా ఎస్టి-216 క్వార్టర్స్ లోకి ప్రవేశించి వెనుక ద్వారానే ధ్వంసం చేసి లోపలికి వచ్చే క్రమంలో ఇంట్లో వారు కేకలు వేయడంతో మిగిలిన వారిని గమనించి దొంగలు పరారైనట్లు తెలిపారు. ఘటనా స్థలాన్ని ఇల్లందు సీఐ తాటిపాముల సురేష్ సందర్శించి చోరీకి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. బాధితుడు దళ్ సింగ్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

**కార్మిక వాడల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి: జె. వెంకటేశ్వర్లు, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్, ఇల్లందు**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కార్మిక వాడల్లో యాజమాన్యం సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి. సెక్యూరిటీ అధికారుల వైఫల్యం వల్లనే చోరీ జరిగిందని అనుమానాలు ఉన్నాయి. కార్మిక వాడల్లో రాత్రి సమయంలో క్వార్టర్స్ లలో చోరీలు జరగకుండా చర్యలు చేపట్టాలని పలు దఫాలుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. అయినప్పటికీ ఆ దిశగా అధికారులు దృష్టి సారించకపోవడం వల్లనే కార్మిక వాడల్లో చోరీలు జరిగాయి. అధికారులు ఇప్పటికైనా స్పందించి కార్మిక వాడల్లో సీసీ కెమెరాల ఏర్పాటుతోపాటు, రాత్రి సమయంలో సెక్యూరిటీ గార్డ్స్ తో గస్తీని నిర్వహించాలి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.

## మైనార్టీ గురుకులాల్లో ఆన్‌లైన్ అడ్మిషన్లు ప్రారంభం



పాల్వంచ ;కొత్తగూడం కలెక్టరేట్, జనవరి 16,ప్రజా జ్యోతి

భద్రాద్రి కొత్తగూడెం: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ మైనారిటీ గురుకులాల అడ్మిషన్లు 2026--27 విద్యా సంవత్సరానికి గాను ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవడానికి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఐ డి ఓ సి క్యాంప్ ఆఫీస్‌లో శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముస్లిం మైనారిటీలు తమ పిల్లలను మైనార్టీ గురుకుల పాఠశాల ఐదవ తరగతి , కళాశాల ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో చేర్పించాలని కోరారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొత్తగూడెంలో బాలికలకు, బాలురకు, బూర్గంపాడు, బాలికలకు, భద్రాచలం బాలురకు, అశ్వారావుపేట బాలికలకు, ఇల్లందు బాలికలకు విడివిడిగా ఐదవ తరగతి , ఇంటర్ ఫస్ట్ ఇయర్‌లో ముస్లిం మైనారిటీ పిల్లలను తెలంగాణ ప్రభుత్వ మైనార్టీ గురుకులాల్లో చేర్పించాలని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మైనారిటీల విద్యావకాశాల కోసం ఏర్పాటు చేసిన గురుకులాల విద్యావకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అడ్మిషన్లు ఆన్‌లైన్ ప్రారంభం కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సంక్షేమ అభివృద్ధి అధికారి కే. సంజీవరావు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆర్.ఎల్.సి ఎం.జే. అరుణ కుమారి, ఉమ్మడి ఖమ్మం జిల్లా విజిలెన్స్ అధికారులు కే. సీతారాములు, ఎం.ఏ. రవూఫ్, జిల్లాలోని మైనారిటీ గురుకులాల పాఠశాలలు, కళాశాలల ప్రిన్సిపాళ్లు , కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు

## ఇచ్చిన ప్రతి హామీ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే

- పేద ప్రజల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ - గడపగడప కాంగ్రెస్ పార్టీ ప్రచారం - పూజలు చేసి ప్రారంభించిన ఎమ్మెల్యే











ఇల్లందు, జనవరి 16, ప్రజాజ్యోతి: గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన ప్రతి హామీ అమలు ఘనత ప్రజల ఆశీర్వాదాలతో కొలువు తీరిన కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య స్పష్టం చేశారు. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా రెండో వార్డులో గల కాళీమాత ఆలయం, అభయ అంజనేయ స్వామి ఆలయాలలో ఎమ్మెల్యే పూజలు నిర్వహించి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల కోసం పని చేసే ఏకైక పార్టీ కాంగ్రెస్ అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు, మన ప్రజా ప్రభుత్వ పాలనకు పురపాలక ప్రజానికం తేడా గమనించాలని కోరారు. అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇచ్చామని, ఏ రాష్టంలో అమలు చేయని పథకం ఉచిత సన్న బియ్యం ఇస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలో అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం జరిగిందని, మరో మూడేళ్లలో ఇదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని పేర్కొన్నారు. రాష్ట్రంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500 గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు వడ్డీ లేని రుణాలతో అన్ని వర్గాల ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను పార్టీ శ్రేణులు ప్రజల్లోకి తీసుకువెళ్ళాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థి ఏవరైనా కానీ కాంగ్రెస్ పార్టీని గెలుపించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే గడపగడపకు తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని గెలుపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ రాంబాబు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, సీనియర్ నాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, మండల రాము, భోళ్ల సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ యదలపల్లి అనసూయ, మాజీ వైస్ చైర్మన్ పులిగళ్ల మాధవరావు, హరిహర క్షేత్ర ఆలయ కమిటీ చైర్మన్ గందె సదానందం, నాయకులు జాఫర్, సుదర్శన్ కోరి, పింగళి నరేష్, మేకల శ్యామ్, ఇది గణేష్, గోచికొండ శ్రీదేవి, గోచికొండ సత్యనారయణ, పడిదల నవీన్, పత్తి రంజిత్, సర్పంచులు పాయం లలిత, పాయం స్వాతి, బానోత్ శారద,వల్లాల మంగమ్మ, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, కొండూరి నాగేష్, దండుగుల శివ, దాసు, పాయం ఆంజనేయులు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దేవాలయంలో పూజలు చేసిన రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల



పాల్వంచ: కొత్తగూడెం కలెక్టరేట్: జనవరి 16: ప్రజా జ్యోతి తెలుగు వారి సంప్రదాయాల పండుగ సంక్రాంతి పండుగ సందర్భంగా గురువారం పాల్వంచ మండలం పరిధి జగన్నాథపురం గ్రామంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ మెజారిటీ స్థానాలు గెలుపొంది మేయర్ అయ్యేలా దీవించాలని కొత్వాల అమ్మవారిని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి యర్రంశెట్టి ముత్తయ్య,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, కాంగ్రెస్ నాయకులు వై వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఊరూరా సంక్రాంత్రి సంబురాలు

నేలకొండపల్లి, జనవరి 16 ప్రజా జ్యోతి: మండలం లోని ఆయా గ్రామాలలో సంక్రాంత్రి సంబురాలు అంగరంగ వైభవంగా జరిగాయి. సంక్రాంత్రి ను పురష్కరించుకుని పలు గ్రామాలలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.



మంగాపురతండా లో గిరిజనలు నృత్యాలతో ఆటా, పాటలతో సందడి చేశారు. సర్పంచ్ ధీరావత్ ఆశోక్రాణి, చెరువు మాధారం మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు ధీరావత్ రాధాకృష్ణమూర్తి, సొసైటీ మాజీ చైర్మన్ బాలాజీ, గోబ్రియా నాయక్ తదితరులు పాల్గొన్నారు. రాయగూడెం సర్పంచ్ బోయిన వేణు ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కనుమ సందర్భంగా రైతులు పశువులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# ఐటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం

హైదరాబాద్(ప్రజాజ్యోతి): ఐటీ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టే ఒక కొత్త సంస్థను తెలంగాణ ప్రభుత్వం ఆవిష్కరించబోతోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (AI) రంగంలో తెలంగాణను గ్లోబల్ లీడర్‌గా నిలబెట్టే దిశలో ఒక చారిత్రాత్మక అడుగుగా, రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ AI ఇన్నోవేషన్ హబ్ (TAIH) ను దావోస్‌లో ప్రారంభించనుంది. వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్ వార్షిక సమావేశంలో ఈనెల 20న ఈ సంస్థ ప్రారంభోత్సవ కార్యక్రమం జరగబోతోంది.

AI పరిజ్ఞానాన్ని ఇమడ్చటం, AI ఆవిష్కరణలను వేగవంతం చేయడానికి ప్రత్యేకంగా రూపొందించిన స్వతంత్ర సంస్థగా, TAIH ప్రపంచంలోనే తొలి "ప్రపంచ AI ప్రయోగ వేదిక"గా పనిచేస్తుంది. ఇప్పటిదాకా భారతదేశపు టెక్నాలజీరంగపు కేంద్రంగా ఉన్న తెలంగాణ, ఇప్పుడు ప్రపంచ నూతన ఆవిష్కరణల రాజధానిగా మారిపోయిందని తెలంగాణ ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి చెప్పారు. దావోస్‌లో తాము కేవలం పెట్టుబడులు మాత్రమే అడగడం లేదని, భాగస్వామ్యాలకై చేయి చాస్తున్నామని వివరించారు. నూతన ఆవిష్కరణలు, ప్రతిభల మేలుకలయికగా ఉన్న తెలంగాణలో AI భవిష్యత్‌ను నిర్మించడానికి ప్రపంచదేశాలను ఆహ్వానిస్తున్నామని చెప్పారు. ప్రపంచానికి ఒక శాండ్‌బాక్స్ AI, క్వాంటమ్ కంప్యూటింగ్, చిప్ డిజైన్ వంటి డీప్‌టెక్ రంగాలలో నూతన ఆవిష్కరణలకు చోదక శక్తిగా పనిచేసేలా TAIH రూపొందించబడింది. తెలంగాణ యొక్క ప్రగతిశీల AI వ్యూహంలో భాగంగా, విధానాల రూపకల్పన నుండి భారీస్థాయి అమలు దిశగా ఒక నిర్ణయాత్మక మార్పును TAIH సూచిస్తుంది. ప్రపంచానికి మరో ఇంక్యుబేటర్ అవసరం లేదని, ఒక ఇన్నోవేషన్ శాండ్‌బాక్స్ అవసరం ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు అన్నారు. TAIH ప్రారంభంద్వారా తాము ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో డీప్‌టెక్ రంగాలలో అత్యాధునిక ఆవిష్కరణలకు వేదికను ఏర్పాటు చేస్తున్నామని, ఇక్కడ అత్యంత సురక్షితమైన, ఎంటర్‌ప్రైజ్-గ్రేడ్ ఉత్పత్తులు తెలంగాణలో రూపుదిద్దుకుంటాయని చెప్పారు. నూతన ఆవిష్కరణల వేగానికి అనుగుణంగా విస్తృత స్థాయిలో పనిచేయగల కొత్త సంస్థాగత నమూనాగా TAIH రూపుదిద్దుకుంది. ప్రభుత్వ సంస్థలు ఎలా రూపకల్పన చేయబడతాయి, నిర్వహించబడతాయి అనే దానిని పునర్నిర్మించడం ద్వారా, వేగవంతమైన ప్రయోగాలు, వేగవంతమైన అమలు, ప్రైవేట్ రంగంతో లోతైన భాగస్వామ్యాన్ని TAIH సాధ్యం చేస్తుంది. TAIH యొక్క ప్రత్యేక బలం దాని రూపకల్పనలోనే ఉందని, ఇది వేగం, స్థాయి, ప్రభావం కోసం రూపొందించిన సంస్థ అని ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు. స్టార్టప్ చురుకుదనం, ఎంటర్‌ప్రైజ్ సామర్థ్యం, ప్రభుత్వ విశ్వసనీయత, విస్తృతిని సమన్వయం చేయడం ద్వారా, ఇది వేగవంతమైన ఇన్నోవేషన్‌ను సాధ్యం చేస్తుందని తెలిపారు. ఉత్పత్తి—మార్కెట్ సరిపోలికను వేగవంతం చేస్తుందని, వెంచర్ క్యాపిటల్‌ను ఆకర్షిస్తుందని, పైలట్ దశను దాటి విభిన్న రంగాల్లో విస్తృత స్థాయి వాణిజ్య అమలుకు పరిష్కారాలను తీసుకెళ్తుందని చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలకు అనుగుణంగా, డీప్-టెక్ భవిష్యత్తుకు స్వాగతం పలికేవిధంగా తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న ఇన్నోవేషన్-ఫస్ట్ దృక్పథాన్ని ఈ ప్రారంభ కార్యక్రమంలో ప్రదర్శించనున్నారు. డిస్‌రప్టివ్ AI మోడల్స్, అటానమస్ ఏజెంట్‌లు, క్వాంటమ్ టెక్నాలజీలు, అధునాతన సెన్సార్ ప్లాట్‌ఫామ్‌లు, సూపర్‌హ్యూమన్ ఇంటెలిజెన్స్ ద్వారా నిర్వచించబడే తదుపరి ఇన్నోవేషన్ యుగంలోకి ప్రవేశిస్తున్నామని, ఈ కీలక సమయంలో TAIH ను ప్రారంభించడం ద్వారా తెలంగాణ ఆర్థిక ప్రగతిని మరింత వేగవంతం చేసి, ప్రపంచంలోని టాప్ 20 ఇన్నోవేషన్ హబ్‌లలో ఒకటిగా తెలంగాణను నిలపడం తమ లక్ష్యమని TAIH సీఈఓ ఫణి నాగార్జున చెప్పారు. కార్యక్రమ వివరాలు తెలంగాణ AI ఇన్నోవేషన్ హబ్ అధికారిక ప్రారంభం ఈ నెల 20న సాయంత్రం 7 గంటల నుండి 8:30 వరకు, దావోస్‌లోని మౌంటెన్ ప్లాజా హోటల్‌లో జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వాధినేతలు, పరిశ్రమల అధినేతలు, టెక్నాలజీ రంగ ప్రముఖులు హాజరు కానున్నారు. TAIH అనేది కృత్రిమ మేధస్సులో ఇన్నోవేషన్, పరిశోధన, అమలును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వయం ప్రతిపత్తి గల సంస్థ. ప్రభుత్వం, పరిశ్రమలు, విద్యాసంస్థలకు మధ్య వారధిగా పనిచేస్తూ, జనాభా స్థాయిలో గ్లోబల్ సవాళ్లకు పరిష్కారాలు అందిస్తుంది. TAIH నాలుగు వ్యూహాత్మక స్థంభాలపై పనిచేస్తుంది——టాలెంట్ ఫౌండ్రీ, ఇన్నోవేషన్ ఇంజిన్, క్యాపిటల్ ఫ్లైవీల్, ఇంపాక్ట్ ల్యాబ్స్——నైపుణ్యాలు, పరిశోధన నుంచి స్టార్టప్‌లు, మూలధనం, వాస్తవ ప్రపంచ అమలు వరకు నిరాటంక ప్రయాణాన్ని నిర్ధారిస్తుంది.

## ఘనంగా శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవాలు

మెండోరా: 16/జనవరి(ప్రజాజ్యోతి)

మెండోరా మండల కేంద్రంలోని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 21 వ తేదీ నుండి 24 వ తేదీ వరకు 12 వ వార్షిక ఉత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది.ప్రధాన అర్చకులు ఆనంద్ శర్మ మాట్లాడుతూ ఈ ఉ



త్సవాల్లో భాగంగా 22 వ తేదీ గురువారం ధ్వజారోహణం, దేవత ఆహ్వానం, రాత్రి స్వామి వారి ఎదురుకోలు,23 వ తేదీ శుక్రవారం స్వామి వారి కళ్యాణ మహోత్సవం, సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం, 24వ తేదీ శనివారం ఉదయం సుదర్శన నరసింహా వాహనం, చక్రతీర్థం, అన్న ప్రసాద సేవ (అన్న దానం), శ్రీ పుష్పయాగం, నాగవెల్లి, ఏకాంత సేవ నిర్వహించబడును.ఉత్సవాల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పిస్తామని ఈ ఉత్సవాల్లో భక్తులు పెద్ద ఎత్తున కుటుంబ సమేతంగా పాల్గొని శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేశారు.

## మహారాష్ట్ర మున్సిపల్ ఫలితాలు

మొదటిపేజీ తరువాయి..

విషయం తెలిసిందే. జాల్నాలో 13వ వార్డు నుంచి శ్రీకాంత్ పోటీ చేశాడు. భాజపాతోపాటు ఇతర పార్టీల అభ్యర్థులు పోటీలో ఉండగా.. ఏక్‌నాథ్ శిందే నేతృత్వంలోని శివసేన మాత్రం అభ్యర్థిని నిలబెట్టలేదు. గతేడాది అసెంబ్లీ ఎన్నికలకు ముందు పాంగార్కర్ శివసేనలో చేరాడు. అయితే, దీనిపై తీవ్ర అభ్యంతరాలు వ్యక్తం కావడంతో ఆయన అభ్యర్థిత్వాన్ని శిందే నిలిపివేశారు. అంతకుముందు శివసేన తరఫున 2001-2006లో జాల్నా మున్సిపల్ కౌన్సిల్ సభ్యుడిగా ఉన్న పాంగార్కర్.. 2011లో టికెట్ నిరాకరించడంతో హిందూ జనజాగృతి సమితిలో చేరాడు. జర్నలిస్టు గౌరీ లంకేశ్‌ను 2017 సెప్టెంబర్‌లో బెంగళూరులోని ఆమె నివాసంలో దుండగులు కాల్చి చంపిన విషయం తెలిసిందే. ఈ కేసులో అరెస్టైన పాంగార్కర్‌కు.. 2024లో కర్ణాటక హైకోర్టు బెయిల్ మంజూరుచేసింది. అంతకుముందు 2018లో బాంబులు, ఆయుధాలు లభ్యమైన కేసులో మహారాష్ట్ర యాంటీ-టెర్రరిజం స్క్వాడ్ ఆయన్ను అరెస్టు చేసింది. మహారాష్ట్రలో స్థానిక సంస్థల ఎన్నికల కోసం పవార్, ఠాక్రే కుటుంబాలు చేతులు కలిపిన విషయం తెలిసిందే. అదేతరహాలో శరద్ పవార్, అజిత్ పవార్ పార్టీలు.. పుణె, పింప్రీ-చించ్‌వడ్ మున్సిపల్ కార్పొరేషన్లలో కలిసి పోటీ చేశాయి. కానీ, ఫలితాల విషయానికొస్తే తేలిపోయినట్లు కనిపిస్తున్నాయి. ఓట్ల లెక్కింపులో తాజా వివరాల ప్రకారం రెండు కార్పొరేషన్లలోనూ వెనుకంజలో ఉన్నాయి. పుణెలో భాజపా భారీ ఆధిక్యంలో ఉంది. ఇక్కడ 165 వార్డులు ఉండగా.. భాజపా 50కి పైగా స్థానాల్లో ముందంజలో ఉంది. ఎన్సీపీ.. ఐదు, ఎన్సీపీ (ఎస్పీ) కేవలం రెండు స్థానాలకే పరిమితమయ్యాయి. పింప్రి చించ్‌వడ్ కార్పొరేషన్‌లో 127 వార్డులు ఉన్నాయి. భాజపా 70కి పైగా స్థానాల్లో ముందంజలో ఉంది. ఎన్సీపీ 39, ఎన్సీపీ (ఎస్పీ) ఒక స్థానంలో ఆధిక్యంలో ఉన్నాయి. బృహన్ముంబయి మున్సిపల్ ఎన్నికల్లో ఠాక్రే సోదరులదీ ఇదే పరిస్థితి. మొత్తం 227 వార్డుల్లో భాజపా ఇప్పటివరకు 88, శివసేన 31 స్థానాల్లో ఆధిక్యంతో మెజారిటీ మార్కు దాటాయి. ఉద్ధవ్ ఠాక్రే నేతృత్వంలోని శివసేన (యూబీటీ) 63, రాజ్ ఠాక్రేకు చెందిన మహారాష్ట్ర నవ్‌నిర్మాణ్ సేన (ఎంఎన్ఎస్) 6 స్థానాల్లో ముందంజలో ఉన్నాయి. కాంగ్రెస్ 6 సీట్లకే పరిమితమయ్యింది.

# రూ.1463 కోట్ల అభివృద్ధి శంకుస్థాపనకు సిద్ధం

### 75వ వసంతంలోకి అడుగుపెడుతున్న నగరానికి సీఎం రేవంత్ రెడ్డి రాక

మహబూబ్‌నగర్, జనవరి 16 ( ప్రజా జ్యోతి బ్యూరో )

అభివృద్ధికి చిరునామాగా మహబూబ్‌నగర్‌ను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర యువజన, క్రీడలు మరియు పశుసంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. మహబూబ్‌నగర్ నగరంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొననున్న భారీ బహిరంగ సభా ప్రాంగణ ఏర్పాట్లను ఆయన నేతృత్వంలో స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్, డీసీసీ అధ్యక్షుడు సంజీవ్ ముదిరాజ్ కలిసి పర్యవేక్షించారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ, 75 ఏళ్లు పూర్తి చేసుకుంటున్న మహబూబ్‌నగర్ నగరానికి ఇది చారిత్రక ఘట్టమని పేర్కొన్నారు. ఉమ్మడి జిల్లాకు గుండెకాయగా ఉన్న ఈ నగరంలో రూ.1463 కోట్ల విలువైన పలు కీలక అభివృద్ధి పనులకు ముఖ్యమంత్రి రేపు శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. గత ప్రభుత్వం మహబూబ్‌నగర్ అభివృద్ధిని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు.

నగర ప్రజలు ఎన్నాళ్లుగానో ఎదురుచూస్తున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థకు రూ.603 కోట్లు, శాశ్వత తాగునీటి సమస్య పరిష్కారానికి రూ.220 కోట్లు, ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణానికి రూ.200 కోట్లు కేటాయించినట్లు వెల్లడించారు. అలాగే ఎంవీఎస్ డిగ్రీ కళాశాలను డీమ్డ్ యూనివర్సిటీగా అభివృద్ధి చేయడానికి రూ.20 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. జడ్చర్ల, దేవరకద్ర, మహబూబ్‌నగర్ మధ్య ప్రాంతంలో ట్రిపుల్ ఐటీ కళాశాల ఏర్పాటుకు సీఎం ప్రత్యేక దృష్టి సారించారని చెప్పారు. ఈ మట్టిబిడ్డగా, పాలమూరు ప్రాంత అభివృద్ధిని ప్రథమ కర్తవ్యంగా భావిస్తూ సీఎం రేవంత్ రెడ్డి కనీవినీ ఎరుగని రీతిలో అభివృద్ధి ఫలాలు అందించేందుకు ముందుకు వస్తున్నారని



యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ చారిత్రక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలకాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బెక్కెరి అనిత మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వినోద్ కుమార్, బెక్కెరి మధుసూదన్ రెడ్డి, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జి గోనెల శ్రీనివాసులు, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, నాయకులు శాంతన్న యాదవ్, ఫయాజ్, తాహెర్, బాలస్వామి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ధరణి, భూభారతి కుంభకోణంలో 15మంది అరెస్ట్

మొదటిపేజీ తరువాయి..

అరెస్టు చేసినట్టు వరంగల్ కమిషనర్ సన్ ప్రీత్‌సింగ్ తెలిపారు. మరో 9 మంది పరారీలో ఉన్నట్టు చెప్పారు. ప్రధాన నిందితులుగా బసవరాజు, జెల్లా పాండుగా గుర్తించాం. జనగామ, యాదాద్రి జిల్లాల్లో గతంలో అక్రమ రిజిస్ట్రేషన్లు జరిగాయి. యాదగిరిగుట్టలోని ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్ల ద్వారా మోసాలు జరిగాయన్నారు. రూ.3.90 కోట్ల ప్రభుత్వ ఆదాయానికి గండి పడింది. వెబ్‌సైట్‌లో సాంకేతిక లోపాల ఆధారంగా లూటీ చేశారు. నిందితుల నుంచి రూ.63.19లక్షల నగదు స్వాధీనం చేసుకున్నాం. నిందితుల బ్యాంక్ ఖాతాల్లోని రూ.లక్ష సీజ్ చేశాం. రూ.కోటి విలువైన ఆస్తి పత్రాలు, కారు, ల్యాప్ టాప్‌లు, డెస్క్ టాప్‌లు, సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నాం. పరారీలో ఉన్న నిందితుల కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి. ధరణి- భూ భారతి కేసులో మరిన్ని అరెస్టులు జరిగే అవకాశముందని సీపీ తెలిపారు. మొత్తం మూడు కోట్ల 72 లక్షల రూపాయల కుంభకోణం జరిగినట్టు పోలీసులు వెల్లడించారు. జనగామ, యాదాద్రి జిల్లాల్లో సంచలనం సృష్టించిన ధరణి, భూ భారతి కుంభకోణం కేసులో కీలక ఆధారాలు సేకరించారు పోలీసులు.

## బెంగాల్లో నేటినుంచి మోడీ రెండ్రోజుల పర్యటన

మొదటిపేజీ తరువాయి..

ఎస్ఐఆర్(÷ూఎఖీ) పక్రియ, టీఎంసీ రాజకీయ కన్సెల్టెన్సీ ఐ-ప్యాక్ పై ఇటీవల జరిగిన ఈడీ దాడులతో బెంగాల్‌లో రాజకీయ వాతావరణం వేడెక్కిన నేపథ్యంలో మోదీ పర్యటన ప్రాధాన్యం సంతరించుకోనుంది.÷డ్యూల్ ప్రకారం.. మైనారిటీల ఆధిపత్యం ఉన్న మాల్డాలో ఈనెల 17న జరిగే బహిరంగ ర్యాలీలో మోదీ పాల్గొంటారు. సింగూర్‌లో జరిగే మరో ర్యాలీకి కూడా హాజరవుతారు. శనివారం సాయంత్రం మాల్డాకు ప్రధాని చేరుకుంటారని, తొలుత ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని ఆ తర్వాత సమీప గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసే పబ్లిక్ ర్యాలీలో పాల్గొంటారని బీజేపీ రాష్ట్ర నేత ఒకరు తెలిపారు. ఆదివారం నాడు మరలా బెంగాల్ వచ్చి హుగ్లీలోని సింగూర్‌లో ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొని, ఆ వెంటనే పబ్లిక్ ర్యాలీకి హాజరవుతారని చెప్పారు. ఆ రాత్రి కోల్‌కతాలోనే బస చేస్తారా అనేది మాత్రం వెల్లడించలేదు.

## తొలిసారిగా హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్

మొదటిపేజీ తరువాయి..

చేసుకునే అవకాశం ఉంది. వయస్సు, రైడ్ రకాన్ని బట్టి ధరలు రూ.500 నుంచి రూ.1500 వరకు ఉండనున్నాయి. ÷ూగా.. పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సంక్రాంతి సందర్భంగా జనవరి 13 నుంచి 15 వరకు ఇంటర్నేషనల్ కైట్ / స్వీట్స్ ఫెస్టివల్‌ను నిర్వహించిన విషయం తెలిసిందే. పెద్ద సంఖ్యలో సందర్శకులు కైట్ ఫెస్టివల్‌లో పాలుపంచుకున్నారు. అలాగే జనవరి 16, 17 తేదీల్లో గచ్చిబౌలి స్టేడియంలో డ్రోన్ ఫెస్టివల్, సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్‌లో జనవరి 16 నుంచి 18 వరకు హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఇది హైదరాబాద్‌లో తొలి హాట్ ఎయిర్



బెలూన్ ఈవెంట్‌గా రికార్డు సృష్టిస్తోంది. పరేడ్ గ్రౌండ్‌లో సాయంత్రం 4 గంటల నుంచి రంగురంగుల బెలూన్లు ఆకాశంలో కనువిందు చేయనున్నాయి.

# సుప్రీం ఆదేశాలను ధిక్కరించిన స్పీకర్

మొదటిపేజీ తరువాయి..

సుప్రీం న్యాయస్థానం ఇచ్చిన ఆదేశాలను అమలు చేయలేదని పేర్కొంటూ.. తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేసింది. ఈ పిటిషన్‌ను తెలంగాణ బీజేపీ శాసనసభ పక్ష నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. ఈ విషయం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారి తీసింది. ఈ క్రమంలో ఎమ్మెల్యేల అనర్హత వ్యవహారంలో తెలంగాణ భాజపా నేతలు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ అంశంలో పలువురు ఎమ్మెల్యేలకు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ క్లీన్‌చిట్ ఇచ్చిన విషయం తెలిసిందే. మరికొందరిపై నిర్ణయాన్ని పెండింగ్‌లో పెట్టారు. దీంతో స్పీకర్‌పై భాజపా శాసనసభాపక్షనేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి.. కోర్టు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేశారు. ఎమ్మెల్యేల పార్టీ ఫిరాయింపుల విషయంలో 3 నెలల్లో నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు చెప్పినా.. ఆ సూచనను స్పీకర్ పాటించలేదని పిటిషన్‌లో పేర్కొన్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ చేసిన వ్యాఖ్యలను కూడా పిటిషన్‌లో పొందుపరిచారు. పార్టీ ఫిరాయింపుల అంశంపై గతంలో విచారణ జరిపిన సుప్రీంకోర్టు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై మూడు నెలల్లో సరైన నిర్ణయం తీసుకోవాలని స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను ఆదేశించింది. అయితే.. నిర్ణీత గడువు ముగిసినా ఇప్పటివరకు ఎలాంటి తుది నిర్ణయం తీసుకోలేదని ఇది న్యాయస్థానం ఆదేశాల ఉల్లంఘన కిందకు వస్తుందని బీజేపీ తన పిటిషన్‌లో స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు ఆదేశాలను పాటించకపోవడమే కాకుండా.. కావాలనే తన నిర్ణయాన్ని ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ స్పీకర్‌పై కోర్టు ధిక్కరణ కింద చర్యలు తీసుకోవాలని బీజేపీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి పిటిషన్‌లో కోరారు. కోర్టు ఆదేశాలు అమలు జరగలేదని... ప్రజాస్వామ్య వ్యవస్థను బలహీనపరిచే ప్రయత్నం, పార్టీ ఫిరాయింపులను చట్టబద్ధం చేసే పరిస్థితి వంటివి ఉన్నాయని పిటిషన్‌లో ప్రస్తావించింది బీజేపీ. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పష్టత లేకపోవడాన్ని స్పీకర్ నిర్ణయం ఎందుకు ఆలస్యమవుతోందో చూపిస్తున్నాయని బీజేపీ వాదిస్తోంది. అధికార పార్టీకి అనుకూలంగా ఉండేలా నిర్ణయాన్ని స్పీకర్ ఆలస్యం చేస్తున్నారని, పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకుంటే కాంగ్రెస్ ప్రభుత్వ స్థిరత్వంపై ప్రభావం పడుతుందని అందుకే స్పీకర్ ఉద్దేశపూర్వకంగా నిర్ణయం తీసుకోవడం లేదని పిటిషన్‌లో పేర్కొన్నారు ఏలేటి.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967